
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-9-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 223 పేజీలు : 10+4 వెల : 6.50



వియత్నాం వెళ్లిన అమెరికా అధ్యక్షుడు బైడెన్ 5లో

కాళోజీ కుమారుడు రవికుమార్ కన్నుమూత 7లో


# జైలుకు చంద్రబాబు

## ప్రత్యేక భద్రతతో రాజమండ్రి తరలింపు

### 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన ఎసిబి కోర్టు

### జైల్లో ప్రత్యేక గది కేటాయింపునకు కోర్టు ఆదేశం

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 10,ప్రభాతవార్త:** ఎట్టకేలకు స్కిల్ స్కాం కేసులో చంద్రబాబుకు ఎసిబి కోర్టు న్యాయమూర్తి ఈ నెల 22 వరకు రిమాండును విధించారు. సెక్షన్ 409 ఐపిసి క్రింద ఆధారాలున్నట్లు న్యాయమూర్తి భావించి,చంద్రబాబుకు రిమాండును విధించినట్లు న్యాయవాదులు తెలిపారు. రిమాండును విధించిన అనంతరం సిఐడి పోలీసులు చంద్రబాబును తదుపరి విచారణ నిమిత్తం కస్టడీకివ్వాల్సిందిగా కోరుతూ పిటీషన్‌ను దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు వయసు రీత్యా, ఆయనను గృహం లోనే ఉంచి దానిని రిమాండుగా పరిగణించాలని, వైద్య చికిత్సలను అందించాలని, జైలులో ప్రత్యేక వసతులను కల్పించాలని కోరుతూ చంద్రబాబు తరపు న్యాయవాదులు పిటీషన్లను దాఖలు ≫2


ఆదివారం రాత్రి విజయవాడ నుంచి రాజమండ్రికి చంద్రబాబును కారులో తరలిస్తున్న దృశ్యం


ఆదివారం న్యూఢిల్లీలో జి-20 తదుపరి అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డిసిల్వాకు అప్పగిస్తున్న ప్రధాని మోడీ

# నవంబరులో మళ్లీ జి-20 వర్చువల్ భేటీ

### తీర్మానాలపై సమీక్ష: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 10:** భారత్‌ప్రతిష్ఠాత్మకంగడా నిర్వహించిన జీ20శిఖరాగ్రసదస్సు ఆదివారంతో ముగిసింది. ఈక్రమంలోప్రధానిమోడీ కీలక సూచనచేసారు. ప్రస్తుత సదస్సులోచేసిన సిఫారసులు, తీర్మానాలను అంచనావేయడానికి నవంబరు చివరిలో వర్చువల్ సమావేశం నిర్వహించాలని సదస్సులో పాల్గొన్న దేశాధినేతలకు సూచించారు. నవంబరు 30వరకూ జీ20కి భారత ≫2


జి-20 అధ్యక్షత బ్రెజిల్‌కు అప్పగింత 5లో


# 60 మంది బిసిలను అసెంబ్లీకి పంపుదాం..

### ముఖ్యమంత్రి పీఠాన్ని కూడా ఇవ్వాలి.. రాజకీయ పార్టీ పెట్టి తీరుతాం

బిసిల సింహ గర్జన సభలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ 2లో

బిజెపి సీట్లకు

# 6003 దరఖాస్తులు

### పలువురు సీనియర్లు దాఖలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 10:** బిజెపి అసెంబ్లీ టికెట్ కోసం ఆదివారం ఆఖరు గడువు కావడంతో భారీగా దరఖాస్తులు వచ్చాయి. ఆదివారం ఒక్కరోజే ఒక్క రోజే 2781 దరఖాస్తులు వచ్చాయి. సెప్టెంబర్ 4 నుంచి 10 వరకు మొత్తం 6003 దరఖాస్తులు వచ్చాయి. 119 నియోజకవర్గాలకుగాను బిజెపికి 6003 దరఖాస్తులు వచ్చాయి. దుబ్బాక నుంచి రఘునందన్‌రావు, శేర్‌లింగంపల్లి గజ్జల యోగానంద్, రాజేంద్రనగర్ నుంచి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి,సికింద్రాబాద్ నుంచి మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి, షాద్‌నగర్ నుంచి మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి కుమారుడు మిధున్‌రెడ్డి, సనత్ నగర్ నుంచి ఆకుల విజయ, జనగామ ≫2




# కప్పదాట్లకు అడ్డుకట్ట!

### బిఆర్ఎస్‌లో కొనసాగుతున్న బుజ్జగింపులు

### రంగంలోకి దిగిన కెటిఆర్.. కొందరికి మందలింపులు

### ఇంకా తగ్గని రాజయ్య, రేఖా నాయక్, ముత్తిరెడ్డి

### కాంగ్రెస్ వైపు చూస్తున్న తుమ్మల, మైనంపల్లి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్10:** త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం ముందస్తుగానే టిక్కెట్లు ఖరారు చేసిన బిఆర్ఎస్‌కు అసంతృప్తుల బెడద తప్పడం లేదు. ఈసారి టిక్కెట్లు కోల్పోయిన సిట్టింగ్ ఎమ్మెల్యేలు కొందరు తీవ్ర మనస్థాపానికి గురై ఇటీవల వరకు బహిరంగంగా ఆందోళనలు వ్యక్తం చేసినప్పటికీ, అంతర్గతంగానే అసమ్మతిని కొనసాగిస్తూనే ఉన్నారు. సిట్టింగ్‌ల స్థానంలో సీనియర్ నేతలు ఈసారి తమకు టిక్కెట్లు వస్తాయని ఆశపడ్డప్పటికీ చివరికి వారికి దక్కలేదు. దీంతో వారు కూడా నిరాశకు గురై ఆత్మీయ సమావేశాలు నిర్వహించుకుని అనుచరుల అభిప్రాయాల మేరకు కాంగ్రెస్ వైపు వెళ్లేందుకు పావులు కదుపుతున్నారు. తొలివిడతో ఈసారి అత్యధిక శాతం టిక్కెట్లు సిట్టింగ్‌లకే ఇవ్వడంతో వారి అనుచరులు సంబురాలు చేసుకుంటున్నా, అందులో కొందరి అభ్యర్థిత్వాలు బలంగా లేవని, వారిపై స్థానికంగా తీవ్ర వ్యతిరేకత ఉందని ఈ సమస్యను తీర్చేది ఎలా అని ప్రశ్నలు వస్తున్నాయి. పలు చోట్ల వారి అభ్యర్థిత్వాలకు వ్యతిరేకంగా పార్టీలోని అసమ్మతి గ్రూప్‌లు తీర్మానాలు కూడా చేస్తున్నాయి. అధిష్ఠానం బి ఫామ్ ఇచ్చేందుకు ఇంకా సమయం ఉన్నందున వారి స్థానాల్లో తమకు అవకాశం ఇవ్వాలని పార్టీలోని పెద్దలపై, స్థానిక మంత్రులపై ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం.టిక్కెట్ కోల్పోయిన సిట్టింగ్‌లను, టిక్కెట్లు ఆశించి భంగపడ్డ సీనియర్ నేతల అలకలను ≫2






ఆదివారం రాజ్‌ఘాట్ వద్ద జి-20 దేశాధినేతలు బైడెన్, సునాక్ తదితరులతో ప్రధాని మోడీ



ఢిల్లీలోని అక్షరధామ్ ఆలయంలో బ్రిటన్ ప్రధాని సునాక్ దంపతులు

# మళ్లీ జి-20 వర్చువల్ భేటీ

≫ నాయకత్వమే కొనసాగుతుందన్న అంశం ప్రస్తావించారు. జి20 అధ్యక్ష హోదాలో మరో రెండునెలలు ఉండటం వల్ల మరిన్ని కార్యకలాపాలు పూర్తిచేయొచ్చని ఆయన అభిలషించారు. గత రెండురోజుల్లో మీరు మీ అభిప్రాయాలను వెల్లడించారని, మీ సూచనలు అనేకప్రతిపాదనలు అందించారని, వాటినినిశితంగాపరిశీలించి వేగవంతంచేయడం మాబాధ్యతగా భావిస్తున్నట్లు మోడీ చెప్పారు. జి20 మరోసమావేశాన్నినవంబరులో నిర్వహించేందుకు మోడీ ప్రతిపాదించారు. ముగింపు సమావేశంలో అంగీకరించిన అంశాలను సమీక్షించు కోవచ్చని ఆయన అన్నారు. దానిపై ఎలా ముందుకు వెళ్లాలనే అం శానిన భారత బృందాలు వివరిస్తాయని చెప్పారు. దీనితో జి20 శిఖరాగ్రసదస్సు ముగిసినట్లుప్రకటించారు. ముగింపు సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా కొత్త ఆశలు చిగురించి శాంతి నెలకొనాలని ప్రార్థిస్తూ ఆయన ఒక సంస్కృత శ్లోకాన్ని చదివారు. ఆ తర్వాత గ్రూపు తదుపరి అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డిసిల్వాకు ప్రధాని నరేంద్రమోడీఅప్పగించారు. ఈమేరకు అధికారికంగా ఉన్న చిన్నపాటి సుత్తి తరహా గావెల్‌ను ఆయన చేతికి అందించారు.

## వారం - వర్జ్యం

11-9-2023 సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, వర్షఋతువు, కృష్ణ పక్షం
ద్వాదశి రా.11.52; పుష్యమి రా.8.00
వర్జ్యం లేదు
దుర్ముహూర్తం: మ.12.28-1.17
మరల మ.2.55-3.44
శుభ సమయం: లేదు
రాహుకాలం: ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్యం సాధారణంగా వుంటుంది. చిన్న చిన్న అవసరాలకు అధికంగా శ్రమించాల్సి వస్తుంది. మిత్రులతో విభేదాలు.

**వృషభం:** కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు. అతి ముఖ్య వ్యవహారాలు సానుకూలం. పేరు ప్రఖ్యాతులు సాధిస్తారు.

**మిథునం:** రచనా వ్యాసంగం పట్ల ఆసక్తి. హోదాను పెంచే ఒక సంస్థలో సభ్యత్వం తీసుకుంటారు. వాహన సౌఖ్యం పొందుతారు.

**కర్కాటకం:** చేబదుళ్లను అధికంగా చేస్తారు. కుటుంబంలో ఇతరుల జోక్యం అప్రశాంత వాతావరణానికి కారణమవుతుంది.

**సింహం:** ఇష్టం లేకపోయినా కొన్ని కార్యక్రమాలు చేపడతారు. ఉన్నతాధికారుల కోసం బహుమతులు కొనుగోలు చేస్తారు.

**కన్య:** ఉన్నతాధికారుల మెప్పు సాధిస్తారు. వృత్తి, ఉద్యోగాల పరంగా ఆధికత్యను కలిగి వుంటారు. ఆరోగ్య సమస్యలు ఉంటాయి.

**తుల:** శుభ వార్తలు అందుకుంటారు. వ్యక్తిగత హోదా పెంచుకునే ప్రయత్నాల్లో స్వల్ప అభివృద్ధి సాధిస్తారు.

**వృశ్చికం:** దైవ చింతన కలిగి వుంటారు. జీవిత భాగస్వామితో భేదాభిప్రాయాలు రూపు మాపేందుకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** కాంట్రాక్టుదారులకు శ్రమ మీద ఫలితాలు సానుకూలం. కుటుంబ వాతావరణం అనుకూలం.స్వల్ప ధన లాభం.

**మకరం:** యదార్థవాది లోక విరోధి అన్న నానుడి మీ అనుభవంలోకి వస్తుంది. ఔదార్యం కలిగిన వ్యక్తిగా పేరు తెచ్చుకుంటారు.

**కుంభం:** అదృష్టానికి దగ్గరగా రోజులు నడుస్తున్నట్లు భావిస్తారు. ఇ-మెయిల్స్ మొ॥ సకాలంలో సరిచూసుకోవడం మంచిది.

**మీనం:** ఆర్థిక పురోగతి బాగుంటుంది. ఉన్నత విద్యాభ్యాసం కోసం బ్యాంకు రుణాలు మంజూరు. ప్రజా సంబంధాలు పెరుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జైలుకు చంద్రబాబు

≫ చేశారు. వీటిని విచారించిన ఏసిబి న్యాయమూర్తి చంద్రబాబును రాజమండ్రి జైలులో ప్రత్యేక రూంను కేటాయించాలని,వైద్య చికిత్సలను అందించాలని న్యాయస్థానం పేర్కొన్నట్లు న్యాయవాదులు తెలిపారు. గృహం లోనే ఉంచి రిమాండుగా పరిగణించాలని చంద్రబాబు తరపున దాఖలైన పిటిషన్‌ను విచారణ నిమిత్తం న్యాయమూర్తి రేపటికి వాయిదా వేసారని న్యాయవాదులు తెలిపారు. చంద్రబాబును రాజమండ్రి జైలుకు తరలించాలని ఆదేశాలివ్వడంతో పోలీసులు వెనువెంటనే ఆయనను విజయవాడ కోర్టు నుండి తరలించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. రాజమండ్రి వరకు రోడ్డును క్లియర్ చేసినట్లు సమాచారం. ఉదయం నుండి కోర్టు వద్ద చంద్రబాబు కేసుకు సంబంధించి వాదోపవాదాలు జరుగుతుండటంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని నాని న్యాయస్థానానికి వచ్చి చంద్రబాబును పరామర్శించారు. చంద్రబాబు వెన్నంటే ఆయన చివరి వరకు ఉన్నారు. పలువురు మాజీ మంత్రులు టిడిపి నేతలు కోర్టు ఆవరణలోనే కడ వరకు ఉన్నారు. చంద్రబాబును న్యాయస్థానం రిమాండుకు విధించడంతో ఈ రాత్రికి చంద్రబాబును రాజమండ్రి సెంట్రల్ జైలుకు పోలీసులు తరలిస్తున్నారు.చంద్రబాబుకు జెడ్+ కేటగిరి ఉండటంతో ప్రత్యేక భద్రతను కల్పించాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు సూత్రధారిగా ఉండి.రూ.271కోట్లు వరకు అవినీతికి పాల్పడ్డారని సిఐడి అభియోగం.ఆయన పక్షాన ప్రఖ్యాత సుప్రీం కోర్టుగా న్యాయవాది సంజయ్ లూత్రా వాదించారు.బాబుకు ఒక దశలో రిమాండ్ రిజెక్టు అవుతుందనే రీతిలో ప్రచారం జరిగినా,ఆ ఉహలు తారుమారయ్యాయి. స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ చేసిన చంద్రబాబును సిఐడి ఎట్టకేలకు ఆదివారం వేకువ జాము తరువాత విజయవాడ ఏసీబీ కోర్టుకు హాజరు పరిచింది.అంతకు ముందు ఆయనకు సాధారణ నిబంధనలను అనుసరించి తెల్లవారు జామున 3.45గంటల నుంచి 4గంటల నడుమ విజయవాడ జీజీహెచ్‌లో వైద్యపరీక్షలను ప్రత్యేక గదిలో వైద్యపరీక్షలను జరిపారు.ఈ సమయంలో చంద్రబాబు చాలా ప్రశాంతంగా,హుందాగా వ్యవహరించారు.ఆయనకు రక్తపోటు,మధుమేహం స్ధాయిలో సాధారణ స్ధితిని స్వలరీతిలో పెరిగివున్నట్లు సమాచారం.అక్కడి నుంచి ఆయన కోర్టుకు తీసుకుని వచ్చారు.స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో ఆయనను రిమాండ్‌కు పంపించే అంశంపై ఏసీబీ కోర్టులో ఆదివారం సుదీర్ఘవాదనలు కొనసాగాయి.ఈ కేసులో చంద్రబాబు తన వాదనలను తాను విన్పించుకున్నారు.తనను సిఐడీ ఎటువంటి నోటీసు,తగినసేరోపణ రుజువులు లేకుండా అరెస్ట్ చేసిందని స్పష్టం చేసారు.ఈ క్రమంలో ఆయనకు అనుకూల రీతిలో ఢిల్లీ నుంచి వచ్చి సుప్రీంకోర్టు న్యాయవాది సిద్ధార్థ లూత్రా, సిఐడీ తరుపున అదనపు అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు.ఉదయం 8గంటల తరువాత ఏసీబీ కోర్టు చం ద్రబాబుకు రిమాండ్ ఆదేశాలు ఇవ్వడమా,లేదా ?,ఒక వేళ రిమాండ్ ఇస్తే వెంటనే బెయిల్ మంజూరు తదితరంశాలపై వాదనలు జరిగాయి.ఈ కేసులో కోర్టుకు సిఐడీ సమర్పించిన రిమాండ్ రిపోర్టుపై ఇరు పక్షాల న్యాయవాదులు తమ వాదనలు విన్పించారు.దాదాపు ఏడున్నర గంటల పాటు ఈ వాదనలు జరిగాయి.1గంట ప్రాంతంలో చంద్రబాబు తరుపు న్యాయవాది సంజయ్ లూత్రా తన వాదనలు ముగించారు.అవసరాన్ని బట్టి తనకు తిరిగి వాదించేందుకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.వాదనలు సుదీర్ఘంగా కొనసాగుతుండగానే మధ్యలో 1.30కు లంచ్‌బ్రేక్ ఇచ్చారు. మధ్యాహ్నం 2.30గంటల తరువాత సిఐడీ తరుపున అడిషనల్ ఏజీపీ పొన్నవోలు సుధాకరరెడ్డి వాదనలు విన్పించారు.వాదనలు ఆరంభంలోనే ఈ కేసులో 409 సెక్షన్‌ను,17ఏలు వర్తించడం సరికాదని,ఈ కేసు పెట్టాలంటే కచ్చితమైన సాక్ష్యాలు,ఆధారాలు చూపాలని సిద్ధార్థ లూత్రా వాదించారు.సిఐడీ రిమాండ్ రిపోర్టును తిరస్కరించాలంటూ నోటీసును కోర్టుకు సమర్పించారు. చంద్రబాబును అర్ధరాత్రి ఎప్పుడో అరెస్ట్ చేసారని,అయితే శనివారం ఉదయం అరెస్ట్ చెప్పడమేమిటని ఈ సందర్భంగా లూత్రా వాదించారు.ఈ నోటీసుపై స్పందించిన ఏసీబీకోర్టు న్యాయమూర్తి ఈ కేసులో చంద్రబాబు పాత్రపై ప్రాధమిక ఆధారాలు ఉన్నాయా? అని సిఐడీ తరుపు న్యాయవాదిని ప్రశ్నించారు. శనివారం ఉదయం 6గంటలకే చంద్రబాబును అరెస్ట్ చేసామని,24గంటలలోపు కోర్టులో ప్రవేశపెట్టామని చెప్పారు. ఈ కేసులో ఇప్పటి వరకు 8మందిని అరెస్ట్ చేసామని,స్పష్టమైన ఆధారాలతోనే చంద్రబాబుపై కేసు నమోదైందని పొన్నవోలు న్యాయస్థానానికి వివరించారు.

మరో పక్క కోర్టు ప్రాంగణంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేసి,బాబు కాన్వాయ్ దగ్గర బలగాలను మోహరించారు.

ఈ పరిస్ధితుల నడుమ కోర్టు తీర్పు వెలువరించే విషయంలో ఆలస్యం కావడంతో టీడీపీ కార య్యకర్తలు అసహనం వ్యక్తం చేసారు.కోర్టులో వాదనలు జరుగుతున్నప్పుడు ఆ కేసుతో సంబంధం లేని న్యాయవాదులను బయటకు వెళ్ళిపోవాలని నా ్యయమూర్తి విజ్ఞప్తిచేసారు. ఈ క్రమంలో దాదాపు 11గంటల ఉత్కంఠ తరువాత ఏసీబీ కోర్టు న్యాయమూర్తి చంద్రబాబుకు జ్యూడిషియల్ రిమాండ్ విధిస్తూ తీర్పు చెప్పారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:10/09/23

DAY - SINGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 521100
2nd Prize Rs.7000/- 08982
3rd Prize Rs.3500/-
02698 10537 18408 20620 22881
32173 40160 73192 74348 87068
4th Prize Rs.200/-
0328 0577 3006 3278 4185 4355 5848
6047 8132 8477
5th Prize Rs.100/-
1635 3798 4238 4744 5362 6528 6673
7430 7792 9295
6th Prize Rs.50/-
0264 1440 3803 4948 6351 7730 9495
0336 1578 3858 5248 6382 8104 9514
0381 1705 3980 5322 6420 8397 9625
0446 1707 4032 5529 6480 8421 9643
0455 1944 4181 5667 6788 8453 9694
0502 1985 4290 5728 6842 8500 9756
0670 2368 4312 5741 6885 8544 9825
0883 2407 4370 5744 6915 8738 9920
0898 2610 4548 5980 6931 8762 9954
0908 2836 4573 6051 7103 8913 9975
0913 3036 4583 6062 7335 8927
1015 3220 4676 6152 7360 9217
1105 3301 4793 6174 7365 9417
1284 3441 4840 6201 7421 9443
1421 3638 4878 6247 7495 9481

DAY - KUIL SERIES Dr No:203
1st Prize Rs.100000/- 775136
2nd Prize Rs.7000/- 12777
3rd Prize Rs.3500/-
06595 08713 20609 20721 33662
69216 69897 75669 94775 95453
4th Prize Rs.200/-
0024 1212 1216 3344 4341 4777 5452
6979 8550 9542
5th Prize Rs.100/-
0749 2733 2925 4252 5261 5797 6451
6910 7136 9127
6th Prize Rs.50/-
0073 1407 3169 4578 6501 7890 9497
0183 1460 3183 4621 6514 7956 9584
0432 1583 3255 4820 6541 8131 9614
0434 1761 3378 4837 6682 8163 9636
0555 1764 3384 4863 6759 8733 9673
0563 2136 3757 4906 6839 8749 9830
0602 2255 3772 5140 7108 8771 9863
0751 2317 3809 5359 7332 8986 9926
0790 2443 4048 5391 7409 9017 9929
0876 2458 4116 5533 7421 9147 9980
0893 2483 4178 5681 7555 9165
0957 2513 4217 5692 7577 9364
0994 2628 4273 5953 7771 9366
1115 2989 4280 6088 7838 9409
1123 3141 4538 6437 7866 9436

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:10/09/23

DAY - ROSA SERIES Dr No:203
1st Prize Rs.100000/- 797874
2nd Prize Rs.7000/- 51318
3rd Prize Rs.3500/-
01010 04166 04823 05134 06560
76291 76373 97739 97836 98891
4th Prize Rs.200/-
1343 1510 1938 3728 4531 4719 5939
8150 8782 9807
5th Prize Rs.100/-
1530 1962 3284 3380 3937 5177 5508
5753 6035 8987
6th Prize Rs.50/-
0103 1054 2042 3227 4541 7672 8530
0234 1077 2148 3266 4575 7949 8800
0302 1135 2182 3285 4647 7961 8846
0304 1140 2216 3486 4648 8036 8910
0323 1186 2233 3526 4764 8082 8931
0362 1200 2562 3656 4834 8195 9061
0436 1417 2589 3704 5526 8204 9144
0509 1507 2619 3716 5555 8220 9274
0530 1638 2660 3803 5952 8244 9442
0600 1645 2872 3831 6063 8305 9519
0626 1699 2909 4069 6892 8348
0668 1717 2918 4075 6898 8380
0696 1801 2995 4474 7028 8386
0971 1860 3099 4504 7267 8481
1014 1942 3203 4532 7603 8483

DAY - DEAR SERIES Dr No:203
1st Prize Rs.100000/- 149783
2nd Prize Rs.7000/- 65787
3rd Prize Rs.3500/-
18732 33517 33901 69839 75257
77090 83591 86709 94947 97283
4th Prize Rs.200/-
2253 2618 2755 3114 3313 3728 5026
6594 7031 8738
5th Prize Rs.100/-
2443 2648 3678 4491 6416 6651 6973
7542 8579 9838
6th Prize Rs.50/-
0200 1712 3201 4585 5935 7443 8432
0204 1767 3249 4633 6014 7545 9073
0256 1847 3618 4679 6040 7549 9252
0548 2053 3761 4716 6144 7590 9337
0637 2082 3813 4916 6488 7634 9355
0684 2128 3911 4920 6562 7684 9565
0707 2284 3936 5131 6702 7694 9570
0711 2301 4026 5292 6778 7696 9688
0940 2468 4223 5322 6803 7700 9743
0979 2662 4301 5385 6926 7723 9777
0998 2698 4360 5420 6928 7770
1221 2731 4365 5532 7048 7907
1255 2817 4432 5680 7069 7928
1373 2965 4575 5807 7286 7939
1524 3010 4583 5928 7416 8384

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:10/09/23

DAY - THANGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 239299
2nd Prize Rs.7000/- 51649
3rd Prize Rs.3500/-
04281 09735 18881 27713 41794
53777 56225 72274 72653 84497
4th Prize Rs.200/-
1940 3306 4053 5105 5638 5667 6015
6273 6716 8997
5th Prize Rs.100/-
0099 0231 1066 3441 4433 5138 5362
5927 9392 9532
6th Prize Rs.50/-
0039 1921 2850 4829 6727 7992 9414
0043 1936 2859 4882 6744 8117 9475
0193 1941 2877 4902 6799 8128 9510
0381 2048 2932 4928 6934 8353 9537
0455 2099 3119 4969 6972 8616 9588
0923 2291 3934 5092 7039 8745 9648
0925 2299 4139 5117 7235 8825 9731
0980 2331 4446 5223 7306 8893 9805
0987 2372 4473 5434 7366 8903 9828
1285 2377 4500 5766 7581 8917 9959
1312 2424 4645 5852 7584 8987
1345 2640 4688 6156 7766 9067
1374 2663 4763 6542 7789 9164
1414 2686 4775 6577 7810 9221
1703 2689 4803 6596 7896 9337

DAY - VAIRAM SERIES Dr No:62
1st Prize Rs.50000/- 449460
2nd Prize Rs.7000/- 71667
3rd Prize Rs.3500/-
07532 32517 43795 44133 45739
48743 57418 64329 68473 81307
4th Prize Rs.200/-
0057 0954 1251 1734 2093 3580 4272
4323 4691 6014
5th Prize Rs.100/-
0984 1329 2459 3473 4643 4714 4716
5450 5607 6660
6th Prize Rs.50/-
0176 2146 3604 4807 6359 8041 9304
0248 2266 3609 5056 6360 8044 9487
0269 2519 3704 5141 6403 8222 9504
0283 2562 3711 5254 6438 8242 9517
0385 2622 3834 5259 6449 8308 9673
0482 2637 3872 5284 7039 8310 9705
0744 2883 3884 5357 7044 8338 9777
0817 2898 4008 5484 7128 8475 9781
0947 3156 4015 5653 7139 8644 9847
1004 3188 4016 5904 7183 9015 9878
1209 3198 4313 5960 7397 9059
1325 3239 4469 5997 7400 9078
1418 3247 4495 6049 7737 9172
1510 3467 4550 6075 7808 9200
2006 3554 4683 6131 7896 9286

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:10/09/23

DAY - NALLANERAM SERIES Dr No:203
1st Prize Rs.50000/- 611803
2nd Prize Rs.7000/- 88295
3rd Prize Rs.3500/-
00654 29032 58070 66165 79986
80711 81627 84951 89995 99988
4th Prize Rs.200/-
2073 3197 3265 3838 4872 5511 6643
8050 8311 9771
5th Prize Rs.100/-
1377 1542 3039 4598 5253 6548 6705
7241 8459 9489
6th Prize Rs.50/-
0295 1767 3188 4272 5549 7062 8552
0394 1957 3204 4376 5570 7323 8555
0395 2144 3276 4386 6441 7404 8633
0536 2196 3466 4400 6470 7441 8644
0642 2200 3476 4420 6478 7708 8927
0646 2295 3510 4499 6504 7752 8980
0684 2489 3734 4543 6679 7774 8988
0761 2565 3748 4719 6701 7777 9019
0830 2632 3891 4802 6756 7886 9205
0840 2682 4007 4878 6776 7899 9674
0972 2876 4036 4956 6828 7958
1008 2998 4056 5015 6870 8022
1082 3013 4108 5096 6952 8324
1220 3145 4118 5142 6975 8345
1671 3183 4227 5499 7017 8513

DAY - MANI SERIES Dr No:62
1st Prize Rs.50000/- 351447
2nd Prize Rs.7000/- 43043
3rd Prize Rs.3500/-
18064 19445 37894 39310 48446
51382 73039 77463 82002 87675
4th Prize Rs.200/-
0853 3791 3807 5317 5465 7331 7420
7768 8188 8997
5th Prize Rs.100/-
0355 1132 2117 3060 4290 4733 6703
7203 8245 8299
6th Prize Rs.50/-
0075 1392 3352 4568 6995 8006 8998
0260 1794 3377 4730 7066 8135 9013
0328 1824 3484 4951 7139 8180 9034
0344 1896 3680 5087 7152 8353 9289
0403 2044 3718 5338 7167 8414 9312
0536 2194 3821 5517 7370 8419 9492
0570 2685 3826 5520 7592 8462 9685
0599 2702 3980 5867 7603 8501 9838
0603 2713 4115 6088 7709 8571 9878
0659 2749 4160 6295 7735 8605 9941
0727 2888 4319 6402 7827 8693
0763 2988 4327 6475 7851 8804
0965 2999 4333 6659 7867 8856
1235 3147 4402 6720 7909 8879
1283 3162 4539 6981 7929 8965

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:10/09/23

DAY - KUMARAN SERIES Dr No:203
1st Prize Rs.50000/- 822221
2nd Prize Rs.7000/- 62627
3rd Prize Rs.3500/-
05329 16140 32851 34715 41541
66234 73876 83210 93837 98186
4th Prize Rs.200/-
1773 1862 2157 2427 4368 4960 7208
7907 8949 9106
5th Prize Rs.100/-
0685 1833 2117 3290 6041 6999 8256
8863 9700 9961
6th Prize Rs.50/-
0081 1186 2907 4318 5705 7686 8340
0143 1231 3028 4319 6043 7694 8630
0253 1450 3082 4326 6242 7704 8805
0301 1590 3326 4526 6303 7767 8841
0344 1678 3340 4574 6339 7776 8919
0373 1713 3359 4645 6459 7779 9226
0416 2052 3383 4759 6490 7783 9252
0446 2110 3525 4823 6572 7800 9709
0474 2295 3615 4955 6847 7807 9760
0634 2379 3664 4976 6936 7813 9963
0679 2457 3886 5101 7006 7941
0694 2506 3964 5164 7096 8056
0783 2650 3984 5231 7379 8204
0870 2679 4233 5453 7563 8228
1150 2811 4241 5560 7664 8286

DAY - VISHNU SERIES Dr No:203
1st Prize Rs.50000/- 865400
2nd Prize Rs.7000/- 38101
3rd Prize Rs.3500/-
03879 14000 17081 24243 35538
39127 60681 81091 97154 99842
4th Prize Rs.200/-
0037 0366 2231 5275 5776 7353 7398
8657 9181 9307
5th Prize Rs.100/-
1633 2625 3010 4251 4350 5778 7660
7681 9249 9675
6th Prize Rs.50/-
0099 1479 2795 4692 5788 7079 9446
0201 1527 3043 4739 5840 7091 9529
0332 1688 3082 4907 5849 7115 9599
0384 1782 3331 4939 5856 7534 9638
0416 1932 3375 5049 6132 7730 9669
0419 2025 3651 5052 6242 7876 9677
0444 2050 3749 5185 6331 7885 9756
0918 2057 3760 5228 6387 8013 9811
1037 2102 3866 5232 6482 8084 9864
1070 2283 3920 5287 6498 8490 9873
1073 2309 3969 5536 6578 8752
1075 2350 4098 5561 6938 8771
1353 2453 4186 5602 7010 9101
1396 2527 4336 5629 7012 9272
1432 2564 4536 5757 7033 9342

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:10/09/23

SWARNALAXMI SERIES Dr No:203
1st Prize Rs.50000/- 417641
2nd Prize Rs.7000/- 96983
3rd Prize Rs.3500/-
17320 17947 28438 39216 39616
41830 52700 63910 85497 96131
4th Prize Rs.200/-
1156 1591 2823 3166 3377 3546 6790
7164 8254 9864
5th Prize Rs.100/-
0655 2085 3645 4094 4186 5551 6044
6260 7368 9535
6th Prize Rs.50/-
0030 1578 3547 4658 5854 7802 9102
0049 1601 3615 4670 5910 7857 9110
0222 1797 3624 4685 6043 7937 9418
0328 2052 3715 4800 6158 7944 9526
0394 2182 3735 4817 6316 8069 9539
0627 2290 3769 4915 6401 8123 9629
0689 2495 3879 4917 6691 8250 9664
0784 2808 3893 5112 6920 8344 9855
0881 2812 4034 5132 7067 8634 9964
0935 3031 4092 5263 7116 8664 9989
0980 3133 4162 5351 7167 8885
1001 3197 4297 5492 7208 8900
1065 3272 4399 5626 7383 9033
1315 3434 4519 5642 7436 9049
1463 3470 4614 5656 7530 9091

DAY - LION SERIES Dr No:62
1st Prize Rs.50000/- 262936
2nd Prize Rs.7000/- 51103
3rd Prize Rs.3500/-
16501 27698 38768 49541 51595
62448 73229 73772 84272 95321
4th Prize Rs.200/-
2123 2199 4444 6138 7122 7145 9222
9447 9700 9852
5th Prize Rs.100/-
0483 1576 3176 3656 4482 4908 6266
6801 7907 8027
6th Prize Rs.50/-
0021 1615 3600 4997 6004 7230 9478
0052 1704 3607 5088 6005 7288 9539
0136 1994 3753 5184 6010 7480 9661
0240 2231 4046 5185 6014 7606 9696
0305 2261 4082 5286 6129 8004 9789
0326 2266 4154 5327 6163 8238 9793
0476 2350 4307 5340 6473 8257 9801
0588 2626 4336 5410 6502 8334 9804
0707 2945 4362 5509 6548 8394 9851
0920 2951 4495 5516 6614 8466 9979
1067 3079 4552 5623 6769 8488
1095 3299 4642 5711 6907 8492
1162 3497 4721 5836 6994 8744
1183 3517 4924 5856 7047 9439
1262 3557 4967 5857 7094 9449

# కప్పదాట్లకు అడ్డుకట్ట!


≫ చల్లార్చేందుకు బిఆర్‌ఎస్ అధిష్ఠానం ప్రత్యేక చర్యలను ఇంకా కొనసాగిస్తోంది. ట్రబుల్ షూటర్‌గా పేరు ఉన్న హరీశ్‌రావుకు పార్టీ తరుపున త్రిసభ్య కమిటీని నియమించి అలక బూనిన నేతలను బుజ్జగించే పనిని ఇంత వరకు నిర్వహిస్తూ వచ్చారు. అందులో కొందరికి నామినేటెడ్ పదవులు ఇవ్వడం ద్వారా సర్దుబాటు చేశారు. మరోవైపు విదేశీ పర్యటనలో ఉన్న మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తాజాగా హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఇంకా అలక వీడని నేతలకు ఫోన్లు చేసి బుజ్జగిస్తున్నారు.. కుదరకపోతే మందలిస్తున్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఇటీవల కన్నీటి పర్యంతమయ్యారు. ప్రజల్లో ఉండటమే తనకిష్టమంటూ బోరున విలపించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఘన్‌పూర్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యకు టికెట్ నిరాకరించి... అభ్యర్థిగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి బిఆర్‌ఎస్ అధిష్ఠానం అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. ఇప్పుడున్న స్థాయికి తగ్గకుండా తనకు మంచి అవకాశం కల్పిస్తానని ముఖ్యమంత్రి మాట ఇచ్చారని, అధినాయకుడి మాటే శిరోధార్యమని కెసిఆర్ నాయకత్వంలో సైనికుల్లా పనిచేయాలని అనుచరులకు మొదట్లో చెప్పినా, తర్వాత అప్పుడప్పుడు అసమ్మతిని కొనసాగిస్తూనే ఉన్నారు. అవసరమైతే అభ్యర్థుల మార్పులు చేర్పులు ఉంటాయని సిఎం అన్నారని ఉటంకిస్తున్నారు. జనగామ సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి కూడా టిక్కెట్ దక్కలేదు. ఆయన కూడా ఇటీవల కన్నీరు పెట్టుకున్నారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పార్టీ టికెట్ వస్తుందని కల్లబొల్లి ప్రచారం చేస్తున్నారని, నిజంగా పార్టీ టికెట్ కేటాయిస్తే సిట్టింగ్ ఎమ్మెల్యేనైన తాను బాధ్యత అప్పగిస్తానని ఆయన అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రవర్తించడం పార్టీకి విరుద్ధమని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి వ్యాఖ్యానించారు. పార్టీ బాధ్యతలు కేవలం ఉద్యమాలు చేసిన వారికే తెలుస్తుందని, భాజాప్తు పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి టికెట్ కేటాయిస్తున్నదన్నారు. ప్రజలు నన్ను రెట్టింపు మెజారిటీతో గెలిపిస్తారన్న ముత్తిరెడ్డి... మూడోసారి కెసిఆర్‌ను సిఎం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులను తప్పుదోవ పట్టించిన ఎమ్మెల్సీలను పార్టీ తప్పుపడుతుందని పేర్కొన్నారు. అమాయకులైన నాయకులను పార్టీ తప్పు పట్టదని,తిరిగి పార్టీ స్వాగతి స్తుందని ఆయన వ్యాఖ్యానించారు. కాగా, సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు ఇటీవల తాజాగా పల్లా రాజేశ్వర్ రెడ్డిని తన వద్దకు పిలిపించుకుని మందలించారని సమాచారం. సిఎం కెసిఆర్ ప్రకటించిన బిఆర్‌ఎస్ అభ్యర్థుల జాబితాలో తనకు చోటు దక్కకపోవడంతో ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా నాయక్ కూడా కన్నీటి పర్యంతమయ్యారు. ఈ మేరకు పార్టీ మారాలని ఆమె నిర్ణయించుకున్నారు. ఆమె పార్టీ మారకముందే కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే ఆశావాహ అభ్యర్థిగా దరఖాస్తు చేసుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ మేరకు గాంధీభవన్‌లో దరఖాస్తును రేఖా నాయక్ పిఎ అందజేశారు. అలాగే ఆసిఫాబాద్ టికెట్ కోసం రేఖా నాయక్ భర్త శ్యామ్ నాయక్ దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఆమె పార్టీలో ఉన్నా లేకపోయినా ఏమాత్రం నష్టం లేదని పార్టీ అధిష్ఠానం భావించినట్లు సమాచారం. దీంతో రేఖా నాయక్ కుటుంబాన్ని బిఆర్‌ఎస్ అధిష్ఠాన పెద్దలు ఎవ్వరూ బుజ్జగించడం లేదని సమాచారం. ఆమె ఎమ్మెల్యే పదవి ఉన్నంత కాలం బిఆర్‌ఎస్‌లో కొనసాగుతారని, ఎన్నికల షెడ్యూల్ విడుదల అయ్యాక కాంగ్రెస్‌లో చేరుతారని సమాచారం. పాలేరు నుంచి తనకే టికెట్ వస్తుందని భావించిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కెసిఆర్‌ను పొగుడుతూ మొదట్లో ప్రకటనలు చేశారు. ఇంతలోనే సిట్టింగ్ ఎమ్మెల్యే కందాల పేరు ప్రకటించడంతో తుమ్మల వర్గం కంగుతిన్నది. ఈ క్రమంలో తుమ్మల అనుచరులు ఖమ్మంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో భేటీ అయి, తుమ్మల ఎలాగైనా ఈసారి ఎన్నికల్లో పోటీ చేయాల్సిందేనని తీర్మానించారు. కాంగ్రెస్ పార్టీకే తుమ్మల అనుచరులు జై కొడుతున్నారు. ఈ క్రమంలో తుమ్మల నివాసానికి తెలంగాణ పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి స్వయంగా వెళ్లి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. తర్వాత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భట్టి విక్రమార్క కూడా కలిశారు. ఆయన కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారని సమాచారం. తుక్కుగూడలో ఈనెల 17న జరిగే కాంగ్రెస్ విజయభేరి సభలో అధినేత్రి సోనియాగాంధీ సమక్షంలో కాంగ్రెస్ సమక్షంలో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది. మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావుపై బిఆర్‌ఎస్ అధిష్ఠానం ఆగ్రహంతో ఉంది. ఏ క్షణమైనా మైనంపల్లిపై సస్పెన్షన్ వేటు పడే అవకాశం ఇటీవల వరకు ప్రచారం జరిగింది. మంత్రి హరీశ్‌రావుపై తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో మైనంపల్లి వ్యాఖ్యల్యపై సిఎం కెసిఆర్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు,బిఆర్‌ఎస్ ముఖ్య నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు మైనంపల్లి వ్యాఖ్యలపై కోపగించిన సిఎం కెసిఆర్ అభ్యర్థుల జాబితా ప్రకటించినప్పుడే పోటీ చేయాలా వద్దా అనేది... మీ ఇష్టం' అని ఆయనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చివరి నిమిషంలో కొందరు అభ్యర్థులను మార్చే చాన్స్ ఉందని కూడా తేల్చేశారు. ఈ నేపథ్యంలో మైనంపల్లి కీలక అనుచరులనంతా బిఆర్‌ఎస్‌లోకి పూర్తిగా లాగేసిన తర్వాతే ఆయనపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని అధిష్ఠానం వ్యూహ రచన చేసింది. కానీ అది ఇంత వరకు అమలు జరగలేదు. మైనంపల్లికి ప్రత్యామ్నాయంగా అభ్యర్థిని ఎంపిక చేసిన తర్వాతే వేటు వేసేందుకు రంగం సిద్ధమవుతోందని సమాచారం. అల్వాల్ కార్పొరేటర్ చింతల విజయశాంతిరెడ్డి, కార్మిక మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజేశఖర్‌రెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలియివచ్చింది. కానీ ఇంత వరకు అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకోలేదు. కానీ మైనంపల్లి హనుమం తరావు మాత్రం కాంగ్రెస్ వైపు చూస్తున్నారని సమాచారం. అయితే ఈ మేరకు నిర్ణయం తీసుకునేందుకు ఇంకా 10,15 రోజుల సమయం తీసుకోనున్నట్లు ఆయన చెబుతున్నారు. ఇంకా ప్రకటించాల్సి న 4 స్థానాల్లో 3 ఓసీలకు, ఒకటి మైనారిటీలకు కేటాయించే అవకాశం ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఏడుగురు మహిళలకు బిఆర్‌ఎస్ టిక్కెట్లను ఖరారు చేసింది. కోవాలక్ష్మీ, సబితా ఇంద్రారెడ్డి, గొంగిడి సునీత, లాస్య నందిత,హరిప్రియ నాయక్, పద్మాదేవందర్‌రెడ్డి, నాగజ్యోతికి టిక్కెట్లు దక్కాయి. నర్సాపూర్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి కాకుండా సునీత లక్ష్మారెడ్డికి అవకాశం ఇస్తే... మహిళ అభ్యర్థుల సంఖ్య 8కి చేరనుంది. మదన్‌రెడ్డి తనకే టికెట్ వస్తుందని, అధిష్ఠానం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావంతో ఉన్నారు. ఉప్పల్ సిట్టింగ్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తనకు టిక్కెట్ రాకపోవడం ఇంకా అలకతోనే ఉన్నారు. ఇటీవల అధిష్ఠానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు కూడా. అక్కడ బండారు లక్ష్మారెడ్డికి టిక్కెట్ ఇచ్చారు.

# 6003 దరఖాస్తులు

≫ నుంచి బేజాది బీరప్ప,పాలకుర్తి నుంచి యెడ్ల సతీష్ కుమార్, ముషీరాబాద్ నుంచి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి దరఖాస్తు చేసుకున్నారు. గాంధీనగర్ కార్పొరేటర్ పావని దరఖాస్తు చేశారు. ఆర్టీసి క్రాస్‌రోడ్స్‌లో శ్రీలక్ష్మి గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బిజెపి పార్టీ శ్రేణులతో భారీగా పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లారు. 4వ తేదీన 182 దరఖాస్తులు, 5వ తేదన 178 దరఖాస్తులు, 6వ తేదీన 306 దరఖాస్తులు,7వ తేదీన 333 దరఖాస్తులు, 8వ తేదీన 621 దరఖాస్తులు, 9వ తేదీన 1603 దరఖాస్తులు,10వ తేదీన 2781 దరఖాస్తులు సమర్పించారు. ఆదివారం రోజు ఏకాదశి,పునర్వసు నక్షత్రం ఉండటంతో ఎక్కువ మంది దరఖాస్తులు సమర్పించుకున్నారు. అందులో సీనియర్లు కూడా ఉన్నారు.

# 60 మంది బిసిలను అసెంబ్లీకి పంపుదాం..

**ముఖ్యమంత్రి పీఠాన్ని కూడా ఇవ్వాలి**
**రాజకీయ పార్టీ పెట్టి తీరుతాం**
**సభలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్**
**సరూర్ నగర్ స్టేడియంలో బిసిల సింహ గర్జన భారీ బహిరంగ సభ**



ఆదివారం సరూర్ నగర్‌లో జరిగిన బిసిల సింహగర్జన సభలో జాజుల శ్రీనివాస్ గౌడ్

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** సామాజిక న్యాయం పాటిస్తూ రాష్ట్రంలో 60 మంది బీసీలను అసెంబ్లీకి పంపించి ముఖ్యమంత్రి పీఠాన్ని బీసీకి ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి సరూర్‌నగర్ స్టేడియంలో బీసీల సింహగర్జన పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను నిర్లక్ష్యం చేస్తే బీసీలు రాజకీయ పార్టీ పెట్టి చరిత్ర సృష్టిస్తామని అన్నారు. ఐదు శాతం ఉన్న వారిని టిక్కెట్లు యాచించమని బీసీలు శాసించాలని, పాలనాపగ్గాలు చేపట్టాలని అన్నారు. 136 కులాలకు కేవలం బిఆర్‌ఎస్ పార్టీ 23 సీట్లు మాత్రమే ఇచ్చిందని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ బీహార్ ఇచ్చే ముందు మరోసారి ఆలోచన చేయకపోతే పతనం తప్పదన్నారు బిజెపి, కాంగ్రెస్ పార్టీలో బీసీలకు అన్యాయం చేస్తే సమాధి కడతామన్నారు. బీసీ సంఘం మహిళా బిల్లుకు వ్యతిరేకమని పటేల్ పోయి పటేలమ్మ వస్తుందని దీంతో బీసీలకు మరోసారి అన్యాయం జరుగుతుందన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాలని ప్రత్యేక బీసీ శాఖ ఏర్పాటు చేయాలని చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. రాయితీలతో బీసీలు రాజీపడే ప్రసక్తే లేదని, రాజకీయ లడాయి కోసమే సభ ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల నాటికి ప్రతి బీసీ బిడ్డను మేల్కొల్పడంలో భాగంగా భారీ బస్సు యాత్రను నిర్వహిస్తామన్నారు. తమది సంక్షేమ ఉద్యమం కాదని బీసీ ఉద్యమం అంటే రాజకీయ ఉద్యమం అన్నారు. రాజ్యాధికారమే లక్ష్యంగా 60 మంది బీసీలను అసెంబ్లీకి పంపడం కోసం రాజీపడం, తలవంచం, బీసీల పాత్ర ఎన్నికల్లో ఏమిటో చూపిస్తామన్నారు. కులానికి ఒక సీటు, బీసీలకు ఓటు అనే నినాదంతో బీసీలను గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సభను ఎటువంటి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పదవి బీసీలకు ఎందుకు రావడం లేదో బీసీలు ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలకు జెండాలకు అతీతంగా సభ నిర్వహించామని బీసీలందరూ ఐక్య పోరాటం చేసి రాజ్యాధికారాన్ని సాధించుకునేందుకు కదం తొక్కాలని కోరారు. ఈ సందర్భంగా ఆటపాట కార్యక్రమం వేదికపై అలరింపజేశాయి. భారీ వర్షం కురిసినప్పటికీ పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారు సభా ప్రాంగణం వద్ద ఉండడం పట్ల నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. బైరి రవికృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారపు గణేష్‌చారి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకాల శ్యామ్‌కురుమ, బిసి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు సురిగి దుర్గయ్యగౌడ్, కౌలె జగన్నాథం, గద్దె విజయ్‌నేత, జాజుల లింగంగౌడ్, మాధగాని కృష్ణ, బండిగారి రాజుగౌడ్, గూడూరు భాస్కర్, గొడుగు మహేష్‌యాదవ్, మాద శ్రీనివాస్, మాధవి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# వెల్లువెత్తుతున్న 'నల్ల' ఎరువులు!

## అధిక ధరలకు విక్రయాలు

## డిమాండ్ పెరగడంతో అందని యూరియా

## అవసరం 2 లక్షల టన్నులు.. అందుబాటులో 1.10 లక్షల టన్నులే

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుతం వానలు వడుతుండటంతో ఎరువులకు డిమాండ్ పెరిగింది. అయితే సరిపడా నిల్వలు లేక ఎరువులకు కొరత ఏర్పడి రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. పైగా కొన్ని చోట్ల యూరియా తదితర ఎరువులను బ్లాక్ చేస్తూ అధిక ధరలకు అమ్ముకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరికొన్ని చోట్ల వాడకంలో లేని ఇతర వాటిని కొంటేనే యూరియా ఇస్తామని పలు దుకాణాల్లో నిబంధనలు పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. వర్షాలు దండిగా పడిన నేపథ్యంలో ఎరువుల వినియోగం గణనీయంగా పెరిగింది. ముందస్తుగా ఎరువుల బఫర్ స్టాక్‌ను ఉంచడంలో మార్క్‌ఫెడ్ నిర్లక్ష్యం చూపిందనే వాదనలు నెలకొన్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో డిమాండ్‌కు అనుగుణంగా కనీసం 2 లక్షల టన్నుల ఎరువుల అవసరం ఉండగా కేవలం 1.10 లక్షల టన్నులు మాత్రమే అందుబాటులో ఉన్నట్లు తెలియవచ్చింది. మార్క్‌ఫెడ్, వ్యవసాయ అధికారుల సమన్వయం లోపం కారణంగా యూరియా కొరతకు దారి తీసిందనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. రాష్ట్రంలో ఈ వానాకాలం సీజనులో 25 లక్షల టన్నుల ఎరువులు అవసరమని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. యూరియా 10 లక్షల టన్నులు, డీఏపీ 1.20 లక్షల టన్నులు, కాంప్లెక్స్ ఎరువుల 5.50 లక్షల టన్నులు, ఎంఓపి 1.10 లక్షల టన్నులు, ఎస్ఎస్‌పి 50 వేల టన్నులు ఉన్నాయి. రాష్ట్రంలో వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి 17.54 లక్షల టన్నుల యూరియా, 3.16 లక్షల టన్నుల డీఏపీ, 2.49 టన్నుల ఎంఓపి, 15.16 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు వినియోగిస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వర్షాలు విస్తృతంగా కురిసిన పరిస్థితుల్లో సరిపడా ఎరువులు అందుబాటులో లేకపోవడం రైతులకు పెద్ద సమస్యగా తయారైంది. మరోపక్క రాష్ట్రంలోని మెదక్, గద్వాల, వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మం, వనపర్తి, ఆసిఫాబాద్, నల్లగొండ, నిజామాబాద్ తదితర జిల్లాల్లో ఎరువులను బ్లాక్ చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా యూరియా, పొటాష్, డీఏపీ, నైట్రేట్ వంటి ఎరువులకు కృత్రిమ కొరత సృష్టిస్తున్నట్లు విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ఎరువులు అందుబాటులో లేక వాటి కోసం రైతులకు ఎదురు చూపులు తప్పడం లేదు. కొందరు డీలర్లు బ్లాక్ చేస్తున్న ఎరువులను అధిక ధరలకు అమ్ముతూ దోచుకుంటున్నారని పలువురు చెబుతున్నారు. డీఏపీ (డ్రై అమ్మోనియం ఫాస్ఫేట్) ఎరువులు బస్తా 1,250 రూపాయలకు ఇవ్వాల్సి ఉండగా, 1,500 నుండి 1,600 రూపాయలకు అమ్ముతున్నట్లు పలువురు రైతులు చెబుతున్నారు. యూరియా 50 కిలోల బస్తా 266 రూపాయలకు అమ్మాల్సి ఉండగా, డిమాండ్ ఏర్పడినప్పుడు కొందరు రిటైలర్లు బ్లాక్ చేసి 350 నుండి 400 రూపాయల వరకూ అమ్ముతున్నారు. మరికొన్ని చోట్ల వేరే ఎరువులు, ఇంకొన్ని చోట్ల జింక్ వంటి వాటిని కొంటేనే యూరియా, డీఏపీ తదితర ఎరువులను ఇస్తామంటూ షరతులు పెడుతున్నారు.

యూరియా బస్తా ఇవ్వాలంటే గంట గుళికలతో పాటు, ఇతర మందులు కొనాలని ఒత్తిడి చేస్తున్నారు. మరోపక్క టెంపరరీ బిల్లులు తయారు చేసి వాటిపైనే ఎరువులు కొనుగోలు వివరాలను ఇస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. మరికొన్ని జిల్లాల్లో రైతు ఆధార్ కార్డు తీసుకుని బయోమెట్రిక్ ద్వారా ఎరువులను అమ్మాల్సి ఉన్నా కొందరు దాన్ని పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా అమ్ముతున్నట్లు పలువురు రైతులు అంటున్నారు.




కమాండ్ కంట్రోల్‌లో జరిగిన గణేశ ఉత్సవాల సమీక్షలో మాట్లాడుతున్న సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్. చిత్రంలో శాంతి భద్రతల అదనపు పోలీసు కమిషనర్ విక్రం సింగ్ మాన్, ఎస్‌బి అదనపు పోలీసు కమిషనర్ విశ్వప్రసాద్ ఉన్నారు.

# గణేశ ఉత్సవాలపై సిటీ కొత్వాల్ సమీక్ష

## ఆరంచల భద్రతపై అధికారులకు దిశా నిర్దేశం

**హైదరాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** నగరంలో ఈ నెల 18వ తేదీ నుంచి మొదలుకానున్న గణేష్ ఉత్సవాల నేపథ్యంలో సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ ఆదివారం నాడు నగర పోలీసు విభాగం ఉన్నతాధికారులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ నుంచి డిసిపిలు, ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ఈ సమావేశంలో గణేష్ బందోబస్తు గురించి అనేక అంశాలపై దిశా నిర్దేశం చేశారు. గణేష్ ఉత్సవాలకు ఆరంచల భద్రతను అమలు చేయాలని ఆయన ఆదేశించారు. మొదటి అంచ భద్రత ఆదివారం నుంచే మొదలయ్యిందని ఆయన అన్నారు. గణేష్ ఉత్సవాల కోసం భద్రతతో పాటు ట్రాఫిక్ కు సంబంధించి ముందుగానే రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేసుకోవాలని కమిషనర్ తెలిపారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపనకు సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియ వేగంగా జ రగాలని, మండపాల ఏర్పాటు ప్రక్రియలో భాగంగా మిగతా ఏర్పాట్లు సవ్యంగా సాగాలని ఆయన ఆదేశిచారు. రెండవ అంచ భద్రతలో భాగంగా క్షేత్రస్థాయిలో అధికా రులు మండపాలను సందర్శించి ఏర్పాట్లపై స్వయంగా పరిశీలించాలని, లోటుపాట్లను సరిదిద్దాలని, సిసి కెమెరాలు వుండేలా చూడాలని. అన్నిచోట్ల క్యూ లైన్‌లు వుం డేలా చూడాలని ఆనంద్ ఆదేశించారు. మూడవ అంచ భద్రతలో భాగంగా విగ్రహాల నిమజ్జనాలకు సంబంధించిన ఏర్పాట్లను ఆయా ప్రాంతాల అధికారులు ముందుగానే పరిశీలించి, అన్నీ సవ్యంగా వుండేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. ఇందు కోసం క్రేన్లు, పెట్రోలింగ్ వాహనాలు, ఇతరత్రా బందోబస్తు ఏర్పాట్లను ముందుగానే చే సుకోవాలని ఆయన కోరారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం పిఒపి విగ్రహాలను ట్యాంక్‌బండ్‌లో కాకుండా ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేసిన నీటి కొలనుల్లో నిమజ్జనం అయ్యేలా చూడాలని కమిషనర్ ఆదేశించారు. దీని తరువాత అంచల భద్రతలో బందోబస్తు ఏర్పాట్లను ఆయా ప్రాంతాల అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేయాలని, పేలుడు పదార్థాలను కను గొనేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, కీలక ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ వుండేలా చూడాలని, సోషల్ మీడియాలో వచ్చే అడ్డగోలు వార్తలపై నిఘా వుంచాలని, బందోబస్తులో వుండే సిబ్బందికి ముందుగానే తగిన సూచనలు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ ఏడాది జనవరి నెల నుంచి ఇప్పటి వరకు జంట నగరాలలో అ న్ని పండగలు సాఫీగా సాగాయని, గణేష్ ఉత్సవాలు సైతం ప్రశాంతంగా ముగిసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆనంద్ కోరా రు. బందోబస్తు ఏర్పాట్లలో ఎక్కడా తేడా రావద్దని ఆయన సూచించారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు పోలీసు కమిషనర్ విక్రం సింగ్ మాన్, ఎస్‌బి అ దనపు పోలీసు కమిషనర్ విశ్వప్రసాద్, పరిపాలనా విభాగం జాయింట్ పోలీసు కమిషనర్ పరిమళ హన్నా నూతన్ తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షం దృశ్యం

# గ్రేటర్ పరిధిలో మళ్లీ భారీ వర్షం

## రోడ్లపై చేరిన వరద నీరు....ట్రాఫిక్‌కు ఇక్కట్లు

**హైదరాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివార్లలో ఆదివారం సాయంత్రం వర్షం దంచికొట్టింది. వారం రోజుల వ్యవధిలో మూడవసారి భారీ వాన లు పడడంతో ట్రాఫిక్ వ్యవస్థకు ఇబ్బందులు తప్పలేదు. ఆదివారం నాడు సెలవుదినం అయినప్పటికీ అత్యవసరపనుల మీద రోడ్లపై వచ్చిన వారు వర్షం ధాటికి తలెత్తి న ట్రాఫిక్ జాంలో చిక్కుకున్నారు. వాహనదారుల ఇక్కట్లను తొలగించేందుకు, ప్రజల అవస్థలను దూరం చేసేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు కొంతమేరకే ఫ లితాలు ఇవ్వడం గమనార్హం, హైదరాబాద్ మహా నగరాన్ని మరోసారి వర్షం ముంచెత్తింది. ఈ ఏడాది జూలై నెల తరువాత ఆగస్టు నెలలో చినుకుజాడే లేకుండా పోగా సెప్టెంబర్ మొదటి వారం లో వాతావరణ విభాగం అధికారుల అంచనాలను నిజం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వానలు కురవడం తెలిసిందే. ఈ నెల నాలుగు, ఐదవ తేదీల్లో రెండు రోజుల పా టు భారీ వానలు దంచికొట్టడం విదితమే. వర్షాకాలానికి తోడుగా బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం తెల్లవారుజాము నుండి ప లుచోట్ల వర్షాలు కురవగా హైదరాబాద్‌లో మాత్రం సాయంత్రం ఐదు గంటల నుంచి వానలు మొదలయ్యాయి. భారీ వర్షం ధాటికి రహదారులపై వరదనీరు భారీగా చే రడంతో ట్రాఫిక్ జాంలు తలెత్తి వాహనాలు ముందుకు సాగడం కష్టమయ్యింది. బంగాళాఖాతంలో వాయుగుండం వల్ల జంట నగరాలతో పాటు శివార్లలో సాయంత్ర ం వేళ మొదలైన వర్షం గంట వ్యవధిలోనే అన్ని ప్రాంతాలలో భారీగా మారడంతో అనేక రోడ్లు ఏర్లుగా మారాయి. భారీ వర్షం వల్ల అనేక చోట్ల కాలనీలలో వరద నీరు చేరగా పలుచోట్ల వరదనీరు ముంచెత్తి ఇళ్లను ముంచేశాయి. భారీ వర్షం ధాటికీ హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధుల్లో ట్రాఫిక్ వ్యవస్థకు ఇబ్బందులు తలెత్తా యి. నగరంలోని అఫ్జల్‌గంజ్, ఉస్మాన్‌గంజ్, మోజంజాహీ మార్కెట్, లక్‌డికాపూల్, ఖైరతాబాద్, పంజగుట్ట, సనత్‌నగర్ మార్గం, అఫ్జల్‌గంజ్ కోఠి, ముషీరాబాద్ మీదు గా సికింద్రాబాద్ మార్గం, దిల్‌సుక్‌నగర్, కోఠి, మోజంజాహీ మార్కెట్, సనత్‌నగర్, సికింద్రాబాద్ బాలానగం మార్గాలు వర్షం వల్ల ఒక్కసారిగా కూనారిల్లాయి. ఇదే స మయంలో వివిఐపిలు, ఐటి కంపెనీలు ఎక్కువగా వుండే మాదాపూర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్ ప్రాంతాలలోనూ వర్షం ధాటికి వరద నీరు రోడ్లను ము ంచెత్తింది. దీంతో పాటు మెహదీపట్నం, గచ్చిబౌలి, లింగంపల్లి మార్గం సైతం పూర్తిగా జలమయమయ్యింది. దీంతో పాటు ఇతర ప్రాంతాలలోని సబ్ వేలలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఈ ఏడాది వర్షాకాలం మొదలైన తరువాత గత జూలై నెలలో కొన్ని రోజుల పాటు వరుసగా వానలు కురవడం తెలిసిందే. దీని తరువాత ఆగస్టు నెలలో వానల జాడలేక పోగా ఎండలు సుర్రుమని వేసవి కాలాన్ని తలపించాయి. నెల రోజుల తరువాత సెప్టెంబర్ నెలలో ఇప్పుడు మరోసారి వానలు దంచికొడుతుం డడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. కాగా ఈ వానల గురించి వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించడం, ప్రజలు అవసరం అనుకుంటేనే బయటకు రా వాలని పోలీసులు కోరడం జరుగుతున్నా కార్యాలయాలకు వెళ్లిన వారు, ఉద్యోగాలు చేస్తున్న వారు, వ్యాపార వర్గాలు, కూలీలు, తప్పనిసరిగా బయటకు రావాల్సి వుం డడంతో వీరంతా ట్రాఫిక్ జాంలో ఇరుక్కుపోయారు. ప్రధాన రహదారులతో పాటు వాటికి అనుసంధానంగా వుండే సమాంతర మార్గాలలో కూడా వరదనీరు భారీగా చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను చవిచూశారు. వాతావరణ శాఖ అధికారులు చెబుతున్న దాని ప్రకారం మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే వీలుందని వాతావరణ శాఖ చెబుతుండడంతో జంట నగరాలు, శివార్లలో ఇక్కట్లు తప్పేలా లేవు.

# కాంగ్రెస్ తోనే కొడంగల్ అభివృద్ధి

## కొడంగల్‌కు బిఆర్ఎస్ చేసిందేమిటి?

### నియోజకవర్గం ముక్కలు చేసి రెండు నియోజకవర్గాల్లో కలిపారు..

### విజయభేరి సభకు భారీగా తరలిరండి: రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:** కొడంగల్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని అక్కడ హస్తం జెండా ఎగురవేయాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కొడంగల్ నియోజకవర్గం బోమ్రాస్‌పేట, దౌల్తాబాద్,మండలాలకు చెందిన పలువురు బిజెపి, బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరినారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ కొడంగల్ రెవెన్యూ డివిజన్ చేస్తానని , అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ చెప్పిందని ఈ ఐదేళ్ళలో ఏం చేశారని ఆయన నిలదీశారు. నియోజకవర్గంను ముక్కలు చేసి రెండు జిల్లాలో కలిపారని ఆవేదన వ్యక్తం చేశారు. కొండగల్‌ను దత్తత తీసుకుంటామని చెప్పిన మంత్రి కెటిఆర్ నియోజకవర్గ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా తీసుకొచ్చిన అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయలేదని ఆరోపించారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం నిలిపివేశారు. బోమ్రాస్‌పేట, దౌల్తాబాద్‌లలో జూనియర్ కాలేజిలు ఏర్పాటు చేయలేదన్నారు. వికారాబాద్-తాండూర్ రైల్వే లైన్‌కు ఇప్పటికి మోక్షం లభించలేదని ఎద్దేవా చేశారు. కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి మాట అటుంచితే నియోజకవర్గాన్ని రెండు ముక్కలు చేసి రెండు జిల్లాలో కలిపారన్నారు. చిన్న చిన్న ప్రాంతాలను రెవెన్యూ డివిజన్లుగా మార్చిన ప్రభుత్వం కొడంగల్‌ను ఎందుకు రెవెన్యూ డివిజన్ చేయలేదని ప్రశ్నించారు. ఓట్ల కోసం వచ్చే బిఆర్ఎస్ నాయకులను నిలదీయండి అని రేవంత్ తెలిపారు. సిద్దిపేట, సిరిసిల్ల గజ్వేల్ నియోజకవర్గాలకే ఎక్కవ నిధులు కేటాయించి అభివృద్ధి చేసుకుంటున్నారని ఆరోపించారు. కెసిఆర్, కెటిఆర్, హరీష్ కేవలం ఆ మూడు నియోజకవర్గాలకే ముఖ్యమంత్రిగా,మంత్రులుగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు. కొడంగల్ రాష్ట్రంలో భాగం కాద అని రేవంత్ ప్రశ్నించారు. రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించే గౌరవం కొడంగల్‌కు దక్కిందని అన్నారు. ఈనెల 17న సోనియాగాంధీ తుక్కగూడ రాజీవ్ ప్రాంగణంలో జరిగే విజయభేరికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని సోనియా ఐదు గ్యారెంటీలను ప్రకటిస్తారని తెలిపారు.

## ఉచిత ఎరువులు అందిస్తామని మాట ఇచ్చారు...

# అది నిలబెట్టుకోండి

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న రైతులకు ఈ ఖరీఫ్‌కైనా ఉచిత ఎరువులు ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని వైఎస్సా ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ఆమె ట్వీట్‌చేశారు. రాష్ట్రంలో కెసిఆర్ పాలన ఎట్లఉన్నదో తెలుసుకోవాలంటే ఎరువుల కోసం నిలుసున్న రైతులను అడిగితే తెలుస్తుందన్నారు. ఇదేనా దొర, మీరుచెప్పున్న రైతు రాజ్యం అంటూ ప్రశ్నించారు. ఎరువుల కోసం పడిగాపులు కాయడమే రైతు సంక్షేమమా అన్నారు. పంట పండించేందుకు సాయం లేదు, పండిన పంట కొనేందుకు దిక్కులేదు. రాష్ట్రంలో రైతులకు 26లక్షల టన్నుల ఎరువులు ఉచిత అంటూ ఉదరగొట్టారన్నారు. 55లక్షల రైతు కుటుంబాలకు ప్రయోజనం అన్నారు. కెసిఆర్ పుట్టింది ఇందుకోసం అని గప్పాలు కొట్టారన్నారు. ఏ రాష్ట్రం అమలు చేయలే అంటూ గొప్పలు చెప్పారన్నారు. ప్రగతిభవన్ వేదికగా, రైతుల సాక్షిగా హామి ఇచ్చి ఆరు సంవత్సరాలు దాటినా దొర మాటకు విలువ లేదన్నారు. ఇచ్చిన హామీ నెరవేర్చాలన్న చిత్తశుద్ధి లేదన్నారు. ఉచితం మాట అంటుంచితే ఎరువులు కొందామంటే దొరకని పరిస్తితి ఉందన్నారు. రైతును రాజు చేశానని గప్పాలు కొట్టుకుంటూ ఎరువుల కోసం సొసైటీ ముందు నిల్చోబెట్టారన్నారు. యూరియా కొరతతో ఇబ్బందులు పడుతుంటే రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు. మీ రాజకీయాలు పక్కపెట్టి రైతులు పడుతున్న కష్టాలు చూడాలన్నారు. తక్షణమే ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు.

# 'సహజ సంపద, వనరుల దోపిడీ కోసమే మణిపూర్‌లో హింస'

**సైఫాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** ప్రకృతి ప్రసాదించిన సహజ సంపద, వనరులను దోపిడీ చేయాలనే కార్పొరేట్ దురాశకు బిజెపి నేతృత్వంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రాజకీయ అండదండలే మణిపూర్ జాతుల మధ్య ఘర్షణలకు ప్రధాన కారణమని సిపిఐ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, జాతీయ కార్యదర్శి బినొయ్ విశ్వం చెప్పారు. మణిపూర్ తల్లులు, సోదరిమణులతో దేశమంతా ఉందని, ప్రధాని నరే ంద్రమోదీ పార్లమెంట్‌లో ప్రగల్బాలు పలికారని, కాని ఇప్పటి వరకు ఆ రాష్ట్రంలో ఒక్కసారి కూడా పర్యటించలేదని ఆరోపించారు. రాఘవాచారి ట్రస్ట్, నీలం రాజశేఖర్‌రెడ్డి పరిశోధనా కే ంద్రం, సిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాలాంధ్ర పూర్వ సంపాదకులు, సు ప్రసిద్ధ జర్నలిస్టు సి.రాఘవాచారి జయంతిని పురస్కరించుకుని ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'మణిపూర్ ఒక రాజకీయ విశ్లేషణ' అనే అంశం జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. బిజెపి కుటీల, సంకుచిత రాజకీయాలకు మణిపూర్ ప్రజలు మూల్యం చెల్లిస్తున్నారని అక్కడ హింసకు ముగింపు ఎప్పుడో తెలియడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో ఘర్షణలు ప్రారంభమైననాటి నుంచి ప్రధాని నేటి వరకు ఆనేక దేశాలు పర్యటించారే తప్పా మణిపూర్‌ను మాత్రం సందర్శించలేకపోయారని, చివరకు పార్లమెంట్‌లో అవిశ్వాస పరీక్షపై చర్చకు మోదీ సమాధానం ఇస్తూ మణిపూర్ భారతదేశంలో ఉందని ప్రకటించారని చెప్పారు. మణిపూర్‌లో కార్పొరేట్ ధనదాహం ఉన్నదని, మణిపూర్ కొండల్లో ఉన్న అపారమైన ఖనిజ సంపదపై అధానీ కన్నుపడిందని అందుకే ఆయనకు లాభం చేకూర్చేందుకు బిజెపి ప్రభుత్వాలు పాటుపడుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి ఈ సదస్సుకు అధ్యక్షత వహించగా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఐజెయు జాతీయ అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌రెడ్డి, ఐడిపిడి ఉపాధ్యక్షుడు డాక్టర్ రజినీ తదితరులు ప్రసంగించారు.

# అబద్ధాలు.. వక్రీకరణలతో కేంద్రంలో పాలన

## బుల్డోజర్ రాజకీయాలను అడ్డుకునేది ఎర్రజెండానే

### తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలో బృందాకరత్




ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్ తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పూర్తి అబద్ధాలు, వక్రీకరణలు, విద్వేష ప్రసంగాలతో వారు దేశాన్ని పాలిస్తున్నారని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బృందాకరత్ అన్నారు. కులమతాలతో సంబంధం లేకుండా, భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం జరిగిన చారిత్రక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను కూడా ముస్లిం రాజుపై హిందువులు చేసిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం దానిలో భాగమేనని వివరించారు. బిజెపి దాని అనుబంధ సంఘాలు, ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి, విభజన రాజకీయాలు చేస్తున్నారని, కాని ఢిల్లీలో జరుగుతున్న జీ-20 అంతర్జాతీయ సదస్సులో 'విద్వేషాలు వద్దు' అనే తీర్మాణాన్ని ప్రధానమంత్రి మోదీ ప్రవేశపెట్టి ఆమోదించుకున్నారని ఎద్దేవా చేశారు. చెప్పేమాటకు, చేసేపనికి సంబంధమే ఉండదని, బ్రిటీషర్లకు సలాం కొట్టి ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ శక్తులు ఇప్పుడు తెలంగాణ విమోచన దినం జరుపుతామని బయలుదేరాయన్నారు. ఆదివారం సిపిఎం హైదరాబాద్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు వద్ద తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలు, తెలంగాణ విలీన దినోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా బృందాకరత్ హాజరై ప్రసంగించారు. మణిపూర్‌లోని డబుల్ ఇంజిన్ సర్కార్, భారత్-పాకిస్తాన్ సరిహద్దు గ్రామాల్లో ఉద్రిక్తలు సృష్టించి, అమాయక గిరిజనుల్ని ఊచకోత కోస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడి మహిళలపై అఘయిత్యాలకు పాల్పడుతునాన్నరని, కండ్ల ముందే తండ్రిని, సోదరుడిని చంపి వివిధ రకాల ఆకృత్యాలకు పాల్పడ్డారని అన్నారు. ఆ అల్లర్లకు డబుల్‌ఇంజిన్ సర్కారే కారణమని, అల్లర్ల నియంత్రణలో చేతులెత్తేసి చోద్యం చూస్తున్నారని విమర్శించారు. కమ్యునిస్ట్ యోధులు పుచ్చలపల్లి సుందరయ్య, మల్లు స్వరాజ్యం వంటి నేతల ఆదర్శాలు, స్ఫూర్తితో...మతోన్మాద శక్తులు, ప్రజాకంటక ప్రభుత్వాలు బుల్డోజర్ రాజకీయలను అడ్డుకుంటామనీ, ఎర్రజెండా ఎప్పుడూ పేదల పక్షానే నిలుస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వాలతో కొట్లాడుతున్నామనీ, అంతిమ విజయం సాధించేదాకా విశ్రమించేది లేదని తేల్చిచెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు ఎస్.వీరయ్య, సిపిఎం హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు డీజీ.నర్సింహారావు, టి.జ్యోతి, సీనియర్ నాయకులు ఎస్.మల్లారెడ్డి, రఘుపాల్, పిఎస్ఎన్.మూర్తి, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి నాగలక్ష్మి, ఎం.మహేందర్, కెఎన్.రాజు, శ్రీనివాస్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు సుందరయ్య విజ్ఞానకేంద్రంలోని ఐలమ్మ ఆర్ట్స్ గ్యాలరీలో సాయుధ పోరాట చరిత్రను తెలుపుతూ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. బహిరంగ సభ అనంతరం సుందరయ్య పార్కు నుంచి చిక్కడపల్లి మీదుగా ఆర్టీసిక్రాస్‌రోడ్స్ వరకు ఎర్రజెండాలు, ప్లకార్డులు పట్టుకొని భారీ ర్యాలీ నిర్వహించారు.

## జెఎన్ఎన్‌యుఆర్ఎం, వాంబే ఇండ్ల మరమ్మతులకు

# రూ.100కోట్లు

### పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు

**హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** జెఎన్ఎన్‌యుఆర్ఎం, వాంబే పథకాల కింద పేదలకు అందించిన ఇండ్ల మరమత్తుల కోసం ప్రభుత్వం రూ.100కోట్ల రూపాయలను కేటాయించినట్లు పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు వెల్లడించారు. హెచ్ఎండిఎ అందించే రూ.100కోట్ల రూపాయల నిధులతో జిహెచ్ఎంసి ఈ మరమత్తు కార్యక్రమాలను పూర్తిచేస్తుందన్నారు.

పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిహెచ్ఎంసి పరిధిలోని ఎమ్మెల్యేలు పులువురు ఈ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ పేదలు నివసించే ఈకాలనీలలోని ఇండ్ల కోసం అవసరమైన నిధులను వారి వెచ్చించుకునే అవకాశం లేదని, ప్రభుత్వమే వారికి అవసరమైన నిధులను అందిస్తే బాగుంటుందన్న విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసి పరిధిలో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాన్ని రూ.9,100కోట్ల రూపాయలతో నిర్మించి పేదలకు ఉచింగా అందిస్తున్నామని, కొన్ని నిధులతో వేల సంఖ్యలో పేదలకు లబ్ది చేకూరుతుండంటే ప్రభుత్వం ఏ మాత్రం వెనకాడని మంత్రి కెటిఆర్ అన్నారు.

వెంటనే ఈ అంశాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. వెంటనే ఈ అంశాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్లి రూ.100కోట్ల రూపాయల నిధులను పేదల ఇండ్ల మరమత్తులు కోసం కేటాయించడం జరిగింది. నగరంలో జంగమెట్, బండ్లగూడ, వంటి పలు ప్రాంతాల్లో జెఎన్ఎస్ఎన్‌యుఆర్ఎం, వాంబే కాలనీల ఉన్నాయన్నారు. చాలా సంవత్సరాల క్రితం నిర్మాణమైన ఇండ్లు దెబ్బతిని ఉన్నాయి. వీటికి వెంటనే మరమత్తులు చేయాల్సి న అవసరం ఉన్నదని, ఇందుకు అవసరమైన రూ.100కోట్ల రూపాయలను హెచ్ఎండిఎ, జిహెచ్ఎంసికి అందిస్తుందన్నారు. జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ సిబ్బంది ఇందుకు సంబంధించిన మరమత్తు కార్యక్రమాలను పూర్తిచేస్తారు.

## నేటి నుండి అంగన్వాడీ వర్కర్ల సమ్మె

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11నుండి అంగన్వాడీ వర్కర్లు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగుతున్నారు. అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం కింద 26 వేల రూపాయలు ఇవ్వడంతో పాటు మరో 18 రకాల డిమాండ్లను పరిష్కరించాలని స్పష్టం చేస్తున్నారు. అపరిష్కృతంగా మిగిలి ఉన్న సమస్యలైన అంగన్వాడీలను రెగ్యులర్ తదితర వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నిరవధిత సమ్మెలో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గోనున్నారు.

GALGOTIAS UNIVERSITY
(Under the Uttar Pradesh Private Universities Act No. 12 of 2019)
NAAC A+
Accreditation in First Cycle
School of Law
School of Law, Ranked No.1 in Academic Excellence in Private Institutions in India
MDRA Survey - 2023
INDIA TODAY GROUP
ADMISSION OPEN 2023-24 SESSION
UNDER GRADUATE PROGRAMS
- Bachelor of Law (LLB)(Hons.)
- Integrated BA+LLB (Hons.)
- Integrated BBA+LLB (Hons.)
POST GRADUATE PROGRAMS
- Master of LAW (LLM)
Specialization in
- Constitutional Law And Governance
- Criminal Law And Criminal Justice
- Law & Emerging Technology
- Intellectual Property Law
- Corporate Law
- Environmental Law
#GetYourSelfPlaced
For the complete list of programmes offered and to apply online visit:
https://admissions.galgotiasuniversity.edu.in
www.galgotiasuniversity.edu.in
admission@galgotiasuniversity.edu.in
Scan to know more
Call @ 9717300418, 9582847072, 0120 4370000

వార్త

ఇతరుల మాటల్ని శ్రద్ధగా వినేవారు
ప్రతిచోటా తమ పలుకుబడిని
పెంచుకుంటారు.

-విల్సన్ మైజ్నర్

# పెరిగిన భారత్ ప్రతిష్ట

భారత్ అధ్యక్ష స్థానంలో నిర్వహించిన జి20 దేశాలకూటమి లక్ష్యాలను ఛేదించింది. ప్రపంచదేశాల ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమత్వాన్ని గౌరవించాలని, శాంతి సుస్థిరత, సామరస్య మైత్రికి సహకరించుకోవాలని కూటమి పెద్దలునిర్ణయించారు. అంతేకాకుండా మెజార్టీ దేశాలు ఏకగ్రీవంగా ఢిల్లీ డిక్లరేషన్‌ను ఆమోదించడం భారత్‌కు ప్రతిష్టాత్మకమనే చెప్పాలి. ఏదేశ ప్రాదేశిక స్వరూపాన్ని అయినా ఇతరులు నిర్బంధంగా ఆక్రమించుకోజాలరని, అంతర్జాతీయ చట్టాలను గౌరవించుకోవాలని, పరస్పరసహకారం దోరణిలో ముందుకుపోవాలని డిక్లరేషన్‌లో నిర్ణయించారు. అంతేకాకుండా పునర్వుత్తి విద్యుత్; స్వచ్ఛ విద్యత్‌ను రెట్టింపు చేయాలని,కర్బన ఉద్గారాలకు సమితి నిర్ణయించిన లక్ష్యాలు సాధించుకునేదిశగా సమిష్టికృషి అవసరమని చెపుతూ ఉగ్రవాదంపై రాజీలేని సమిష్టిపోరాటం కూడా అవసరమని ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. వచ్చే జి209 సమావేశం అధ్యక్షస్థానాన్ని బ్రెజిల్‌కు అప్పగించిన భారత్ గడచిన రెండునెలలుగా నిర్వహించిన జి20 నిర్వహణ సన్నద్ధ సదస్సులు ఈ రెండురోజుల కీలక సదస్సు విజయవంతం అయ్యేందుకు దోహదంచేసాయి. దీనితో అంతర్జాతీయంగా భారత్‌ప్రతిష్ట మరింత ఇనుమడించిందనడంలో ఎలాంటి సందేహంలేదు. అన్నింటికంటే ముఖ్యంగా సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఆఫ్రికా ఖండంలోని 55 దేశాల కూటమి ఆఫ్రికన్ యూనియన్ పేరిట ఇపుడు జి20లో శాశ్వత సభ్యత్వం సంపాదించింది. ఇందుకోసం భారత్ అధ్యక్షతన జరిగిన షెర్పాల సమావేశం కీలక కృషిచేసిందనే చెప్పాలి. ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన తొలిరోజు సదస్సులోనే ఆఫ్రికా కూటమిని జి20 కూటమిలోకి ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించడంతో ఆదేశాలకు కొండంత బలం వచ్చినట్లయింది. సహజంగానేవనరులు అపారంగా ఉన్నా పేద దేశాల కూటమిగా పేరుపడిన ఆఫ్రికా కూటమి ఇపుడు సంపన్నదేశాల కూటమి అయిన జి20లో సభ్యదేశంగా నమోదయిందంటేనే అందరికీ ఆశ్చర్యం కలుగక మానదు. ఈ ఘనత మాదంటే మాది అని కొన్ని అగ్రరాజ్యాలు చెప్పుకుంటున్నాయి. వాటిలో చైనా ముందువరుసలో ఉంది. చైనా ఇపుడు ఆఫ్రికా కూటమి ప్రధాన ఆర్థిక భాగస్వామిగా తయారయింది. ఈకోణం నుంచి చూస్తుంటే చైనా తానే పెద్దన్నగా వ్యవహరించి చేశానని చెప్పుకోవడం పెద్ద ఆశ్చర్యమేమీ లేదు. అయితే ఈ శాశ్వత సభ్యత్వానికి ముందునుంచి పావులు కదిపింది మాత్రం భారత్ అని నిస్సందేహంగా చెప్పవచ్చు. దక్షిణాదిప్రపంచం సమస్యలు, సవాళ్లపైనే ఎక్కువ దృష్టిసారించి వాటిని అంతర్జాతీయ వేదికలపై తరచూ ప్రస్తావిస్తోంది. ప్రత్యేకించి ఆఫ్రికా ఖండం ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రస్తావించింది. ఇకపై 55 దేశాలు ఈ కూటమిలో పూర్తి సభ్యత్వాన్ని పొందగలుగుతున్నాయంటే అది భారత్ పోషించిన పెద్దన్న పాత్రేనని చెప్పకతప్పదు. అమెరికాయే కాకుండా ఐరోపా దేశాలు కూడా ఆఫ్రికాలో పెట్టుబడులకు మరింత ముందుకువస్తున్నాయి. రష్యా సైతం ఆఫ్రికా దేశాలకు ప్రధాన ఆయుధ సరఫరాదారుగా ఉంది. గల్ఫ్‌దేశాలు కూడా భారీ స్థాయిలో పెట్టుబడులుపెడుతున్నాయి. తుర్కియే అయితే విదేశీ గడ్డపై అతిపెద్ద మిలిటరీబేస్ సోమాలియాలో ఏర్పాటుచేసుకుంది. ఇజ్రాయిల్, ఇరాన్‌లు కూడా ఆఫ్రికా ఖండంలో తమ భాగస్వాముల కోసం తీవ్ర అన్వేషణలో ఉన్నాయి. ఆఫ్రికాలోని వనరులన్నింటినీ అగ్రరాజ్యాలు వినియోగించుకుంటూ తమను పక్కనపడేస్తున్నాయన్న భావన ఇపుడు ఆదేశాల్లో ఉంది. ఆఫ్రికా కూటమికి ఏడాదికి ఒకసారి రొటేషన్‌పద్ధతిలో అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. కొవిడ్ మహమ్మారి నేర్పిన గుణపాఠంతో ఇపుడు ఈ కూటమి దేశాలన్నీ ఒకే వేదిక పైకి వచ్చాయి. లిథియం ఇయాన్ బ్యాటరీలకు అవసరమైన కోబాల్ట్ ఖనిజం ఒక్క కాంగోలో మాత్రమే లభిస్తోంది. అటువంటి దేశాలను జి20 కూటమిలో చేర్చుకోడానికి భారత్ పెద్ద కసరత్తునే చేసింది. దీనికితోడు భారత్ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి శాశ్వత సభ్యత్వం కోసం కృషిచేస్తోంది. అందుకు ఈ 55 దేశాల మద్దతు ఉంటే ఖచ్చితంగా సులువవుతుంది. ఆకోణంనుంచి కూడా మోడీప్రభుత్వం తన దౌత్యనీతిని అమలుచేసింది. ఆఫ్రికా ఖండం చేరిక వల్ల ప్రపంచంలోనే స్వేచ్ఛావాణిజ్యానికి తెరతీసినట్లవుతుంది. మరోపక్క ఆఫ్రికా దేశాలపై ప్రపంచ బ్యాంకు ఎక్కువ వడ్డీలను విధిస్తున్న సంగతి తెలిసిందే. దీనివల్ల వాటికి రుణభారం కూడా పెరుగుతోంది. మొత్తంగా ఇపుడు బ్రిక్స్ దేశాల కూటమిలో కీలకపాత్రపోషించిన భారత్ ఇపుడు జి20 కూటమిలో ఆఫ్రికాయూనియన్‌ను భాగస్వామిని చేయడంలో కూడా పెద్దన్న పాత్ర పోషించిందనే చెప్పాలి. ప్రధానిమోడీ ఇందుకోసం ఆఫ్రికాదేశాల్లో కనీసం పదిసార్లుపర్యటించారు. విదేశాంగమంత్రి మెజార్టీ ఆఫ్రికాదేశాల్లో పర్యటించి ఏకాభిప్రాయాన్ని కూడగట్టారు. తదనంతరం జి20 షెర్పాల సమావేశంలోనే ఆఫ్రికా యూనియన్‌ను జి20లో భాగస్వామినిచేసేందుకు ఏకగ్రీవంగా ఆమోదించడంతో సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న తమ కలలు సాకారం అయ్యాయని ఆఫ్రికా కూటమి దేశాలు భారత్‌ను ఆలింగనంచేసుకుంటున్నాయి. ఇదే అదనుగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం సాధనవైపు కూడా భారత్ అడుగులువేస్తోంది. అందుకు జి20 దేశాల కూటమి మద్దతుకూడా అవసరం అవుతుంది. ఆఫ్రికా కూటమి వచ్చిచేరడంతో భారత్‌కు సమితి భద్రతామండలిలో శాశ్వత సభత్వానికి మార్గం సులువవుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

మాటలతో నీ శక్తిని వ్యర్థం చేయక,
కార్యరూపంలో సాధించి
చూపెట్టు.



స్వామి వివేకానంద

నాలుకను అదుపులో ఉంచితే
ప్రపంచమే నీ వశం
అవుతుంది.



సత్యసాయి బాబా

## ప్రజావాక్కు



### ధరలను అదుపు చేయాలి

దేశవ్యాప్తంగా నిత్యావసరవస్తువుల ధరలువేగంగా పెరుగుతూ సామాన్యులకు భారం అవుతున్నాయి. ప్రస్తుతం టమోటా ధర కిలో 100 రూపాయలు పైగానే ఉంది. ఇదే టమోటా రెండు నెలల క్రితం మార్కెట్‌లో కిలో ధర ఒక రూపాయి కూడా లేకపోవడంతో రైతులు పొలాల్లోనేవదిలేయడం బాధాకరం. కూరగాయలు, పప్పుధాన్యాలు,పాలు, ఇతర నిత్యావసరాల ధరలు అన్నీ ఆకాశాన్నంటాయి. అందువల్ల సామాన్య, పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలు ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించడంతోపాటు ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి. తక్షణ ఉపశమన చర్యలతోపాటు సమగ్ర ప్రణాళికలు దీర్ఘకాలికంగా దేశవ్యాప్తంగా అమలుచేసి సామాన్య పేద, మధ్య తరగతి ప్రజలకు ఆహార భద్రత కల్పించాలి.

-బి.నరేష్‌చంద్ర, వానపల్లి

### పోలీసు వ్యవస్థ తీరు మారాలి!

గత నాలుగుసంవత్సరాలుగా రాష్ట్రంలో పోలీసుల అక్రమాలు, దుర్వినియోగం, మోసాలు, న్యాయస్థానం ఆదేశాలు బేఖాతరు చేయడం పెరిగిపోతున్నాయి. తాజాగా విశాఖలో ఓ పోలీసు అధికారిణి నోట్ల మార్పిడి మోసం కేసుల్లో పట్టుబడడం వాస్తవ పరిస్థితికి అద్దంపడుతున్నది. రాజకీయనాయకుల పైరవీలతో ఈ అక్రమాలకు అంతులేకుండాపోతున్నది. ఏ అధికారి కూడా నిజాయితీగా విధులు నిర్వహించే పరిస్థితి లేదు. గంజాయి అక్రమ రవాణాలో భూ కుంభకోణాల్లో హత్యల్లో అత్యాచారాల్లో పోలీసుల పాత్రశృతి మించిపోయింది. ఈ దుస్థితికి పాలకులే బాధ్యత వహించాలి. పోలీసులు తమ బాధ్యతను ఎటువంటి ఒత్తిడులకు లొంగకుండా నిర్వహించాలి.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### పంట బీమా చెల్లించాలి

గ్రామ పంట బీమా మొత్తం ప్రభుత్వమే చెల్లిస్తుందని ఎన్నికల వాగ్దానం చేసి, పంట నష్టపోయిన రైతులకు మొండి చేయి చూపించడం దుర్మార్గం.బాధతో దిక్కుతోచని స్థితిలో న్యాయం చేయమని రోడ్లెక్కిన రైతులపై కేసులు పెట్టడం పాలకులకు ప్రజారంజకంగా పాలించడం చేతకాదని మరోసారి రుజువైంది. నమ్మి భూములిచ్చిన అమరావతి రైతులను పోలీసులు లాఠీలతో వేధిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు సంఘటితమై పాలకులు నిరంకుశ పోకడలను గట్టిగా ఎదుర్కోవాలి. ఇందుకు రైతు సంఘాలు మరింత చురుకైన పాత్ర పోషించాలి.

-జి. శ్రీహరి, పోతునూరు, ఏలూరుజిల్లా

### ప్రవర్తనలో మార్పు రావాలి

కొన్ని అపార్ట్‌మెంట్లలో మనుషుల మనస్తత్వాలు చాలా విచిత్రంగా ఉంటాయి.అక్కడ మనుషుల మధ్యఆత్మీయత, అప్యాయత, అనురాగాలు మచ్చుకైనా కనిపించవు.ఒకరికొకరికి సంబంధం లేనివింత జీవితాలు. కోపతాపాలు, అసూయద్వేషాలు, పంతాలు, పట్టింపులు, పైకి కనిపించని కులమత బేధాలు. స్వార్థం, స్వలాభం లేకుండా ప్రవర్తించే మనుషులు. అక్కడ మనసు విప్పి మాట్లాడుకునేందుకు మంచి మనసున్న మనిషి దొరకడం కష్టం.ఎవరైనా మంచిసలహాలిస్తే అవి పాటించడానికి ఇగో అడ్డు వస్తుంది. సమస్యలను ప్రశ్నించేవారిని చెడ్డవారుగా ముద్రవేస్తారు. స్వార్థమనే అనారోగ్యం సోకి, సంకుచిత మనస్తత్వాలతో ఎవరికివారే యమునాతీరేలాగా మారిపోతున్నారు. అధికారం, ఐశ్వర్యంశాశ్వతంకాదని, ఎదుటివారికి ప్రేమను పంచడం, వారి నుండి అభిమానాన్ని పొందడం ముఖ్యమని తెలుసుకోవాలి.

-కె. నాగేంద్ర, హైదరాబాద్

### సహజ వనరులను కాపాడుకోవాలి

సహజ వనరుల లభ్యత తగ్గుముఖం పడుతున్న వేళ దేశ ఆర్థిక ప్రగతికి ప్రధాన మూలమైన ఇంధనాన్ని ఆదా చేయాలి. ఇంధనాలు అమూల్యమైనవి. ఆ వనరులను కాపాడుకోవడం మన బాధ్యత. వృధా చేసినందువల్ల అటు డబ్బు దండగ. ఇటు ఇంధనానికి కొరత వచ్చే ప్రమాదం ఉంది. ఈ రెండింటిని మించిన మరో జటిల సమస్య పొంచి ఉంది. అదే వాతావరణ కాలుష్యం. ఇంధనాలను అతిగా ఖర్చుపెట్టడం వల్ల మొక్కలు, జంతువులు, ఇతర సహజ వనరులన్నీ దెబ్బతింటాయి. చెట్లు, జంతువులే లేకపోతే మానవ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది.

-పి. బాలాజీరావు, హనుమకొండ

### కఠిన చర్యలు తీసుకోవాలి

రాష్ట్రంలో ఓటర్ల నమోదులోనూ, తొలగించడంలోనూ అనేక అవకతవకలు చోటు చేసుకుంటున్నాయి. చాలావరకు బూత్ లెవెల్ అధికారులు లాలూచీతో అధికార పార్టీ తొత్తులుగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య ప్రక్రియను అపహాస్యం చేస్తున్నారు. వృద్ధులు, నిరక్షరాస్యులు వారి ఓట్లు ఉన్నాయా లేదా చూసుకోలేరు. ఎన్నికల సంఘం క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని ఓటరుజాబితాల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వ అధికారుల నుంచి తొలగించాలి. తప్పులు జరిగిన చోట ఆయా అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తిరుపతిలో జరిగిన అవకతవకలు అలసత్వంతో చేసినవి కావు. దొంగ ఓట్ల విషయంలో అధికారులు సమర్థించుకుంటున్నారంటే ఎంత లాలూచీగా వ్యవహరిస్తున్నారో అర్థం అవుతున్నది.

-కె. నారాయణరావు, నల్గొండ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఒకే దేశం,ఒకే ఎన్నిక దేశాభివృద్ధికి దిక్సూచి

**జమిలి ఎన్నికలవల్ల అనేక లాభాలున్నాయని ప్రభుత్వానికి ఎన్నికల వ్యయం, సమయం తగ్గుతుందని, ఎన్నికల నిర్వహణ కొరకు భారీ స్థాయిలో పోలీసు బలగాల మోహరింపు, ఎన్నికల నిర్వహణలో అధిక సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగుల ఉప యోగం, ఎన్నికల నిర్వహణ సిబ్బంది మీద చేసే ప్రభుత్వ ఖర్చు తగ్గుతుంది.మానవ వనరుల ఉపయోగం తగ్గుతుంది. ఆదా అయిన మొత్తాన్ని ప్రజోపయోగ పనులకు ప్రభుత్వం కేటాయించడం వల్ల దేశంలో అభివృద్ధి ప్రగతి పురోగతి సంక్షేమం జరిగే అవకాశం ఉంది. ఆర్థిక వనరుల అభిలషణీయ వినియోగం జరుగుతుంది.**

**నేదునూరి కనకయ్య**

భారతదేశంలో లోక్‌సభకు వివిధ రాష్ట్రాల అసెంబ్లీలకు జమిలి ఎన్నికలు జరపాలన్న ప్రస్తావన ఈనాటిదికాదు. నరేంద్రమోడీ ప్రధాన మంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత జమిలి ఎన్నికల చర్చకు బలంచేకూరింది. పంచాయతీ నుండి పార్లమెంటు వరకు ఒకేసారి ఎన్నికలు జరిగితే దేశంలో అభివృద్ధి జరుగుతుందని, ప్రస్తుత విధానం ప్రకారం లోక్‌సభకు ఐదేళ్లకు ఒకసారి జరిగితే యేటా పలురాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరుగుతున్నాయి. తరుచు జరిగే ఇలాంటిఎన్నికలు పరిపాలన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఇలాంటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇటీవల చేసిన వాఖ్య రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఏకకాలంలో ఎన్నికల ప్రస్తావనకు రెండుదశాబ్దాల దీర్ఘకాల చరిత్ర ఉండటం గమనార్హం. 1951 నుండి 1967 వరకు దేశంలో లోక్‌సభకు రాష్ట్ర అసెంబ్లీకి (శాసన సభలకు)ఒకేసారి ఏక కాలంలో (జమిలి) ఎన్నికలు జరిగిన ఆధారాలు ఉన్నాయి. 1968 నుండి జమిలి ఎన్నికలు జరగడం లేదు. 1968లో హర్యానాలో ప్రభుత్వం రద్దుకావడం, 1969లో బీహార్, పశ్చిమబెంగాల్ అసెంబ్లీని రద్దు కావడం వల్ల మధ్యంతర ఎన్నికలు జరిగాయి. దీనితో దేశంలో మధ్యంతర ఎన్నికలప్రక్రియ ప్రారంభమైంది.దీనికితోడు 1971లో లోక్‌సభ అర్థాంతరంగా రద్దు కావడం వల్ల మధ్యంతర ఎన్నికలు జరిగాయి. ఆయారాం, గాయారాం సంఖ్య పెరగడం, కొన్ని రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీల అధికారంలో ప్రభుత్వాలు ఏర్పడడం ఆయారాం, గాయారంలతో ఒక పార్టీనివదిలి మరోపార్టీలోకి మారే శాసనసభ్యుల సంఖ్య పెరగడం రాజకీయ వలసలు చోటు చేసుకోవడం,రాజకీయ క్షేత్రంలో సాంప్రదాయమైంది. నాడు దేశంలో నెలకొన్న పరిస్థితులు ఏకకాలంలో ఎన్నికల ప్రక్రియకు తెరపడింది. అప్పటి నుండి ఏక కాలంలో ఎన్నికలు ఆగిపోయాయి. ఇటీవల లోక్‌సభలో న్యాయశాఖ మంత్రి జమిలి ఎన్నికలు ప్రస్తావనకుతీసుకువచ్చారు. ఏకకాలంలో ఎన్నికల సాధ్యాసాధ్యాలపై 'లా' కమిషన్ కసరత్తు ప్రారంభించింది. ఎన్నికల సంఘం జమిలి ఎన్నికల నిర్వహణకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. ' ఒకే దేశం ఒకే ఎన్నిక' విధానం అమల్లోకి తేవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. జమిలి ఎన్నికల ప్రతిపాదన అటల్‌బిహారీ వాజపేయి ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో నుండి చర్చనీయాంశంగా కొనసాగడం గమనార్హం. దేశంలో యేడాది పొడుగునా ఏదో ఒకచోట ఎన్నికలు జరగడం విపక్షాలు చీటికిమాటికి రోడ్డు ఎక్కే పరిస్థితులు రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయివరకు ప్రతిపక్షాలు ప్రతిరోజూ ఏదో ఒక సమస్యపై ఉద్యమాలు చేస్తూనే ఉన్నాయి. దేశంలో ఏదో ఒక రాష్ట్రంలో 3,4 నెలలకు ఏదోఒక రకమైన ఎన్నికలు జరగడం సాంప్రదాయమైంది. ఏక కాలంలో ఎన్నికలవల్ల రాజకీయ ప్రయోజనాలకు ఓటుబ్యాంకు రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తూ రాజకీయ పార్టీల ప్రలోభాల ప్రయోగాలకు తెరపడనుంది. ప్రలోభస్వామ్యం నుండి ప్రజాస్వామ్యాన్ని రక్షించవచ్చు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటం వల్ల అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకంగా పరిణమించి అభివృద్ధి స్తంభించి స్థానిక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ప్రజాభ్యుదయం అభివృద్ధి, ఆర్థికాభివృద్ధి, సామాజిక అభివృద్ధి, పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన మొదలగు సంక్షేమ పథకాలు కార్యక్రమాల అమలులో తీవ్రజాప్యం రాజ్యమేలటంవల్ల సామాజిక ఆర్థిక న్యాయకల్పనకు తీవ్ర విఘాతం కలుగుతుంది. 2020లో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై అన్ని రాజకీయ పార్టీల అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 40పార్టీలు హాజరైనాయి. 22 పార్టీలు జమిలి ఎన్నికలకు మద్దతు పలకగా కొన్ని పార్టీలు వ్యతిరేకించడం గమనార్హం. బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు జమిలి ఎన్నికల నిర్వహణకు సంసిద్ధతను వ్యక్తం చేశాయి. వచ్చే యేడాది చివరికల్లా జమిలి ఎన్నికలపై నిర్ణయం కొలిక్కివచ్చే అవకాశాలు ఉన్నాయి. జమిలి ఎన్నికలతో అనేక జాతీయ ప్రయోజనాలు ఉన్నాయి. దృఢమైన సుస్థిర రాజ




కీయ వ్యవస్థ జాతీయ నాయకత్వం ఏర్పడి జాతీయ ఐక్యత బలపడి గుణాత్మక మార్పులకు సుస్థిరఆర్థికాభివృద్ధికి స్వయం సమృద్ధి స్వశక్తి స్వావలంబనతో దేశాభివృద్ధి జరిగి జనాభ్యుదయానికి జమిలి ఎన్నికలు తోడ్పడతాయని పలు అధ్యయనాలు పేర్కొనడం గమనార్హం. ఎన్నికల సాధ్యాసాధ్యాలపై కేంద్రప్రభుత్వం ఒక కమిటీని నియమించింది.1983లో నాటి ఎన్నికల సంఘం చట్టసభలకు ఒకేసారి ఎన్నికలు జరపాలని ప్రతిపాదించింది. జస్టిస్ జీవన్ రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ 1999లో ఎన్నికలచట్టాల సంస్కరణలపై ఇచ్చిన 170వ నివేదికలో జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించింది. 2015 డిసెంబర్‌లో న్యాయశాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం 79వ నివేదికలో జమిలి ఎన్నికలను ప్రతిపాదించింది. 2017నవంబర్‌లో నాటి సిఈసి రావాత్ జమిలి ఎన్నికలకు సిద్ధం అని ప్రకటించాడు నీతి అయోగ్ సభ్యులు వివేక్ దేబరాయి కిశోర్ దేశాయ్ జమిలి ఎన్నికలపై నీతి ఆయోగ్ తరపున విశ్లేషణ చేసి ప్రభుత్వానికి నివేదించారు. 'లా' కమిషన్ 1999వ సంవత్సరంలో ఎన్నికలలో సమగ్ర సంస్కరణలు సూచిస్తూ జమిలి ఎన్నికలను సిఫారసు చేసింది. జమిలి ఎన్నికలవల్ల అనేక లాభాలున్నాయని ప్రభుత్వానికి ఎన్నికల వ్యయం, సమయం తగ్గుతుందని, ఎన్నికల నిర్వహణ కొరకు భారీ స్థాయిలో పోలీసు బలగాల మోహరింపు, ఎన్నికల నిర్వహణలో అధిక సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగుల ఉపయోగం, ఎన్నికల నిర్వహణ సిబ్బంది మీద చేసే ప్రభుత్వ ఖర్చు తగ్గుతుంది.మానవ వనరుల ఉపయోగం తగ్గుతుంది.ఆదా అయిన మొత్తాన్ని ప్రజోపయోగ పనులకు ప్రభుత్వం కేటాయించడం వల్ల దేశంలో అభివృద్ధి ప్రగతి పురోగతి సంక్షేమం జరిగే అవకాశం ఉంది. ఆర్థిక వనరుల అభిలషణీయ వినియోగం జరుగుతుంది. జమిలి ఎన్నికల నిర్వహణతో ఓట్ల కొనుగోలు ఉచితాలు ప్రలోభాలు లేకుండా ఉత్తమఅభ్యర్థుల ఎన్నికై సుస్థిరపాలన 'సుపరిపాలన పోటీతత్వం పెంచేందుకు రాజకీయాలలో సమూల మార్పులకు జమిలి ఎన్నికలు దోహదపడతాయి. జమిలి ఎన్నికల నిర్వహణలో కొన్ని అవరోధాలు లేకపోలేదు. జమిలి ఎన్నికలు జరపాలంటే దేశంలో కొన్ని అసెంబ్లీల కాలపరిమితి పొడిగించాలి. మరికొన్ని అసెంబ్లీల కాలపరిమితి తగ్గించవలసి ఉంటుంది. ఏకకాలంలో ఎన్నికల నిర్వహణమీద జాతీయస్థాయిలో చర్చజరగాలి. లోక్‌సభకు ముందస్తు ఎన్నికలకువెళితే రాజ్యాంగసవరణ జరగాలి. లోక్‌సభలో 2/3 మెజార్టీతో రాజ్యాంగ సవరణ ఆమోదం పొందాలి. లోక్‌సభ ఆమోదించిన చట్టాన్ని దేశంలోని మొత్తం రాష్ట్రాల్లో సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించి తమ అంగీకారాన్ని తెలిపినప్పుడు మాత్రమే జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యం అవుతుంది. దేశంలో వివిధ ఎన్నికల నిర్వహణ తీరుతెన్నులు మార్గదర్శకాలకు ఉద్దేశించిన 1951 ప్రజాప్రాతినిధ్య చట్టానికి పలు కీలకమైన రాజ్యాంగ సవరణలను పార్లమెంట్ ఆమోద ముద్రవేయాల్సి ఉంటుంది.మనదేశంలో ఎన్నికలఖర్చు అపరిమితంగా పెరిగిపోతుంది. ఓట్లు కొనడం మీదఎక్కువ ఖర్చు చేస్తున్నారని ఐదేళ్లలో ఒకలక్ష కోట్ల నల్లధనం ఖర్చుచేస్తున్నారని, పదవీ వచ్చిన తర్వాత రూ.10 లక్షల కోట్లు అవినీతికి పాల్పడుతున్నారని అనేక అధ్యయనాల అంచనాలలో తేలింది. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ మీద అదనపు భారం అవుతుంది అనే వాదన ఉంది. ఎన్నికల కమిషన్ సూచన ప్రకారం లోక్‌సభ టర్మ్ ప్రారంభమయ్యే తేదీ ముగిసే తేదీ ముందుగానే నిర్ణయించాలి. దీనిని బట్టి జమిలి ఎన్నికల తేదీలు నిర్ణయించాలి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు వాళ్లే తరువాత ప్రధాని ఎవరు అనేది కూడా వెనువెంటనే ప్రవేశపెడితే రెండు తీర్మానాలపై ఒకేసారి ఓటింగ్ జరగడం, రెండూ ఆమోదంపొందితేనే సభ రద్దు అయ్యి ఎన్నికలు జరుగుతాయి. ఈపద్ధతినే రాష్ట్ర అసెంబ్లీలకు వర్తింప చేయాలని ఎన్నికల కమిషన్ సమగ్ర ఎన్నికల సంస్కరణలు సూచిస్తూ సిఫార్సు చేసింది.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల ద్వారా ప్రత్యక్షంగా ఎన్నికైతే అసెంబ్లీని మధ్యలో రద్దుచేయాల్సిన అవసరం ఉండదు.పాలనలో సమూల మార్పులువస్తాయి. ఓట్ల కొనుగోళ్లు ఆగిపోతాయి. ప్రజాస్వామ్యంలో ధనస్వామ్యాన్ని అడ్డుకోవచ్చు.ఏకకాలంలో ఎన్నికలు రాజ్యాంగస్ఫూర్తికి సమాఖ్యస్ఫూర్తికి విఘాతంగా పరిణమించే అవకాశాలున్నాయని రాజ్యాంగ నిపుణులు భావిస్తున్నారు. దేశంలో విభిన్న జాతులు, సాంప్రదాయాలు భిన్నత్వంలో ఏకత్వం ఉన్న పరిస్థితులు జమిలి ఎన్నికల నిర్వహణకు దోహద పడతాయా?ఏకకాలంలోఎన్నికలు జాతీయపార్టీలకు ప్రయోజనం చేకూరుస్తుందని ప్రాంతీయ పార్టీలు నష్టపోయే ప్రమాదం ఉందని ప్రజాస్వామ్యస్ఫూర్తికి విరుద్ధంగా పరిణమించే అవకాశం ఉందంటున్నారు. ఎన్నికల అఫిడవిట్‌లో అభ్యర్థిప్రకటించిన ఆస్తులు,అప్పులు నేరాభియోగం, పోటీ చేయడానికి అభ్యర్థికి ఉన్న అర్హతలగురించి ఎంక్వైరీచేసి నామినేషన్ విశ్వసనీయతపట్ల నిగ్గు తేల్చడానికి ఎన్నికల కమిషన్ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేయాలి. ఎన్నికలకు సంబంధించిన కేసులను ఎన్నికైన ఆరు నెలల్లోపు విచారించి తీర్పు ఇవ్వాలి. అందుకు న్యాయసంస్కరణలు చేపట్టాలి. ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తి రక్షణకు రాజకీయ పార్టీలు పాటుపడాలి. ●

# పార్టీల డిక్లరేషన్‌లు ఓట్ల శాతాన్ని పెంచుతాయా?

**డాక్టర్ శ్రవణ్‌కుమార్ కందగట్ల**

రెండువేల ఇరవైమూడు మేలో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంచి విజయాన్ని సాధించింది. పూర్తి మెజారిటీతో ఎటువంటి సంకీర్ణం రాకుండా ఏ పార్టీ మద్దతు లేకుండా స్వతంత్రంగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో ఆ పార్టీ ప్రకటించినటువంటి ఐదు గ్యారంటీలు కూడా విజయంలో దోహదపడ్డాయని చెప్పవచ్చు. ఈ గ్యారంటీలు కూడా మెజారిటీ ప్రజలకు లబ్ధిచేకూరేలా ఉండడం వల్ల ఎక్కువ మంది ప్రజలను ఆకర్షించి ఎక్కువ సీట్లు గెలిచే విధంగా ఉపయోగపడ్డాయి. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన వ్యూహాలను తెలంగాణలో కూడా అమలు పరచాలని పలు హామీలను డిక్లరేషన్ల రూపంలో కాంగ్రెస్ పార్టీ పలువేదికల ద్వారా విడుదల చేస్తుంది. ముఖ్యంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన డిక్లరేషన్లలో 2022 మేలో జరిగిన రైతు డిక్లరేషన్ మొదటిగా చెప్పవచ్చు. రాహుల్‌గాంధీ సమక్షంలో వరంగల్ సభలో రైతుడిక్లరేషన్‌కు సంబంధించిన పలు అంశాలను ప్రకటించి దాదాపు యేడాదికాలం దాటింది.ఇంతవరకు ఆ అంశాలను కాంగ్రెస్ పార్టీ జనాల్లోకి తీసుకుపోవడంలో విఫలమైందనే చెప్పవచ్చు. ఎందుకంటే దాదాపుగా ఎక్కువ మంది ఓటర్లలో రైతులు ఉంటారు.కాబట్టి రైతులను ఆకర్షించే పలు అంశాలు ఆ డిక్లరేషన్‌లో ఉన్నప్పటికీ ఆ అంశాలను గ్రామగ్రామానికి మారుమూల ప్రాంతాలకు విస్తరించేలా కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం, నాయకులు కూడా పూర్తిస్థాయిలో పనిచేయలేదని చెప్పాలి.అదే విధంగా ప్రియాంకగాంధీ ఆధ్వర్యంలో యూత్ డిక్లరేషన్‌ని కూడా కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది.యువతకు ఉద్యోగాల కల్పన నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించిన అంశాలు అందులో పొందుపరిచినప్పటికీ యువతను ఆకర్షించే విధంగా కిందిస్థాయి ప్రాంతాలకు చేరలేదని చెప్పాలి. ప్రజల్లోకి తీసుకుపోయేటువంటి ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ చేయలేదు. ఎందుకంటే ఓటర్లలో ఎక్కువ శాతం కూడా యువత ఉంటారు.అదేవిధంగా ఈ మధ్యకాలంలో గతరెండు మూడు సంవత్సరాల కాలంలో ఓటు హక్కును పొందిన యువతకి యూత్ డిక్లరేషన్‌కు సంబంధించిన అంశాలు అర్థమైనప్పుడు మాత్రమే యువత కాంగ్రెస్ పార్టీపట్ల ఆకర్షితులై కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేసే అవకాశం ఉంటుంది. అదేవిధంగా ఇటీవల చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ సంబంధించినటువంటి డిక్లరేషన్ కూడా విడుదల చేయడం జరిగింది. అందులో ఎస్సీ,ఎస్టీలని ఆర్థికంగా ఆదుకునే విధంగా ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ప్రోత్సాకంగా ఇచ్చేటువంటి డిక్లరేషన్ కూడా బాగానే ఉంది. కానీ అవి నేడు అధికార పార్టీ ఇస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రతిపాదించినట్లుగానే ఉందని పలు విమర్శలు వచ్చాయి. బిసిలకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని అన్నిపార్టీల కంటే బిసిలకు కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లు ఇస్తుందని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు.అందులో భాగంగా త్వరలోనే బిసి డిక్లరేషన్ అదే విధంగా మహిళా డిక్లరేషన్ కూడా ప్రత్యేకంగా విడుదల చేస్తామని పేర్కొన్నారు. అయితే ఏదైనా ఒకపార్టీ ఎన్నికలకు వెళ్లే ముందు ఆపార్టీ ప్రజలకు ఏంచేస్తుందో చెప్పే మేనిఫెస్టోను విడుదల చేయడం ఆనవాయితీ.కానీ ఈ మధ్యకాలంలో పలుడిక్లరేషన్ల ద్వారా జనాలను ఆకర్షించాలని చూస్తున్నారు పలు పార్టీలు. ఈ డిక్లరేషన్లు కానీ, గ్యారంటీలు కానీ కర్ణాటకలో ప్రకటించిన ఐదు గ్యారంటీల విధానంలాగా ఉంటే తక్కువ అంశాలు ఉండి ఎక్కువ జనాలను ఆకర్షించే విధంగా మెజారిటీ ప్రజలనుదృష్టిలో ఉంచుకొనివారికి అబ్ధిచేకూర్చే విధంగాఉంటే అవి త్వరగా జనాల్లోకి వెళ్లి జనాలను ఆకర్షించి ఓట్లు ఎక్కువపడే అవకాశం ఉంటుంది. ●

# నిరుద్యోగం పెరుగుదలను అదుపు చేయాలి



**డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు**

మనదేశంలో స్థూల జాతీయోత్పత్తి పెరుగుదల అందరినీ కలుపుకొనిపోయే విధంగా సమ్మిళిత వృద్ధిగా జరగక నేడు దేశంలో 50 శాతం జనాభా ఈ జిడిపి పెరుగుదలకు దూరంగాఉన్నారని అందరికీ తెలిసినా మన పాలకులు దీనిని పట్టించుకోక ఎంతసేపు జిడిపి పెరుగుదలనే కొలమానంగా భావించి దేశ ఆర్థిక అభివృద్ధి జరిగిపోతున్నదని భావిస్తున్నారు. జిడిపి పెరుగుదలతో ఉద్యోగకల్పన గాని,ప్రజల ఆదాయాలు పెరగడం కానీ ప్రజా శ్రేయస్సు పెంపొందించడం కాని నామమాత్రంగా ఉన్నాయని అందరికీ తెలిసిన విషయమే.అయితే 74 శాతం ప్రజలు మన దేశంలో ఆరోగ్యవంతమైన పోషక ఆహారం తీసుకోవడం లేదని ఇటీవలే ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ నివేదిక తెలియచేసింది. పేదరికం గణనీయంగా తగ్గిపోయిందని వాదిస్తున్నారు. సబ్సిడీలు, ఉచితాలు దేశంలో పేదరికంతో పోరాడుతున్నాయని మర్చిపోయారు. ప్రభుత్వ, ప్రైవేట్‌పెట్టుబడులతో వాటి ఉత్పత్తులతో ప్రజలకు ఉద్యోగత కల్పించి ఆదాయాలు పెంపొందించి పేదరికం తగ్గిన దాఖలు లేవు. ఐక్యరాజ్యసమితి ప్రకారం రోజుకు సగటున 130 రూపాయలు ఖర్చు పెట్టగలిగితే వారు పేదలుకారు.మరి ఆ పేదరికపు లెక్కలు మన దగ్గర లేవు. తలసరి ఆదాయం రీత్యా చూస్తే మన దేశం 2020లో 197దేశాలలో 142వస్థానం. పెరిగిన స్థూల జాతీయోత్పత్తి అందరిదీకాదా. కావాల్సింది జిడిపి కాదు. జెడిపి. జెడిపి అంటే జాబ్స్ పెరుగుదల కావాలి. అంటే ఉద్యోగ కల్పన జరగాలి. అలా జరగడం లేదు. దేశంలో జరిగే వృత్తి ప్రక్రియలో 50శాతం జనాభా మమేకం కావడంలేదు. స్థూల జాతీయోత్పత్తి పెరుగుతున్నప్పటికీ అందరికీ కూడా అందక సామాజిక న్యాయంతో వృద్ధి జరగకుండా ఆర్థికాభివృద్ధి మాత్రం జరుగుతున్నది. పెరుగుతున్న జిడిపిలో తమవాటా ఎంత అనేది సగటుమనిషి సందేహం. 1980-1990 మధ్యకాలంలో పెరుగుతున్న జిడిపిరేట్లు ప్రతి ఒక్క పాయింట్ పెరిగిన శాతానికి రెండు లక్షల ఉద్యోగాలు సంఘటిత రంగంలో పెరిగాయని ఆనాడు భారత రిజర్వుబ్యాంకు ఆఫ్‌ఇండియా తెలియచేసింది.సంఘటిత రంగంలో అనగాప్రభుత్వ ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు లెక్కలు అంచనా వేసింది.1980లో 14శాతం జిడిపి పెరిగితే తద్వారా 28లక్షల ఉద్యోగాలు రాగా తర్వాత 1990-2000మధ్యకాలంలో ఉద్యోగాల పెరుగుదల రేటు జిడిపి పెరుగుదల రేటుకు సగానికి పడిపోయింది. 2000-2010 మధ్యకాలంలో ఒకశాతం జిడిపి పెరుగుదల రేటుకు 52వేలు కొత్త ఉద్యోగాలు మాత్రమే వచ్చాయి.ఇలావరుసగా సగానికి సగం ఉద్యోగాల పెరుగుదల రేటు తగ్గిపోతున్నది. కాబట్టి జిడిపి పెరుగుదల రేటు ప్రజాశ్రేయస్సు సూచిక కాదు. ఆ తర్వాత ఎందుకో ఆర్‌బిఐ



ఉద్యోగ పెరుగుదల రేటు అంచనా వేయడం మానేసింది. సెంటర్ ఫర్ ఇండియన్ ఎకానమీ ప్రకారం 20-24సంవత్సరాల వయసు వారిలో 63 శాతం నిరుద్యోగులు ఉన్నారు. యువతలో ప్రతి పది మందిలో ఆరుగురు నిరుద్యోగులు. సెప్టెంబర్ 2021లో 15-19 వయసు వాళ్లలో 67.21 శాతం, 20-24 సంవత్సరాల వారిలో 46.28 శాతం,25-29 వయసువాళ్లలో 13.24 శాతం నిరుద్యోగులున్నారు. దేశ భవిష్యత్తు యువశక్తిపై ఆధారపడి ఉంటుంది. జనాభాలో పనిచేసే వయసులోఉన్నవారి శాతం పెరగడం యువశక్తి పెరుగుదలకు చిహ్నం.ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది దేశాన్ని ముందుకు నడిపించేది వారే అటువంటిది వారే నిరాశనిస్పృహల్లో పనిపాట లేకుండా ఉంటే ఎలా? ప్రభుత్వ విధానాలు రాయితీలు సబ్సిడీలు ధనికులకు ఉపయోగపడే విధంగా ఉన్నందున ఇలా ఆదాయ అసమానతలు సరళీకృత ఆర్థికవిధానాలు చేపట్టడంతో పేదలునిరుపేదలుగా మిలియనీర్లు, బిలియనీర్లుగా అయిపోతున్నారు.వాస్తవ పరిస్థితులు ఇలా ఉంటే పాలకులు మాత్రం పేదరికం తగ్గిపోతున్నదని వాదిస్తున్నారు. నీతి ఆయోగ్ వారి మల్టీ డైమెన్షనల్ పేదరికపు సూచి 2023కు నేషనల్ ఫ్యామిలీ హెల్త్‌సర్వే 2019-21డేటాను ఆధారంగా చేసుకుని 2015-16 నుంచి పేదరికం తగ్గిపోతున్నది అంటున్నారు. అయితేఈ సర్వే 30 కోట్లకుపైగా కుటుంబాలు లేదా నివాస గృహాలుదేశంలో ఉండగా కేవలం ఆరు లక్షల కుటుంబాలను సర్వే చేసి దేశంలో పేదరికం తగ్గిపోయిందనది నీతి ఆయోగ్ అంటున్నది. 2011 నుంచి భారతదేశం పేదరికపు గణాంకాల వివరాలు ప్రకటించలేదు. ఎన్‌ఎస్‌ఎస్‌ఓ 2017-18లో ఒక సర్వేను విడుదల చేయబోగా దానిని ప్రభుత్వం నిలిపివేసింది. అయితే మార్చి 2021 వరకు ఐదేళ్లలో దాదాపు 137 మిలియన్ల మంది పేదరికం నుంచి బయటపడినారని ప్రభుత్వ నివేదిక తెలియచేస్తున్నది. ఉచితాల కోసం ప్రజలు ఎగబడుతుంటే పేదరికం తగ్గిపోతున్నదని ప్రభుత్వం తెలియచేస్తున్నది. ప్రపంచ పేదలలో 1/4వంతు పేదలు మనదేశంలోనే ఉన్నారు. 2020 ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం మనదేశంలో 50శాతం జనాభా దగ్గర కేవలం 2.8శాతం మాత్రమే ఆదాయ సంపద ఉంది.ఆకలి ఎక్కువగా ఉన్న 108 దేశాలలో 94వస్థానం మనది. ఆనాడు (1950) 35 కోట్ల జనాభాతో నేడు 140 కోట్ల జనాభాతో ప్రపంచంలో మొదటిస్థానంలో ఉన్నాం. ఆనాడు ఏడు మిలియన్ టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి మాత్రమే నేడు 330 మిలియన్ టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తులతోఉన్నాం.ఈ వృద్ధి హరిత విప్లవం శ్వేత విప్లవం, నీలి విప్లవం ఇలా అనేక రంగాల ద్వారా దేశాన్ని అభివృద్ధి చేసుకోగలిగాం. పారిశ్రామిక రంగంలో గణనీయమైన అభివృద్ధిని సాధించాం. ఆనాడు అక్షరాస్యత రేటు 12శాతం మాత్రమే.నేడు 77శాతంగా ఉంది.ఆనాడు పేదరికంలో 65శాతం ప్రజలుండగా నేడు 25శాతం వరకు ఉన్నారు. జి-20 శిఖరాగ్ర సమావేశంలో అందరితో కలిసి అభివృద్ధి జరగాలని సబ్‌కాసాత్ సబ్ కావికాస్ మంత్రం ప్రపంచానికి రోల్‌మోడల్‌గాఉండాలని ఆకాంక్షించుకున్నారు. జిడిపిని పెంచుకుంటూపోతే సరిపోదు ప్రజల అందరితో కలిసి ఆ జిడిపిపెరగాలి.అందరూ దానిలో భాగస్వామ్యం కావాలని నిర్ణయించుకోవాలని ప్రపంచ దేశాలకు సూచిస్తున్నారు. జి-20 దేశాలు 85 శాతం జిడిపి కలిగి ఉన్నాయి. ●



ఆదివారం జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ స్కాల్జ్ ప్రధాని మోడీతో భేటీ



ఆఫ్రికా యూనియన్ చైర్‌పర్సన్ అజాలి అసోమాని ప్రధాని మోడీతో భేటీ



దక్షిణకొరియా అధ్యక్షుడు యూన్ సక్‌యోల్ ప్రధాని మోడీలో భేటీ

# భద్రతా మండలిలో సంస్కరణలు రావాలి: ప్రధాని మోడీ

## బ్రెజిల్‌కు అప్పగించిన జి20 అధ్యక్ష బాధ్యతలు




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** భారత్ అధ్యక్షతన రెండురోజులపాటు జరిగిన జి20 శిఖరాగ్రసమావేశాలు ముగిసాయి. వచ్చే జీ20 కూటమి సమావేశాల అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ అధ్యక్షుడు లులా డిసిల్వాకు భారతప్రధాని నరేంద్ర మోడీ అప్పగించారు. అధికారికంగా చిన్నపాటి సుత్తి వంటి గావెల్ పరికరాన్ని ఆయన చేతికి అందించారు. అనంతరం సదస్సు తీర్మానాలు ప్రధాని మోడీ ప్రకటించారు. ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తుకు సంబంధించి విజన్‌పై చేస్తున్న కృషికి జీ20 ఒక వేదికగా మారడంతో నాకెంతో సంతృప్తి లభించిందని సదస్సు ముగింపు సందర్భంగాప్రధానిమోడీ పేర్కొన్నారు. పలు కీలక అంశాలపై కూడా జీ20 బృందం చర్చించిందన్నారు. దీనితోపాటు ఐక్యరాజ్య సమితిలో చేపట్టాల్సిన సంస్కరణలపైనా మోడీ ప్రసంగించారు. ఐక్యరాజ్యసమితి సహా అంతర్జాతీయ సంస్థల్లో పలు సంస్కరణలు అనివార్యమని ప్రధాని మోడీ నొక్కివక్కాణించారు. సభ్యదేశాల సంఖ్య పెరుగుతున్నప్పటికీ సమితిభద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశాల సంఖ్య మారడంలేదన్నారు. 51 దేశాలతో ఐక్యరాజ్యసమితి ఏర్పడిన సమయంలో పరిస్థితులు వేరని ప్రస్తుతం సభ్య దేశాల సంఖ్య 200కి చేరువైన అంశాన్ని గుర్తుచేసారు. ఈ సందర్భంగా కాలానికి అనుగుణంగా ఎవరైతే మార్పులు కోరుకునేందుకు అంగీకరించరో వారు ప్రాముఖ్యతను కోల్పోతారని నరేంద్ర మోడీ స్పష్టం చేసారు. ఇక సామాజిక భద్రత,ఆర్థిక స్థిరత్వం వంటి వాటికితోడు ఈసారి క్రిప్టో కరెన్సీ కొత్త అంశంగా తోడయిందని మోడీ అన్నారు. క్రిప్టోను నియంత్రించేందుకు అంతర్జాతీయ ప్రమాణాలను రూపొందించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. సానుకూల ఆశావాదంతోనే ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకేభవిష్యత్తువైఊపు ముందుకు వెళ్లాలన్నారు. బ్రెజిల్ అధ్యక్షుడు లులా డిసిల్వా ప్రధానిమోడీని అభినందిస్తూ సామాజిక సమ్మిళితం, ఆకలిమంటలపై పోరాటం, ఇంధన పరివర్తనం, సుస్థిర అభివృద్ధి వంటివి జి20 ప్రాధాన్యతలని అన్నారు. వర్ధమాన దేశాలకు ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్‌లలో కూడా ప్రాతినిధ్యం పెరగాల్సి ఉందన్నారు. భద్రతామండలికి కూడా సంస్కరణలు అవసరమని, కొత్త దేశాలకు శాశ్వత, తాత్కాలిక సభ్యత్వాలు కల్పించాలన్నారు. జి20 సదస్సులో ముందుగా గ్లోబల్ ట్రస్ట్ డెఫిసిట్‌కు ముగింపు పలకాలని, గ్లోబల్ బయో ఫ్యూయల్ అలయన్స్, అమెరికా, భారత్, సౌదీ అరేబియా, గల్ఫ్‌దేశాలమధ్య కనెక్టివిటీ నెట్‌వర్క్‌లు పెంచుకోవాలని మోడీ సూచించారు. న్యూఢిల్లీ డిక్లరేషన్‌ను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఏదేశ ప్రాదేశిక సార్వభౌమత్వాన్ని అయినా సరే ప్రపంచదేశాలు గౌరవించాల్సిందేనని, అంతర్జాతీయ మానవతావాద చట్టాలను కూడా గౌరవించాలని, శాంతి సుస్థిరతకు పాటుపడాలని తీర్మానించారు. చైనా, రష్యా దేశాధినేతలు సదస్సుకు హాజరుకాలేదు. అయితే ఢిల్లీ డిక్లరేషన్‌పరంగాకూడా వారు రాలేదు. అయితే డిక్లరేషన్‌లో మాత్రం అన్నిదేశాలు పొరుగుదేశాల ప్రాదేశిక భౌగోళిక పరిధిని నిర్బంధంగా ఆక్రమించకూడదన్న వాక్యం సవరణతో అన్ని దేశాలు ఆమోదించాయి. ప్రపంచ వ్యాప్తంగా పునరుత్పత్తి ఇంధన సామర్థ్యం 2030 నాటికి రెట్టింపుచేయాలన్న లక్ష్యం ఉందని బొగ్గుద్వారా థర్మల్ ఇంధన ఉత్పత్తిని క్రమేపీ తగ్గించాలని దీనివల్ల కర్బన ఉద్గారాలుకూడా తగ్గుతాయని నేతలుపేర్కొన్నారు. శిలాజ ఇంధనాలను పూర్తిగా నిర్మూలించాలన్న అంశంపై మాత్రం ఎలాంటి స్పష్టత రాలేదు. ప్రపంచ జిడిపిలో 85శాతంవాటాతో ఉన్న జి20 కూటమి దేశాలనుంచే 80శాతం ఉద్గారాలు వెలువడుతున్నట్లు తేలింది. అయితే 2009లో జరిగిన పిట్స్‌బర్గ్ సదస్సులో శిలాజ ఇంధనాలు సబ్సిడీలను నిర్మూలించాలని సూచించారు. ఆఫ్రికా కూటమిని జి20లో శాశ్వతసభ్యత్వంక ల్పించేలా చేయడంలో భారత్ ఇతోధిక కృషి చేసింది. అందువల్లనే ఇపుడు ఆఫ్రికా దేశాలు భారత్‌పట్ల ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నాయి.



## ఢిల్లీ డిక్లరేషన్ వెనుక అవిశ్రాంత కృషి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** భారత్ అధ్యక్షతన జరిగిన జి20 దేశాల కూటమి సదస్సులో ఏకగ్రీవంగా ఆమోదించిన న్యూఢిల్లీ డిక్లరేషన్ రూపకల్పన వెనుక కీలక అధికారగణం పనిచేసింది. జీ20 భారత్ షెర్పా అమితాబ్‌కాంత్ అధ్యక్షతన అదనపు కార్యదర్శులు ఈనం గంభీర్, కె.నాగరాజునాయుడుతో కూడిన దౌత్యవేత్తల బృందం 300 ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహించారని అమితాబ్‌కాంత్ తెలిపారు. వివాదాస్పద ఉక్రెయిన్ అంశంపై ఇతర దేశాల్లోని తమ సహచరులతో 15ముసాయిదాలను పంచుకున్నట్లు వివరించారు. వీరందరి కృషి వల్లే జి20 సదస్సు తొలిరోజే నేతలమధ్య ఏకాభిప్రాయం సాధ్యమైందన్నారు. మొత్తం జి20 సదస్సులో అత్యంత సంక్లిష్టమైన భాగం భౌగోళిక రాజకీయాలపై ఏకాభిప్రాయాన్ని తీసుకురావడం. అంటే రష్యా ఉక్రెయిన్ యుద్ధంపైనే అని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ఇది సుమారు 200 గంటలపాటు నిరంతర చర్చలు,300 ద్వైపాక్షిక సమావేశాలు, 15 ముసాయిదాలవల్లనే సాధ్య మయింది. నాగరాజునాయుడు, గంభీర్ ఈ విషయంలో తనకు ఎంతో సహకరించారని అమితాబ్‌కాంత్ చెప్పారు. జి20 కూటమి అధ్యక్ష హోదాలో భారత్ శనివారం ఘనవిజయం నమోదుచేసింది. పలు అంశాలపై భాగస్వామ్య దేశాలమధ్య విభేదాలుఉన్నప్పటికీ సంయుక్తప్రకటనపై ఏకాభిప్రాయాన్ని సాధించగలిగింది. ఉక్రెయిన్‌యుద్ధం అంశంలో తలెత్తిన పీటముడిని చాకచక్యంగా పరిష్కరించ గలిగింది. సంయుక్తప్రకటనతో సంబంధిత పేరాను సవరించడంద్వారా అన్నిదేశాల మద్దతును గెలుచుకోగలిగింది. ఢిల్లీలో జరిగిన శిఖరాగ్ర సదస్సులో అధ్యక్షస్థానంలో ఉన్నప్రధానమంత్రి నరేంద్రమోడీ స్వేచ్ఛగా న్యూఢిల్లీ డిక్లరేషన్ ఏకగ్రీవ ఆమోదం పొందిందని అధికారిక ప్రకటన చేయగలిగారు.



సూర్య భ్రమణంలో ఆదిత్య ఎల్1

## మూడోసారి ఆదిత్య ఎల్1 కక్ష్య పెంపు విజయవంతం

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** సూర్య పరిశోధనల కోసం ఇస్రో ప్రయోగించిన ఆదిత్య ఎల్1 మరింత దూకుడు పెంచింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు బెంగళూరులోని ఇస్ట్రాక్ కేంద్రం నుంచి ఆదివారం తెల్లవారుజామున మూడోసారి కక్ష్య పెంపును విజయవంతంగా చేపట్టారు. ప్రస్తుతం ఆదిత్య ఎల్1 భూమి చుట్టూ 296 కిలోమీటర్ల దగ్గర దూరం, 71 వేల 767 కిలోమీటర్ల ఎక్కువ దూరంలో దీర్ఘ వృత్తాకార కక్ష్యలో తిరుగుతోంది. ఈ నెల 15న రాత్రి 2 గంటలకు మరోసారి కక్ష్య పెంచుతామని ఆదివారం ఇస్రో వెల్లడించింది. ఈ నెల 2న శ్రీహరికోట నుంచి సూర్యుడిపై అధ్యయనానికి పిఎస్ఎల్‌వి సి-57 ఆదిత్య ఎల్1ను ప్రయోగించారు.

## మహాత్మాగాంధీకి జి20 నేతల నివాళి



**న్యూఢిల్లీ:** భారత్ అధ్యక్షతన రెండురోజులపాటు జి20 సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన ప్రపంచదేశాల అధినేతలు ఆదివారం మహాత్మాగాంధీకి నివాళి అర్పించారు. ప్రధాని నరేంద్రమోడీ ఆదివారం ఉదయమే రాజ్‌ఘాట్‌కు చేరుకున్నారు. ఆయన వివిధ దేశాధినేతలకు సాదరంగా స్వాగతం పలికారు. తేలికపాటి వర్షం కురుస్తున్నా ఆయా దేశాల అధ్యక్షులు ప్రతినిధులు నిర్ణీత సమయానికి రాజ్‌ఘాట్‌కు చేరారు. అనంతరం మహాత్మాగాంధీ సమాధివద్ద నివాళులర్పించారు. ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమం తర్వాత దేశనాయకులంతా భారత్ మండపానికి చేరుకున్నారు. మండపంలోని సౌత్‌ప్లాజాలో మొక్కలునాటే కార్యక్రమం జరిగింది. అనంతరం జి20 మూడో సెషన్ అయిన వన్‌ఫ్యూచర్ మొదలయింది. ఇది మధ్యాహ్నం 12.30 వరకూ జరిగింది. ఇదిలా ఉంటే ఢిల్లీలో జరిగిన జి20 సదస్సు వేదికఅయిన ప్రగతిమైదాన్ సహాల పలుప్రాంతంలో శనివారం రాత్రినుంచి వర్షాలు కురుస్తున్నాయి. నేడు కూడా ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి జల్లులనుంచి ఒకమోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణశాఖప్రకటించింది. ఈ నివేదికప్రకారం ఢిల్లీలో 32 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 24 డిగ్రీల సెల్సియస్‌వద్ద కనిష్ట ఉష్ణోగ్రత నమోదయింది. భారత వర్షాల కారణంగా కొన్ని ప్రాంతాలు జలమయం అయ్యాయి. జి20 సదస్సు జరుగుతున్నవేళ ఈపరిస్థితి అదికారులకు సవాల్‌గా మారింది.రాజ్‌ఘాట్, సఫ్దర్‌జంగ్, ఢిల్లీ విమానాశ్రయం, వసంత్‌కుంజ్, నరేలా తదితరప్రాంతాల్లో వర్షం కురిసింది. ఆదివారం కూడా ఒకమోస్తరు నుంచి భారీ వర్షాలుంటాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది.

## అక్షర్‌ధామ్ సందర్శించిన బ్రిటన్ ప్రధాని సునాక్



**న్యూఢిల్లీ:** భారత్ అధ్యక్షతన రెండురోజులపాటు జరిగిన జీ20 శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన బ్రిటన్ ప్రధానమంత్రి రిషిసునాక్ ఆదివారం ఉదయం అక్షర్‌ధామ్ ఆలయాన్ని సందర్శించారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆయన వెంట సతీమణి అక్షతామూర్తి కూడా ఉన్నారు. ఆయన రాకనేపథ్యంలో ఆలయ పరిసరాల్లో ఢిల్లీపోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసారు. ఆలయాన్ని సందర్శించనున్నట్లు సునక్ తొలిరోజు సాయంత్రమే ప్రకటించారు. హిందువుగా తాను గర్విస్తున్నానన్నారు. ఆ సంస్కృతిలోనే తాను పెరిగానన్నారు. తన విశ్వాసాలే ఒత్తిడి సమయంలో తనకు స్వాంతన ఇస్తా యన్నారు. ఇటీవలే రక్షాబంధన్ నిర్వహించామన్నారు. తన చెల్లెలుతోపాటు సమీపబంధువులు తనకు రాఖీలు కట్టినట్లు చెప్పారు. జన్మాష్టమి జరుపుకునేందుకు తనకు సమయం లభించలేదన్నారు. ఆలయ దర్శనం తర్వాత సునాక్ మహాత్మాగాంధీ స్మారకం రాజ్‌ఘాట్‌కు చేరుకున్నారు. అక్కడ ఆయనకు ప్రధాని మోడీ స్వాగతం పలికారు. జి20 సదస్సు నిమిత్తం భారత్‌కు చేరుకున్న అధినేతలందరితో కలిసి సునాక్ మహాత్మ గాంధీకి నివాళులర్పించారు. అలాగే ప్రధాని మోడీ ముందురోజే ద్వైపాక్షిక చర్చలు జరిపారు. చరిత్రాత్మకంగా నిలిచి పోయే రీతిలో సాధ్యమైనంత త్వరగా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదర్చుకు నేందుకు కలిసి అడుగులు వేయాలని ఇరుదేశాధినేతలు నిర్ణయించారు.

## రెండువేలు దాటిన మొరాకో భూకంప మృతులు



**రబాత్(మొరాకో), సెప్టెంబరు 10:** మొరాకోలో శనివారం సంభవించిన భూకంప తీవ్రత మరింత మందిని పొట్టనపెట్టుకుంది. మృతుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తోంది. కూలిపోయిన నిర్మాణాల శకలాలను వెలికి తీస్తుంటే మరిన్ని మృతదేహాలు వెలుగుచూస్తున్నాయి. ఆదివారం ఉదయం నాటికి మృతుల సంఖ్య 2012కి చేరింది. మృతుల్లో విదేశీయులు కూడా ఉన్నారు. తాజాగా ఒకఫ్రెంచ్ దేశస్తుడిని గుర్తించారు. మరో 1404 మంది తీవ్రంగా గాయపడ్డారు. రెండురోజులక్రితం రాత్రి 11.11 గంటల సమయంలో సంభవించిన ఈ భూకంపం మారకేష్ చుట్టుపక్కల ఐదు ప్రాదేశికాలను భయకంపితులను చేసింది. హై అట్లాస్ పర్వతాలవద్ద ప్రాణనష్టం ఎక్కువగాజరిగే అవకాశం ఉందని భయపడుతున్నారు. 12వ శతాబ్దానికి చెందిన ప్రముఖ మసీదు కటూబియాకు తీవ్ర నష్టం జరిగింది. మూడు రోజులపాటు సంతాపదినాలను కింగ్ మహ్మద్-6 ప్రకటించారు. బాధితులకు ఆహారం, పునరావాసం ఏర్పాటుచేయాలని ఆదేశాలు జారీచేసారు. వరుసగా రెండోరెఒజు కూడా ప్రజలు అర్ధరాత్రి వీధుల్లోనే గడిపారు. శిథిల భవనాలనుంచి వీలైనన్ని నిత్యావసరాలను ప్రజలు తమతోపాటు తెచ్చుకున్నారు. మరోవైపు మారకేష్ ఎయిర్‌పోర్టు ప్రయాణీకులతో నిండిపోయింది. దేశాన్ని వీడివెళ్లే యాత్రీకులు ఎక్కువమంది ఉన్నారు. వారంతాఎయిర్‌పోర్టు ఆవరణలో నేలపైనే విశ్రాంతి తీసుకున్నారు. విమానప్రయాణాల్లో ఎలాంటి మార్పులు లేవు. మరోవైపుప్రజలకు సాయం చేసేందుకు మొరాకో సాకర్ జట్టుముందుకొచ్చింది. ఈ జట్టుసభ్యులు క్షతగాత్రుల కోసం రక్తదానం చేసారు.

## భారత్‌పేరు నచ్చనివారు దేశం వదిలి వెళ్లొచ్చు

### బిజెపినేత దిలీప్ ఘోష్



**కోల్‌కత్తా, సెప్టెంబరు 10:** ఇండియా పేరును భారత్‌గా మార్చనున్నారనే అం శంపై గడచిన కొన్ని రోజులుగా దేశం మొత్తం తీవ్రచర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. పశ్చిమ బెంగాల్ బిజెపి నేత దిలీప్‌ఘోష్ స్పందించారు. భారత్‌గా పేరు మార్చటాన్ని తప్పు పడుతున్నవారిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పేరు మార్పును వ్యతిరేకించేవారు దేశం విడిచి వెళ్లిపోవచ్చన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన చాయ్‌పే చర్చా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లో బిజెపి అధికారంలోకి వచ్చినవెంటనే కోల్‌కత్తాలో వలసవాదానికి ప్రతీకగా నిలిచిన విదేశీ విగ్రహాలన్నింటినీ తొలగిస్తామని, భారత్‌పేరు నచ్చనివారు దేశం వదిలి వెళ్లిపోవచ్చన్నారు. ఇదే అంశంపై బిజెపి మరో నాయకుడు రాహుల్ సిన్హా స్పందిస్తూ దేశానికి రెండుపేర్లు ఉండవని, ఢిల్లీ వేదికగా ప్రతిష్ఠాత్మక జి20సదస్సు జరిగిందని, పేరు మార్చేందుకు ఇదే సరైన సమయం అన్నారు. జీ20 దేశాధినేతలను విందుకు ఆహ్వానిస్తూ రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ పేరుతో ఆహ్వానాలు పంపిన విషయం తెలిసిందే. ఈ ఆహ్వాన పత్రాన్ని కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్ సామాజిక మాధ్యమంలో పంచుకుంటూ ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని ట్యాగ్ చేసారు. వెంటనే సోషల్ మీడియాలో వైరల్ అయింది. ప్రతిపక్షాలు దీనిపై తీవ్రంగా ధ్వజమెత్తాయి. ఎప్పటినుంచో విస్తృత వ్యాప్తిలో ఉన్న ఇండియా పేరును కాదని భారత్‌గా పేర్కొనడం దారుణమని వ్యాఖ్యానించాయి. ఈ విమర్శలను అధికార బిజెపి తిప్పికొట్టింది. పురాణాల నుంచి భారత్ అనే పేరుందని రాజ్యాంగంలోనూ భారత్ అనే పేరు ఉందని స్పష్టం చేసింది.

### బ్రిటన్‌లో చైనా గూఢచర్యం!

## జి20లో ప్రస్తావించిన ప్రధాని రిషిసునాక్



**లండన్, సెప్టెంబరు 10:** బ్రిటన్‌లో కొందరుచైనా దేశస్తులు నిఘా కార్యకలా పాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఇద్దరు వ్యక్తులు గూఢచర్యానికి పాల్పడుతున్నట్లు బ్రిటన్ మీడియా పేర్కొనడం ఇక్కడ సంచలనం కలిగించింది. బ్రిటన్ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో చైనా జోక్యంపై దేశ ప్రధానమంత్రి రిషి సునాక్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు. భారత్‌లోజరిగిన జీ20 సదస్సు సందర్భంగా ఈ అంశాన్ని చైనా ప్రధాని లీఖ్వియాంగ్ దృష్టికి తెచ్చారు. బ్రిటన్ రహస్య చట్టాలకింద ఇటీవల అక్కడ ఇద్దరుచైనీయులు అరెస్టు అయినట్లు యుకె మీడియా వెల్లడించింది. పార్లమెంటరీ పరిశోధకుడిగా ఒక వ్యక్తి బ్రిటన్‌లో గూఢచర్యానికి పాల్పడు తున్నారన్న వార్తలు వచ్చాయి. ఇందులో 29 ఏళ్లకుపైనే ఉన్న ఒక యువ కుడు పరిశోధన పేరుతో కన్సర్వేటివ్‌పార్టీకి చెందిన అనేకమంది ఎంపీలతో పరిచయం ఏర్పరుచుకున్నట్లు సమాచారం. మరో30 ఏళ్లవ్యక్తి కూడా ఇదే విధమైన చర్యలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు రావడంతో ఇద్దరినీ మార్చిలో బ్రిటన్ పోలీసులు అరెస్టు చేసారు. తూర్పులండన్‌లో ఉంటున్నవారి ఇళ్లల్లో పోలీసులు సోదాలు కూడా చేసారు. బ్రిటన్ పార్లమెంటరీ వ్యవస్థపై పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్‌చైనా తరపున చొరబాటు యత్నాలు జరుగుతున్నాయనే వార్తలు రావడంపై బ్రిటన్‌ప్రభుత్వం స్పందించింది. ఇదే అంశం భారత పర్యటనలో ఉన్న చైనా ప్రధానమంత్రి లిఖ్వియాంగ్‌తో భేటీ సందర్భంగా చర్చించినట్లు బ్రిటన్ ప్రధాని కార్యాలయం ప్రతినిధి ప్రకటించారు. అయితే చైనా నుంచి ఇప్పటివరకూ ఎలాంటి స్పందన వెలువడలేదు.

## క్రిప్టో అవినీతిపై ముగ్గురు సోదరులకు 11,196 యేళ్ల జైలు



**ఇస్లాంబుల్, సెప్టెంబరు 10:** తుర్కియే క్రిప్టో కరెన్సీ వ్యవస్థాపకుడు ఆయన ఇద్దరుసోదరులకు దేశ న్యాయస్థానం 11,196 ఏళ్ల జైలుశిక్ష విధించింది. ముగ్గురికి ఏకకాలం శిక్షకాకుండా వేరువేరుగా ముగ్గురూ ఈ శిక్షను అనుభ వించాలని టర్కీ న్యాయస్థానం తీర్పుచెప్పింది. 29 ఏళ్ల థోడెక్స్ క్రిప్టో బాస్ ఫారుక్ ఫతీహ్ ఓజర్‌కు 409,562 ఏళ్ల జైలుశిక్ష వేయాలని, మనీలాం డరింగ్ అభియోగాలు రుజవయినందున భారీ అవినీతికి పాల్పడ్డారని ప్రాసిక్యూటర్లు వాదించారు. అంతేకాకుండా ఆతని ఇద్దరు సోదరులు సెరాప్, గువెన్‌లు కూడా అదే శిక్షను అను భవించాలని టర్కిష్ న్యాయస్థానం ప్రకటించింది. ఓజర్ 250 మిలియన్ల లీరాలను స్థిరాస్తులు కొను గోలుకు బదలాయించారు. మరో 30 మిలియన్ డాలర్లను మూడు రహస్యఖాతాలకు బదలాయించారని, 2021 ఏప్రిల్‌లోనే టర్కీనుంచి అల్బేనియాకు పరారయ్యారని ప్రాసిక్యూటర్లు వాదించారు. మాల్టాట బ్యాంకులో ఈమొత్తాలను భద్రపరుచుకున్నట్లు ప్రాసిక్యూషన్ రుజువులు చూపించింది. టర్కీలో అవినీతి జరిగినట్లు అభియోగాలు రుజువయితే భారీ శిక్షలు వేస్తుంటారు. ప్రస్తుతం సెరాప్ , గువెన్, ఓజర్‌లు ఇదే శిక్షకు గురయ్యారు. కొన్ని సందర్భాల్లో మరణశిక్షను కూడా వేస్తుంది. 2004లో మరణశిక్షను రద్దు చేసిన తర్వాత భారీ శిక్షలు వేస్తూ వస్తోంది. 200కోట్ల డాలర్లతోకూడిన ఇన్వెస్టర్ ఆస్తులతో ఓజర్ టర్కీనుంచి పరార య్యాడని ప్రాసిక్యూషన్‌వాదించింది. ఇంటర్‌పోల్‌నుంచి అరెస్టు వారంట్ రావడంతోఆల్బేనియాలో తలదాచుకుంటున్న ఓజర్‌ను గత ఏడాదే అరెస్టుచేసారు.



## వియత్నాంకు బయలు దేరిన అమెరికా అధ్యక్షుడు జోబైడెన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** భారత్ అధ్యక్షతనజరిగిన జి20 సదస్సులో పాల్గొనేందుకు రెండురోజులపర్యటనకు వచ్చిన అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తన భారత పర్యటనను ముగించుకుని వియత్నాం బయలుదేరి వెళ్లారు. ఆదివారం ఉదయం రాజ్‌ఘాట్‌లో మహాత్మాగాంధీ సమాధి వద్ద నివాళి అర్పించారు. అనంతరం విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడినుంచి అమెరికా ఎయిర్‌ఫోర్స్‌వన్ విమానంలో బయలుదేరి వెళ్లారు. బైడెన్ అధికారంలోకి వచ్చాక తొలిసారి భారత్‌లో పర్యటించారు. ఆయన పర్యటనలో తొలిరోజుప్రధానిమోడీతో ద్వైపాక్షిక చర్చలుజరిపారు. తాజాగా వియత్నాం పర్యటనలో కూడా ఆయన ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై ఎక్కువ ఫోకస్ పెడుతున్నారు. ఆది,సోమవారాలు అక్కడే గడిపి అక్కడి కార్యకలాపాల్లోకూడా మాస్క్ ధరించే పాల్గొంటారు.

### అదుపులోకి బైడెన్ కాన్వాయ్ డ్రైవర్

బైడెన్ కాన్వాయ్‌లోని ఒక డ్రైవర్‌ను శనివారం రాత్రి భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నాయి. ఆతడి కదలికలు అనుమానాస్పదంగా ఉండటంతో ఆతడిని ప్రశ్నించాయి. బైడెన్ కాన్వాయ్‌లోని కొన్ని వాహనాలు అమెరికానుంచి రాగా మరికొంన్నింటిని భారత్‌లోనే కేటాయించారు. వీటిల్లో అద్దెకు తీసకున్న కారు కూడా ఒకటి ఉంది. బైడెన్ బసచేసే హోటల్ ఐటిసి మౌర్యవద్ద అది ఉండాలి. అయితే యుఎఇ పాలకుడు అల్‌నహ్యాన్‌బసచేస్తున్న తాజ్ హోటల్‌వద్ద అదికనిపించింది. ఓవ్యాపారవేత్తను అక్కడడ్రాప్‌చేసేందుకు తాను వచ్చానని సదరు డ్రైవర్ అధికారులకు చెప్పాడు. ప్రోటోకాల్‌గురించి తనకు తెలియదన్నాడు. కొన్ని గంటలు ప్రశ్నించిన తర్వాత సంతృప్తి చెందిన భద్రతా దళాలు ఆతడిని వదిలేసాయి.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

## పాలన సౌలభ్యానికే ప్రజల వద్దకు ప్రభుత్వ కార్యాలయాలు

ఇబ్రహీంపట్నం వరకు మెట్రో రైలు

పొడగింపునకు సంసిద్ధం: మంత్రి సబితాఇంద్రారెడ్డి

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:** పరిపాలన సౌలభ్యం కోసమే ప్రజల వద్దకు ప్రభుత్వ కార్యాలయాలు తీసుకురావడం ముఖ్యమంత్రి కేసిఆర్ లక్ష్యమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రా రెడ్డి అన్నారు.ఇందులో భాగంగా ఆదివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయం, క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్ కార్యాలయాలను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిలో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా కార్యాలయాలన్ని హైదరాబాద్ కేంద్రంగా ఉండేవని ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో కలెక్టర్ కార్యాలయంతో పాటు అనేక కార్యా లయాలు జిల్లాలోనే ఏర్పాటు చేసుకున్నామన్నారు. పాలమూరు-రంగారెడ్డితో ఇబ్రహీంపట్నం, మహేశ్వరంతోపాటు నల్లగొండ జిల్లాలోని నారా యణపూర్ తదితర ప్రాంతాలకు సాగునీరు అందించడానికి ప్రతిపాధనలు పంపినట్లు తెలిపారు. ప్రజలకు రవాణ సౌకర్యం మెరుగు పరచడానికి ఇబ్రహీంపట్నం వరకు మెట్రో రైలు పొడగించడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని తెలిపారు. భవిషత్తులో అభివృద్ధి అంత ఇబ్రహీంపట్నం, మహేశ్వం లోనే ఉంటుందన్నారు. ఇబ్రహీంపట్నంలోనే అన్ని డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే మంచిరెడ్డికిషన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో పంచాయితీరాజ్ ఇఇ ఎం.సురేష్ చంద్రారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి,ఎంపిపి కృపేష్,జెడ్పిటిసి మహిపాల్ తదితరులున్నారు.

**మంత్రి సాక్షిగా పాన్‌కోడ్ మార్పు**

ఇబ్రహీంపట్నంలో నూతనంగా ఏర్పటు చేసిన పంచాయితీ రాజ్ డివిజన్ కార్యాలయం,క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్ కార్యాలయాలకు అధికారులు నిర్లక్ష్యంతో పిన్‌కోడ్ మార్చారు.ఇబ్రహీంపట్నం పోస్టల్ కోడ్ 501506 ఉండగా దానిని 506101గా ఉన్న బోర్డును అదివారం జరిగిన మంత్రి కార్యాక్రమంలో ఏర్పాటు చేశారు.ఈ కొత్త పిన్‌కోడ్ ఎక్కడిదని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కనీసం అధికారులకు పిన్‌కోడ్ తెలువదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు

## అమరజీవి పొట్టిశ్రీరాములు చరిత్ర ప్రతి ఒక్కరికి తెలియాలి

విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రామలింగేశ్వరరావు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** నెహ్రూ దేశాన్ని నిర్మిస్తే అమరజీవి పొట్టిశ్రీరాములు జాగ్రఫీని పునర్నిర్మించాడని, అంత గొప్ప ఖ్యాతిని గడించిన మహనీయుడు అని విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు అన్నారు. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో 176వ నెలనెలా కార్యక్రమంలలో భాగంగా ప్రముఖ రచయిత డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ రచించినో అమరజీవి' పొట్టి శ్రీరాములు పోరాట జీవిత కథ' పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు ఆధ్వర్యంలో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరై జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు ఆవిష్కరించి ప్రసంగించారు. కె.రామచంద్రమూర్తి, త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి, ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షుడు కోయి కోటేశ్వరరావు, పొట్టిశ్రీరాములు మనువరాలు దేవకి అనురాధ, రచయిత్రి(సింగపూర్) స్వాతి జంగ తదితరులు పాల్గొన్నారు. పొట్టిశ్రీరాములు జీవితంలో పోరాట దశ అంటూ ఏది లేదని, జాతి కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశారన్నారు. సమర్ధవంతమైన చరిత్ర లేకపోవ డం వల్ల ఆయన చరిత్ర అందరికి తెలియాల్సిన అవసరం ఉందన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

## ప్రగతిభవన్‌పై నీలిజెండా ఎగరేస్తాం

బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**కడ్తాల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యం స్థాపిస్తామని, ప్రగతి భవన్‌పై నీలిజెండా ఎగురవేస్తామని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. హలో బహుజన ఛలో కల్వకుర్తి కార్యక్రమంలో భాగంగా, కడ్తాల్ నుండి కల్వకుర్తి వరకు బిఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన మెగా బైక్‌ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బీఎస్పీ జెండావిష్కరణ చేయడంతో పాటు, అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావుపూలె విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ, తెలంగాణలో రాష్ట్రంలో గ్రామ గ్రామాన బహుజనవాదం రోజు రోజుకు చాపకింద నీరులా విస్తరిస్తోందని అన్నారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాలు ఎన్నికుట్రలు, కుతంత్రాలు పన్నిన ఎన్ని కేసులు పెట్టిన ఎన్ని బంధుల స్కీంలు పెట్టిన ప్రజలు స్వచ్ఛందంగా, ఆప్యాయతతో బిఎస్పీ వైపు చూస్తున్నారని అన్నారు. బీఎస్పీ ఏ పార్టీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని, బీఎస్పీ తన సొంతకాళ్లమీదే తెలంగాణ గడ్డపై నీలిజెండా ఎగురవేస్తామన్నారు. సర్వాయి సర్దార్ పాపన్నగౌడ్, దొడ్డి కొమరన్న, బెల్లి లలితక్కలాగ పండగ సాయన్నలాగా, తెలంగాణలో బహుజనరాజ్యం, జ్యోతిరావుపూలె, డా.బిఆర్ అంబేద్కర్, మాన్యశ్రీ కాన్షీరాం ఆశీస్సులతో బహుజన రాజ్య రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నిశబ్ద విప్లవం వస్తోందని, మెజార్టీ స్థానాలు సాధించి రాబోయే రోజుల్లో తెలంగాణలో బిఎస్పీ విజయం సాధిస్తోందని, ప్రగతి భవన్‌పై నీలిజెండా ఎగురవేస్తామని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్ పాల్గొన్నారు.

# విజయభేరి సభకు పోలింగ్‌బూత్‌ల నుంచి తరలిరావాలి

12, 13, 14 తేదీల్లో పార్లమెంట్ పరిధిలో సమావేశాలు

నేడు పార్లమెంట్ అబ్జర్వర్లు, వైస్‌ప్రెసిడెంట్ల సమావేశం

డిసిసి అధ్యక్షులతో జూమ్ మీటింగ్‌లో రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** తుక్కుగూడ రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో ఈనెల 17న నిర్వ హించే విజయభేరి బహిరంగసభకు రాష్ట్రం లోని 119 నియోజకవర్గాలలోని 35వేల బూత్ సభకు ప్రజలు తరలి వచ్చేలా ప్రోత్సహించాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం రాత్రి డిసిసి అధ్యక్షులతో ఎపిసిసి ఇన్‌చార్జి మాణిక్‌రావు ఏర్పాటు చేసిన సమావేశంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ బహిరంగసభ జరుగుతుంది. ఆరోజు సోనియాగాంధీ ఐదు గ్యారెంటీలు విడుదల చేస్తారు అని ఆయన తెలిపారు. ఇంటింటికి తిరిగి ఐదు గ్యారెంటీల పోస్టర్లు 18 నుంచి అతికించాలి, కార్యర్తలతో కలిసి భోజనం చేయాలని ఆయన కోరారు. ప్రెస్‌మీట్‌లో ఐదు గ్యారెంటీలను వివరించాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరు అందరితో సమన్వయం చేసుకొని సభను సోమవారం తెలంగాణలోని మండలాల్లో మండల కాంగ్రెస్ సమావేశాలు నిర్వహించాలని కోరారు. అదేవిధంగా నేడు పార్లమెంటు పరిశీలకులు వైఎస్‌ప్రెసిడెంట్లు సమావేశం కూడా నిర్వహిస్తాం. 12నుంచి 14 వరకు పార్లమెంటు పరిధిలో మూడు రోజులు సమీక్షా సమావేశాలు జరుపాలని ఆదేశించారు. 17 సాయంత్రం ఐదు గంటలకు విజయవంతంచేయాలని కోరారు. ఏఐసిసి ఇంచార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే మాట్లాడుతూ తిరగబడుదాం తరిమికొడుదాం నినాదంతో బిజెపి బిఆర్ఎస్ చార్జ్‌షీట్‌ను గ్రామగ్రామనికి చేర్చాలని కోరారు.

సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చి సోనియమ్మకు గౌరవం కలిగించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ప్రతి బూత్‌నుంచి ప్రాతినిధ్యం వుండాలని కోరారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సభను జరుపాలి. విజయభేరి సభకు జాతీయ స్థాయి నాయకులు వస్తున్నారు. ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీ మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయం సంస్కృతి అద్దంపట్టేలా సభను జరుపాలని ఇది రాజకీయ కార్యక్రమంగా వుండకూడదని వివరించారు. ఈసభ కాంగ్రెస్ సభ కాదు ప్రజల సభ అని ఆయన అన్నారు. జూమ్ మీటింగ్‌లో టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ నిర్వహించారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో స్వరాష్ట్ర స్వప్నం సాకారం

● మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్



టియుడబ్ల్యుజె జిల్లా మహాసభలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వ హించాలని సిఎం కెసిఆర్ నిర్ణయించారని.. అధికారికంగా నిర్వహించడం అందరికి గర్వ కారణమని మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రమైన సిద్దిపేట హౌసింగ్ బోర్డు సర్కిల్‌లో అదివారం వారు చాకలి ఐలమ్మ వర్ధతి సందర్భంగా అమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్పూర్తిని పునికి పుచ్చుకొని తెలంగాణ స్వరాష్ట్రం స్వప్నాన్ని సాకారం చేసుకున్నామన్నారు. సిద్దిపేటలో అన్ని సౌకర్యాలతో మోడరన్ దోబీ ఘాట్ రజకుల సౌకర్యార్థం నిర్మించడం జరిగిందన్నారు. ఎంబీసీ కార్పోరేషన్ ద్వారా రజకులకు పెద్ద యెత్తున్న రుణాలు, స్వయం ఉపాధి యూనిట్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ,ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**జర్నలిస్టులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం**

నాడు తెలంగాణ ఉద్యమంలో నేడు తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అర్థిక, అరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని విపంచి అడిటోరియంలో అదివారం నిర్వహించిన టియుడబ్ల్యుజె (ఐజెయూ) జిల్లా మహాసభలో అయన పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా 1996లో అప్పటి రవాణాశాఖ మంత్రిగా ఉన్న ప్రస్తుత సిఎం కెసిఆర్ గ్రామీణ విలేకరులకు బస్సు పాస్‌లు అందించారని గుర్తు చేశారు. జిల్లాలో 649 మందికి అక్రిడేషన్ కార్డులు ఇచ్చామన్నారు. దుబ్బాక, సిద్దిపేట, హుస్నాబాద్ ప్రెస్‌క్లబ్‌లకు రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర చాల కీలకమన్నారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు అన్ని మండలాలలో, పట్టణాలలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ ఇళ్ల పంపిణీ చేశామన్నారు. జర్నలిస్టుల ఫెడరేషన్ ఫండ్ ఏర్పాటు చేసి అదుకోవడం జరుగుతుందన్నారు.

### తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ

**ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లులక్ష్మి**

**హైదరాబాద్ (చిక్కడపల్లి), :** భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ అని ఐద్వార రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లులక్ష్మి అన్నారు. ఆదివారం చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి కార్యక్రమం బాగ్‌లింగంపల్లి వీరనారి ఐలమ్మ భవనం, ఐద్వా రాష్ట్ర కార్యాలయంలో ఆమె చిత్రపటానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లులక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కెఎన్.ఆశాలత పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లులక్ష్మి మాట్లాడుతూ కుల, మత ప్రాంతాయ విభేదాలకు అతీతంగా సాగినది తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అన్నారు. పేదలకు 10లక్షల ఎకరాలు పంచిన ఘనత తెలంగాణ సాయుధ పోరాటానికి దక్కిందని కొనియాడారన్నారు. ఐలమ్మ స్పూర్తిని తీసుకుని యువతి, యువకులు తన హక్కుల కోసం ముందుకు సాగాలన్నారు. ఐలమ్మ ధైర్యం తెగువ మహిళలోకానికి స్పూర్తినిచ్చిన వీర వనిత అని అన్నారు. తెలంగాణ పోరాటానికి బిజెపి, ఆర్ఎస్ఎస్ మతం రంగు పులిమి ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. పోరాటం వల్ల 10 లక్షలు పంచిన ఘనత ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బత్తుల హైమావతి, సహాయ కార్యదర్శి శశికళ, వి.సుధారాణి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు మస్తాన్ బి.వరలక్ష్మి, ఐద్వా నాయకులు కవిత తదితరులు పాల్గొన్నారు.

# సహజ సంపద, వనరుల్ని లూటీ చేస్తోన్న బిజెపి

సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ సహజ సంపద, వనరులను లూటీ చేయాలనే బీజేపీ ప్రయత్నం చేస్తోందని సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రాజకీయ అండదండలే మణిపూర్ జాతుల మధ్య ఘర్షణలకు ప్రధాన కారణమన్నారు. మణిపూర్ తల్లులతో దేశం మొత్తం ఉన్నదని ప్రధాని మోడీ పార్లమెంటులో ప్రగల్భాలు పలికారని, కానీ ఇప్పటి వరకు రాష్ట్రంలో ప్రధాని మోడీ పర్యటించలేదని విమర్శించారు. బీజేపీ కుటిల, సంకుచిత రాజకీయాలకు మణిపూర్ ప్రజలు మూల్యం చెల్లిస్తున్నారని.. అక్కడ హింసకు ముగింపు ఎప్పుడో తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. విశాలాంధ్ర సుప్రసిద్ధ జర్నలిస్టు సి రాఘవాచారి జయంతిని రాఘవాచారి ట్రస్ట్, నీలం రాజశేఖర్‌రెడ్డి పరిశోధనా కేంద్రం, సీఆర్ ఫౌండేషన్ అధ్వర్యంలో జయంతి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ అధ్యక్షులు కె శ్రీనివాస్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఐడీపీడీ ఉపాధ్యక్షులు డాక్టర్ రజనీ ప్రసంగించారు. మణిపూర్‌లో రెండుసార్లు పర్యటించిన సీపీఐ పార్లమెంటరీ పార్టీ నాయకులు బినోయ్ విశ్వం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మణిపూర్‌లో జాతి హింస ప్రారంభమైన తరువాత అనేక దేశాల్లో పర్యటించారు కానీ మణిపూర్ మాత్రం వెళ్లలేదన్నారు. మణిపూర్‌లో జరుగుతున్నది కేవలం ఆర్థిక, సాంస్కృతిక, జాతుల సంఘర్షణ మాత్రమే కాదని.. వాటి వెనుక కార్పొరేట్ ధన దాహం ఉందని బినోయ్ విశ్వం విమర్శించారు. ఆదివాసీ ప్రాంతాలైన మణిపూర్ కొండల్లో ఉన్న అపారమైన ఖనిజ సంపదపై అదానీ కన్నుపడిందన్నారు.

## కల్మల్‌చెర్వులో ట్రాక్టర్ బోల్తా: ఇద్దరు మహిళలు మృతి

మరో ఇద్దరి పరిస్థితి విషమం

**గరిడేపల్లి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** గరిడేపల్లి మండలంలోని కల్మల్‌చెర్వు గ్రామశివారులో ఆదివారం రాత్రి ట్రాక్టర్ పల్టీ కొట్టటంతో ఇద్దరు మహిళలు మృతి చెందారు. ప్రమాదం జరిగిన సమయంలో ట్రాక్టర్‌లో 15మంది ప్రయాణిస్తున్నారు. వీరిలో మరో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు.ప్రమాదంలో కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన బిల్ల మనీషా(24), ఆంధ్రప్రదేశ్‌లోని గుడివాడకు చెందిన గొలి చం ద్రమ్మ(50) అనే ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు.వివరాల్లోకి వెళితే కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు బోనాల పండుగ నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ముత్యాలమ్మకు పూజలు నిర్వహించి వన వాసం కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన బిల్ల సైదులు కుటుంబం గ్రామశివారులో ఉన్న తమ పొలంవద్దకు వెళ్లి పండుగ జరుపుకుని గ్రామానికి బయలుదేరారు. గ్రామశివారులోని చెరువుకట్ట సమీపంలోకి రాగానే ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పక్కనే ఉన్న పొలాల్లోకి పల్టీ కొట్టింది. ట్రాక్టర్ పడిపో యిన సమయంలో వర్షం వస్తుంది. ప్రమాదంలో ఇద్దరు చనిపోగా, వీసాల ఫాతిమా, లింగాల మల్లేశ్వరి అనే ఇద్దరు మహిళలకు తీవ్రగాయాలయ్యాయి. వీరిలో ఫాతిమా పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో ఆసుపత్రికి తరలించారు. ఘటన జరిగిన విషయాన్ని ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న వారు గ్రామస్తులకు సమాచారం అందించడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి విష యం తెలియగనే గ్రామస్తులు, పోలీసులు చేరుకుని క్షతగా త్రులకు సహాయ సహకారాలు అందించారు. జరిగిన సంఘటనపై కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టానికి హుజుర్‌నగర్ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు.

## మద్దతు ధరకు మించిన పెసర

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణలో పెసర పంట పంటకు మంచి ధర పలుకుతోంది. ఈ సీజనులో తొలిసారిగా గరిష్ట ధర 9,169 రూపాయలుగా నమోదైంది. పెసర మద్దతు ధర 8,558 రూపాయలు ఉండగా, వారం రోజులుగా దీనికి మించి కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా రాష్ట్రంలోని తిరుమలగిరి వ్యయసాయ మార్కెట్ యార్డులో చరిత్రలో అందనంత అత్యధిక ధర పలికింది. 172 బస్తాల్లో 92 క్వింటాళ్ల పెసర్లు రాగా జనగామజిల్లా కొడకండ్ల మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన రైతు యాదగిరి తెచ్చిన రెండు క్వింటాళ్లకు గరిష్టంగా 9,169 రూపాయలు ధర పలికింది. కనిష్టంగా 7,969 రూపాయలు ధర నమోదైనట్లు తిరుమలగిరి వ్యవసయా మార్కెట్ అధికారులు తెలిపారు.

## నిమ్స్‌లో చిన్నారులకు ఉచిత గుండె ఆపరేషన్లు

24నుంచి 30వరకు వరకు ప్రత్యేక శిబిరం

వారం రోజులపాటు నిర్వహించనున్న బ్రిటన్ వైద్యబృందం

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చిన్నారులకు ఉచితంగా వారం రోజులపాటు గుండె ఆపరేషన్లు చేయనున్నట్లు ఆస్పత్రి డైరెక్టర్ నగరి బీరప్ప తెలిపారు. అప్పుడే పుట్టిన చిన్నారుల నుంచి, ఐదేళ్ల లోపు చిన్నారులకు గుండెలో రంధ్రం, ఇతర గుండె సంబంధిత వ్యాధులు ఉంటే ఇక్కడ చికిత్స అందిస్తారని పేర్కొన్నారు. ఈనెల 24నుంచి 30వరకు ఛార్లీస్ హార్ట్ హీరోస్ పేరుతో నిర్వహిస్తున్న ఈక్యాంప్‌లో బ్రిటన్ డాక్టర్ రమణ దున్నపునేని ఆధ్వర్యంలోని పదిమంది వైద్యబృందంతో పాటు నిమ్స్ కార్డియో థొరాసిక్ విభాగాధిపతి అమరేశ్వరరావు బృందం, నీలోఫర్ ఆసుపత్రి వైద్యులు కూడా ఇందులో పాలుపంచుకోనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకోసం 040-23489025 నంబర్లకు ఉదయం 9నుంచి మధ్యాహ్నం 2గంటలలోపు సంప్రదించాలని పేర్కొన్నారు.

## తిరుమల పవిత్రతను కాపాడాలి

కొండపై రాజకీయాలను నిరోధించాలి

టిటిడికి ఎంపి జోగినపల్లి విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీవెంకటేశ్వర స్వామి కొలువైన తిరుమల కొండను రాజకీయాలకు వాడుకోవడం బాధాకరమని రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కొండపై రాజకీయ విమర్శలు సరికాదన్నారు. ఆదివారం ఆయన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి తిరుమలలో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఎంపీ సంతోష్ కుమార్ మాట్లాడుతూ తిరుమల పవిత్రమైన పుణ్యక్షేత్రమని.. కొందరు వ్యక్తులు కొండపై రాజకీయ కార్యకలాపాలు నిర్వహించడం, రాజకీయ వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. తిరుమల కొండ పవిత్రతను కాపాడాలని కోరారు. రాజకీయాలు చేసే వారిని నిరోధించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కొండపై రాజకీయాలు చేయకుండా కఠిన నిబంధనలు రూపొందించాలని ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టీడీడీ ఈవో ధర్మారెడ్డిని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

మరో ఇద్దరికి గాయాలు

**చేవెళ్ల, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** అతివేగంగా అజాగ్రత్తగా కారు నడుపడంతో కార్ స్పీడ్ కంట్రోల్ కాకపోవడంతో చెట్టుకు డీ కోట్టిన ప్రమాదంలో ఇరువురు మృతి చేందిగా మరో ఇరువురికి తీవ్రగాయాలైన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. చేవెళ్ల ఎస్ఐ వీరబ్రహ్మం తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డికి చెందిన నలుగురు విద్యార్థులు ఆర్య, అఖిల్, ప్రదీప్, సోనిలు కలిసి ఎపి23ఎడి3954 కార్‌లో వికారాబాద్‌లోని అనంతగిరి



చెట్టుకు ఢీ కొట్టి నుజ్జునుజ్జయిన కారు

హిల్స్‌కి శనివారం వెళ్లి రాత్రి అక్కడే ఉండి ఆదివారం ఉదయం 6.30 గంటలకు తిరిగి అనంతగిరి హిల్స్‌నుండి సంగారెడ్డికి వెళ్తుంగా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామ స్టేజి సమీపంలో ప్రమాదం జరిగింది. కారును అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతుండటంతో కార్ స్పీడ్‌గా ఉండటంతో కంట్రోల్ కాకపోవడంతో అలూరు స్టేజి సమీపంలోని మర్రి చెట్టుకు డీ కోట్టింది. కారు వెనుకబాగం స్పీడ్‌గా చెట్టుకు డీ కోట్టడంతో వెనుక సీట్‌లో కుర్చున్న ప్రదీప్, సోని అక్కడికక్కడే మృతి చేందారు. కారును నడిపిన ఆర్య, పక్కన కుర్చున అఖిల్‌కు తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం అసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వీరబ్రహ్మం తెలిపారు.

# మార్క్‌ఫెడ్‌లోనే ఎరువులు నిల్వ.. కృత్రిమ కొరతకు యత్నం

కేంద్రం ప్రతి ఎకరానికి రూ.15వేలు సబ్సిడీ ఇస్తోంది

బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లు ఇంద్రసేనారెడ్డి





ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లు ఇంద్రసేనారెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** మార్క్‌ఫెడ్‌లోనే ఎరువులు ఉంచుతూ కావాలని రైతులకు అందకుండా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లు ఇంద్రసేనారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అబ్ కీ బార్, కిసాన్ సర్కార్ నినాదంతో రాష్ట్రాలన్ని తిరుగుతూ ప్రచారం చేసుకుంటున్న తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్, రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అటు దేశంలోని రైతులందరిని మోసం చేసే ధోరణితో వెళ్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని రైతులందరికి మేలు జరిగేలా ఎరువులపై సబ్సిడీ ఇస్తుంటే తెలంగాణలో ఆ సబ్సిడీ అందకుండా చేస్తున్న దుష్ట ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎరువుల కొరత తీవ్రంగా వేదిస్తుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎరువుల కోసం రైతులు క్యూలో నిలబడి, చెప్పులు పాస్ పుస్తకాలు పెట్టి గంటలకొద్ది వేచి చూసి క్యూలైన్లలోనే సొమ్ము సిల్లిపడి పోయారు. కొంతమంది ప్రాణాలు కోల్పోయిన ఉదంతాలు ఉన్నాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం బీజ్ సే బజార్ తక్ నినాదంతో ముందుకు వెళ్తుందన్నారు. రైతులకు విత్తనం నుంచి పంట అమ్ముకునేంత వరకు బాధ్యత తీసుకుంటుందన్నారు. విత్తనాలు, యాంత్రీకరణ, సబ్సిడీలు, భూసార పరీక్షలు, పంట నష్టపోతే ఇన్సురెన్సు, పంటకు మద్దతు ధరంతో పాటు వివిధ రకాల సౌకర్యాలు కల్పిస్తూ అందుకుంటుందన్నారు. కెసిఆర్ మాత్రం రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. దేశ వ్యాప్తంగా యూరియా సరఫరాలో అక్రమాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం వేపపూత యూరియాను నూటికి నూరు శాతం తప్పని సరి చేసిందన్నారు. దీంతో బ్లాకన మార్కెట్ అడ్డుకట్టపడిందన్నారు. ఈ కారణంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేరాల్సిన ఎరువులను అడ్డుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రామగుండంలో రూ.6300కోట్లకుపైగా వెచ్చించి పునరుద్ధరించిన రామంగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్ లిమిటెడ్‌తో దక్షిణ భారతదేశవ్యాప్తంగా ఎరువుల కొరత లేకుండా చేసిందన్నారు. అంతర్జాతీయంగా ఎరువుల ధరలు పెరిగినా ధరల భారం రైతులపై భారం పడకుండా సబ్సిడీ పెంచి అందుబాటులో ధరలో సకాలంలో ఎరువులను అందిస్తోందన్నారు.

స్వదేశీ ఎరువుల ఉత్పాదకతను పెంచడంలో వ్యవసాయ ఉత్పాదకతను పెరిగిన రైతులకు వ్యయభారం తగ్గించిందన్నారు. కేంద్రం పత్తి బస్తాలపై సబ్సిడీ వివరాలను ముద్రించి ఎరువులను సబ్సిడీకి సరఫరాచేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఎకరానికి రూ.15వేల రూపాయల సబ్సిడీ ఇస్తుందన్నారు. 50లక్షల మంది రైతులకు 24లక్షల టన్నుల ఎరువులు ఉచితంగా ఇస్తామని, నమ్మబలికి దగా చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. బిఆర్ఎస్, బిజెపి ఒక్కటేనంటూ తప్పుడు ప్రచారం చేస్తున్న వారు గతంలో బిఆర్ఎస్‌తో పొత్తుపెట్టుకున్నవారే అన్నారు. ఏనాడు బిఆర్ఎస్‌తో కలవని పార్టీ బిజెపి పార్టీ అన్నారు.

## నేటితో ఐసెట్ కౌన్సెలింగ్ దరఖాస్తుకు తుదిగడువు

### రేపటి వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్.. 13 వరకు వెబ్ఆప్షన్లు.. 17న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో చేరడానికి నిర్వహించే ఐసెట్-2023 కౌన్సెలింగ్‌కు సంబంధించి దరఖాస్తు చేసుకోవడానికి నేటి(సోమవారం)తో గడువు ముగియనుంది. శనివారం సాయంత్రం వరకు 26,742 మంది దరఖాస్తు చేసుకున్నారు. కౌన్సెలింగ్‌కు సంబంధించి ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవడం గత బుధవారం నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. నేటి వరకు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ప్రారంభించిన అధికారులు ఈ నెల 12 వరకు చేపట్టనున్నారు. వెబ్ ఆప్షన్లకు ఈ నెల 13 వరకు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి సెప్టెంబర్ 17న సీట్ల కేటాయింపు చేయనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 1360 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఎంబీఏ కాలేజీలు 27 ఉండగా వాటిలో 1735 సీట్లు ఉన్నాయి. ఇక ప్రైవేటు కాలేజీలు 218 ఉండగా వాటిలో కన్వీనర్ కోటా సీట్లు 21,108 సీట్లు ఉన్నాయి. మొత్తంగా 245 కాలేజీల్లో 22,843 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్నాయి. ఇక ఎంసీఏ కాలేజీలకు సంబంధించి 16 ప్రభుత్వ ఎంసీఏ కాలేజీల్లో 990 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక 31 ప్రైవేటు ఎంసీఏ కాలేజీల్లో 2052 సీట్లు కన్వీనక్ కోటాలో అందుబాటులో ఉన్నాయి. మొత్తంగా 47 ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో 3042 ఎంసీఏ సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్నాయని అధికారులు ప్రకటించారు.

## 12, 13 తేదీల్లో భారీ వర్ష సూచన

### పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నెల 12, 13 తేదీల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు పడతాయని తెలిపింది. ఈ నెల 12న ప్రధానంగా ఖమ్మం, నల్లగొండ, కరీంనగర్, సూర్యాపేట్, మహబూబాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ జిల్లాలకు, 13వ తేదీన మంచిర్యాల, ఆసిఫాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని వాతావరణ కేంద్రం వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. కాగా రాష్ట్రంలో ఆదివారం వివిధ ప్రాంతాల్లో చెదురు మదురు జల్లుల నుండి ఒక మోస్తరు వర్షం కురిసింది. ప్రధానంగా వనపర్తి, నాగర్‌కర్నూలు, నారాయణ్‌పేట్ తదితర జిల్లాల్లో ఒక మోస్తరు వర్షం పడింది. గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో నమోదైన వర్షపాతం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. వనపర్తి జిల్లాలో 33.9 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డయింది. అలాగే నాగర్‌కర్నూల్ జిల్లాలో 25.7 మిల్లీ మీటర్లు, మహబూబ్‌నగర్‌లో 17.2 మిల్లీ మీటర్లు, నారాయణ్‌పేట్‌లో 19.1 మిల్లీ మీటర్ల మేర వర్షపాతం నమోదైంది.

## 'జాతీయ సమైక్యతా దినం'గా '17'

### పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడే నిర్వహించాలి : మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** సెప్టెంబరు 17వ తేదిన జరిగే జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని బిఆర్ఎస్ శ్రేణులకు పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కె.తారకరామారావు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం భారత సమాఖ్యలో విలీనమైన 17వ తేదీన జాతీయ సమైక్యత దినోత్సవంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు జరుపుకుంటున్నారన్న కెటిఆర్, ఆ రోజు ఘనగా ఎక్కడికి అక్కడ సంబరంగా నిర్వహించుకోవాలని పార్టీ శ్రేణుకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా నగరంలో ఈ వేడుకలలో పాల్గొంటారని, దీంతో పాటు ప్రభుత్వమే పెద్ద ఎత్తున ప్రతి జిల్లా కేంద్రాలలో నిర్వహించే సంబరాలకు మంత్రులు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేస్తారని తెలిపారు. దీంతో పాటు భారత్ రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడే జాతీయ సమైక్యతా దినోత్సవాల్లో పాల్గొనాలని మంత్రి కెటిఆర్ కోరారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గత పది సంవత్సరాలలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను జోడెద్దులుగా తీసుకు వెళుతూ దేశానికే ఆదర్శంగా నిలిచేలా వినూత్నమైన కారన్యరకమాలతో అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందన్నారు. అయితే తెలంగాణ అభివీద్ధి పట్ల ఓర్వలేని రాజకీయ పార్టీలు ప్రతి అంశాన్ని రాజకీయం చేసే దుర్బుద్ధితో వ్యవహరిస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రజలు సంబరంగా జరుపుకునే జాతీయ సమైక్యత దినోత్సవంపై కొన్ని పార్టీలు రాజకీయాలు చేసే కుట్రలు చేస్తున్నాయన్నారు. ప్రతి అంశానికి మతానికి జోడించి సమాజంలో చిచ్చుపెట్టే విచ్చిన్నకర శక్తుల కుట్రలను ప్రజలు గమనించి జాగ్రత్తగా ఉండాలన్నారు.

1948 సెప్టెంబరు 17 సువిశాల భారతదేశంలో తెలంగాణ అంతర్భాగంగా మారిన రోజుని, రాచరిక పరిపాలన నుంచి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిన రోజన్నారు. రాజరిక వ్యక్తం నుంచి ప్రజాస్వామిక స్వేచ్ఛవైపు పరివర్తన చెందడానికి యావత్ తెలంగాణ సమాజం అద్భుతంగా కృషి చేసిన మహోజ్వల సందర్భంగా అందరికి గుర్తుంటుందన్నారు. జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచే సెప్టెంబరు 17 సందర్భాన్ని సైతం వక్రీకరించి, తమ సంకుచిత స్వార్థ రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవాలనే ఎత్తుగడలకు విచ్చినకర శక్తులు, పాల్పడతున్నాయన్నారు.

ఆనాటి చరిత్రలో, పరిణామాలతో సంబంధమే లేని ఆవకాశవాదులు, చిల్ల రాజకీయాలతో ఉజ్వలమైన తెలంగాణ చరిత్రను వక్రీకరించి మలినం చేసేందుకు ప్రయత్నం చేస్తూనే ఉన్నాయన్నారు. మంత్రి కెటిఆర్, అంత్యత మేధో సంపత్తితో, క్రియాశీలతతో చురుకుగా స్పందించే తెలంగాణ సమాజం అదే చైతన్యాన్ని ప్రదర్శించి, తెలంగాణ జీవనాడిని కలుషితం చేయాలని చూస్తున్న విచ్చన్నకర శక్తుల కుటిల యత్నాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు.

## సిసిఎస్‌కు చిక్కిన ఆటోల దొంగలు

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** రోడ్డు పక్కన నిలిపి వుంచే ఆటోలను డూప్లీకేట్ తాళాలతో దొంగిలిస్తున్న ఓ దొంగల ముఠాను సిసిఎస్ ఆటోమొబైల్ విభా గం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి తొమ్మిది లక్షల రూపాయల విలువచేసే మూడు ఆటోలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరా లను సిసిఎస్ డిసిపి స్నేహా మెహ్రా ఆదివారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని గోల్కొండ ప్రాంతంలోని రిసాలాబజార్‌కు చెందిన షేక్ రహమత్, అదే ప్రాంతంలో ని రేషంబాగ్‌కు చెందిన మహమ్మద్ అమన్, టోలిచౌకిలోని హకీంపేట్‌కు చెందిన మహమ్మద్ ఆసిఫ్, రేతిబౌలికి చెందిన మహమ్మద్ దస్తగిరి, మల్లేపల్లిలోని మురాద్‌నగర్ కు చెందిన మహమ్మద్ ఉసా ముద్దీన్‌లు ఒక ముఠాగా ఏర్పడి ఆటోలను దొంగిలించసాగారు. నగర శివార్లలోని పటాన్‌చెరులో రెండు, సంగా రెడ్డిలో ఒక ఆటోను ఈ ముఠా దొంగిలించింది. ఇంతకు ముందు ఇదే ముఠా చైతన్యపూరి ప్రాంతంలో మూడు లక్షల రూపాయల విలువచేసే సెంట్రింగ్ బాక్స్‌లను దొంగిలించింది. కాగా ఈ ముఠా పటాన్‌చెరు, సంగారెడ్డిలలో దొంగిలించిన మూడు ఆటోలను సికింద్రాబాద్ ప్రాంతంలో విక్రయించేందుకు యత్నించగా దీనిపై సమాచారం అందుకున్న ఉత్తర మండల సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ నర్సింలు నేతృత్వంలోని పోలీసు బృందం పట్టుకుంది. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి మూడు ఆటోలను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను, మూడు ఆటోలను తదుపరి విచారణ నిమిత్తం పటాన్‌చెరు పోలీసులకు అప్పగించారు.

## ప్రజాకవి కాళోజీ తనయుడు రవికుమార్ కన్నుమూత

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి సంతాపం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 10:** ప్రజాకవి కాళోజీ నారాయణరావు తనయుడు రవికుమార్ ఆకస్మికంగా మరణించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి ఇంటికి వెళ్లి రవికుమార్ పార్థివదేహానికి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు. రవికుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ప్రజాకవి కాళోజీ నారాయణరావు కుమారుడు రవికుమార్ కన్నుమూశారని తెలిసి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. శనివారం కాళోజీ జయంతిని,తెలంగాణ దినోత్సవాన్ని జరుపుకున్న విషయం మరిచిపోకముందే ఇలా జరగడం బాధకరమని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు.




## అవినీతి మరకలేని..!

### ట్వీట్లతో వెంకటేశ్‌ప్రసాద్ సంచలనం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** టీమిండియా మాజీ పేసర్ వెంకటేష్‌ప్రసాద్ సంచలన వ్యాఖ్యలతో తరచూ వార్తల్లోకి వస్తున్నాడు. కెఎల్ రాహుల్, ఫామ్, ఫిట్‌నెస్‌పై విమర్శలు ట్వీట్‌చేసిన వెంకటేశ్ మరోసారి తన ట్వీట్లకు పదునుపెట్టాడు. ఆసియాకప్‌లోని భారత్ పాక్ సూపర్‌ఫోర్ మ్యాచ్‌కు రిజర్వుడే నిర్ణయం ట్వీట్లే అని తెలుస్తోంది. తొలుత పోస్టు చేసిన ట్వీట్‌ను తొలగించిన వెంకటేశ్‌ప్రసాద్ తర్వాత మరికొంత అదనపు సమాచారం జోడించి మరీ మరో ట్వీట్ చేయడం గమనార్హం. ఇంతకీ ఆ ట్వీట్‌లో ఏముందని నెటిజన్లు ఆసక్తి చూపిస్తున్నారు. అవినీతి మరకలేని సంస్థ ఔన్నత్యాన్ని, కృషిని, పరపతిని నాశనం చేయడానికి ఒక్క అవినీతి, అహంకారపూరితమైన వ్యక్తిఉంటే చాలు. వ్యవస్థ ప్రతిష్టను పాడుచేస్తుందని ట్వీట్‌చేసాడు. ఇదికేవలం సూక్ష్మస్థాయిలోనే కాకుండా మరింత కిందికిచేరుతుందని రాజకీయాలు, క్రీడలు,జర్నలిజం, కార్పొరేట్‌లో ఇదే వాస్తవ పరిస్థితి అని ప్రసాద్ ట్వీట్‌చేసాడు. అయితే తొలిట్వీట్‌లో వివిధ రంగాలపేర్లను ఉటంకించలేదు. రెండో ట్వీట్‌లో కనిపించాయి. అయితే ట్వీట్‌చేసిన కొద్దిసేపటికే వాటిని డిలిట్‌చేసి అందుకు వివరణ పోస్టుచేసాడు. గతంలో తాను బిసిసిఐ టికెట్ల వ్యవహారంపై ట్వీట్లుచేయడంతో ఇపుడు నెటిజన్లు అయోమయానికి గురయ్యారని ప్రసాద్ స్పష్టంచేసాడు. అందువల్లనే ఆ ట్వీట్‌ను తొలగించానని చెప్పాడు. తాను ఎవ్వరినీ ఉద్దేశించి ఈ ట్వీట్లు పోస్టుచేయలేదని వాదించాడు.

## యుఎస్ ఓపెన్ విజేతగా కోకోగాఫ్



**న్యూయార్క్, సెప్టెంబరు 10:** అమెరికా యువ టెన్నిస్ స్టార్ కోకోగాఫ్ యుఎస్ ఓపెన్ 2023 విజేతగా నిలిచింది. ఫైనల్‌లో బెలారస్ ప్లేయర్ సబలెంకపై 2-6,. 6-3, 6-2 తేడాతో విజయం సాధించిన కోకోగాఫ్ తొలి గ్రాండ్‌స్లామ్‌ను తన ఖాతాలో వేసుకుంది. సుమారు రెండు గంటల ఆరునిమిషాలపాటుసాగిన హోరాహోరీపోరులో సబలెంకపై తొలిసెట్‌ను కోల్పోయినప్పటికీ పుంజుకుని మరీ కోకోగాఫ్ విజేతగా నిలవడం విశేషం. గత జులైలో వింబుల్డన్ తొలి రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టిన గాఫ్ ఇపుడు విజేతగా నిలవడం అసాధారణ విషయమే.

వాషింగ్టన్, సిన్సినాటి టైటిళ్లను గెలవడంతో విశ్వాసం మరింతపెరిగిందని గాఫ్ తెలిపింది. యుఎస్ ఓపెన్ విజేతగా నిలిచిన తర్వాత భావోద్వేగానికి లోనయిన కోకోగాఫ్ మాట్లాడుతూ ఇలాంటి అనుభవం మాటల్లో వర్ణించలేను. ఇప్పుడంతా షాకింగ్‌గా ఉంది. గత ఏడాదిఫ్రెంచ్‌తోపాటు వింబుల్డెన్ ఓడిపోవడంతో తట్టుకోలేకపోయానన్నది. ఛాంపియన్‌గా నిలవడంతో వాటన్నింటినీ మరిచిపోయేలాచేసింది. నా సత్తాపై నమ్మకంలేనివారందరికీ ధన్యవాదాలు చెపుతున్నా. తన గెలుపులో తన తండ్రి ప్రోద్బలం ఎంతో ఉందని కోకోగాఫ్ చెప్పింది. అమెరికా తరపున యుఎస్ ఓపెన్‌ను గెలిచిన మూడో టీనేజర్‌గా గాఫ్ నిలిచింది అంతకుముందు ఆస్టిన్, సెరెనా విలియమ్స్ ఈ ఘనతను సాధించారు.

## బడ్జెట్‌లో గీత కార్మికులకు కేటాయించిన నిధులను తక్షణమే విడుదల చేయాలి

### కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** 2023-24 బడ్జెట్‌లో గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబరు 22న ఇందిరాపార్కు వద్ద నిర్వహించతలపెట్టిన మహాధర్నాకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గోప రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, టిపిఎస్‌కె అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, కెజికెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వవి.వెంకట నర్సయ్య, కార్యదర్శి బూడిద గోపి, గ్రేటర్ కన్వీనర్ ఎం.కృష్ణస్వామి, సీనియర్ నేతలు అబ్బగాని బిక్షం, పొన్నం రాజయ్య, సిహెచ్.రమేశ్ తదితరులు పాల్గొన్నారు. వృత్తిలో ప్రమాదనివారణ చర్యలు చేపట్టి సేఫ్టీ మోకులు ఇవ్వాలనని, కల్లుగీత కార్మికులందరికి వృత్తికి ఉపయోగపడే ద్విచక్రవాహనాలు ఇవ్వాలని, బీసీ కులవృత్తిదారులకు ఇచ్చిన జీవో 5 ప్రకారం కల్లుగీత వృత్తి చేస్తున్న వారందరికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సహకారం అందించాలని, ఎక్స్‌గ్రేషియా యధావిధిగా కొనసాగిస్తూనే సిఎం కెసిఆర్ ఇటీవల ప్రకటించిన గీతన్న బీమా అమలు చేయాలని, ప్రతి సొసైటీకి 5ఎకరాల భూమి ఇవ్వాలని ఉన్న 560జీవో అమలు చేయాలని లేదా కొనివ్వాలని, గత ప్రభుత్వం ఇచ్చిన 439 సొసైటీల భూములకు ఫెన్సింగ్ చేయించాలని, తాటి, ఈత ఖర్జూన తదితర కల్లునిచ్చే పొట్టి చెట్లు నాటాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ఏరియాలో సొసైటీలను పురుద్ధరించాలని, సంక్షేమ పథకాలను వర్తింపచేయాలని, తాటి, ఈత చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కొత్త చట్టం తీసుకురావాలని, వృత్తిలో ఎక్కడ ప్రమాదానికి గురై చనిపోయినా వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగుకు రూ.10లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, మెడికల్ బోర్డు విధానం తొలగించాలని, చనిపోయిన వారి పిల్లలకు ఉచిత విద్య, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించాలని, వృత్తి పెన్షన్ రూ.5వేలకు పెంచాలని, ఎలాంటి షరతులు విధించకూడదని, ప్రతి గ్రామంలో కమ్యునిటీ భవనం నిర్మించి ఇవ్వాలని, కల్లులోని పోషకాలను ఔషద గుణాలను ప్రభుత్వం ప్రచారం చేసి మార్కెట్ సౌకర్యం కల్పించాలని, గీత పారిశ్రామిక సహకార సంఘాలకు, కొత్తగా సొసైటీలు ఏర్పాటు చేసుకున్న గౌడ ఔత్సాహికులకు నీరా, బెల్లం తదితర ఉత్పత్తులు తయారు చేయడానికి రూ.10లక్షల చొప్పున ఇవ్వాలని, కల్లుగీత కార్పొరేషన్ వృత్తిలో చనిపోయిన వారి కుటుంబాలకు ఇస్తున్న తక్షణ సహాయం పెంచాలని, దహన సంస్కారాల కోసం రూ.50వేలు, గాయాలైన వారికి వైద్య ఖర్చుల కోసం రూ.25వేలు ఇవ్వాలని, నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ప్రతి జిల్లా కేంద్రంలో నెలకొల్పాలని, గౌడ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని, సొసైటీ ఎన్నికలకు రూ.5వేలు డిపాజిట్ చేయాలనే నిబంధన తొలగించాలని, మిగతా వృత్తిదారులకు ఉన్నట్లు కామన్ ఫీజు నిర్ణయించాలని డిమాండ్ చేశారు.

## కోహ్లీతో పెట్టుకోవద్దు.. చుక్కలు చూపిస్తాడు

### పాకిస్థాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** ఆసియాకప్ 2023లో భాగంగా భారత్ పాకిస్థాన్ సూపర్‌ఫోర్ మ్యాచ్‌సందర్భంగా పాక్ మాజీ పేసర్‌షోయబ్ అఖ్తర్ పాక్ క్రికెటర్లకు వార్నింగ్ ఇచ్చాడు. టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీతోమాత్రం పెట్టుకోవద్దని హెచ్చరించాడు. బౌలర్లు ఎక్కువగా విరాట్‌కోహ్లీతోమాట్లాడవద్దని ఆతడిని ఒత్తిడిలోకి నెట్టి ఆటపై ఫోకస్ కోల్పోయేలా చేయాలన్నాడు. అలా కాకుండా ఆతనితో వాగ్వాదానికి దిగితే చుక్కలుచూపిస్తాడని వార్నింగ్ ఇచ్చాడు. ఏ బౌలర్‌కూడా కోహ్లీతోమాట్లాడవద్దు. ఆతడు




రిథమ్ అందుకుంటే మాత్రం మిమ్మల్ని ఆడుకుంటాడు. ఒంటిచేత్తో మ్యాచ్‌ను గెలిపిస్తాడు అని అక్తర్ చెప్పాడు. షాహీన్ అఫ్రిది అసాధారణమైన బౌలరే అయినా ఆతని బౌలింగ్‌లో దూకుడు లేదన్నాడు. గంటకు 135 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్‌చేసినా 145 కిలోమీటర్ల వేగంతో వేసిన దూకుడుచూపించాలన్నాడు. ప్రత్యర్థి ఆటగాళ్లపట్ల దూకుడుగా ఉండాలన్నాడు. దానివల్ల విమర్శలు వచ్చినా పట్టించుకోవద్దన్నాడు. క్రీడల్లో వివాదాలు సహజమని అన్నాడు.

## భారత్-పాక్ సూపర్ ఫోర్ మ్యాచ్‌కు భారీవర్షం అంతరాయం

### నేడు 24.2 ఓవర్ల నుంచి మళ్లీ ప్రారంభం

**కొలంబో, సెప్టెంబరు 10:** భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించింది. ఆసియా కప్ 2023 సూపర్‌ఫోర్‌లోభాగంగా శ్రీలంకలోని కొలంబో వేదికగా మ్యాచ జరుగుతోంది. వర్షం కారణంగా మైదానం చిత్తడిగా మారడంతో మ్యాచ్‌ను సోమ వారానికి వాయిదా వేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. ఈ రోజు మ్యాచ్ ఆగిన 24.1 ఓవర్‌నుంచి సోమ వారం భారత్ ఇన్నింగ్స్ కొనసాగనుంది. ప్రస్తుతం భారత్ రెండు వికెట్లు కోల్పోయి 147 పరుగులు చేసింది. విరాట్‌కోహ్లీ 8, కెఎల్ రాహుల్ 17 క్రీజులో కొనసాగుతున్నారు. ఈమ్యాచ్‌లో తొలుత భారత్‌బ్యాటింగ్‌చేయగా 24.1 ఓవర్లలో ఉండగా వర్షం కురిసింది. ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతోప్లేయర్లు డ్రెస్సింగ్ రూమ్‌లలోకి వెళ్లిపోయారు. ఒదశలో వర్షం తగ్గడంతోమ్యాచ్‌ను రాత్రి తొమ్మిది గంటలకు ప్రారంభంచాలని అంపైర్లుచూసారు. అయితే మళ్లీవర్షం కురవడంతో ఇకమ్యాచ్‌నిర్వహించడం సాధ్యం కాదనిభావించి మరుసటిరోజుకు వాయిదావేసారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనర్లు రోహిత్‌శర్మ, శుభమన్‌గిల్



శుభారంభం అందిం చారు. చపోఆటపోటీగా ఇద్దరుఫోర్లు, సిక్సర్లతో చెలరగేడంతో 14 ఓవర్‌లోనే స్కోరుబోర్డు సెంచరీదాటింది. ఓపెనర్లు ఇద్దరూ అర్ధ సెంచరీలు చేసారు. రోహిత్‌శర్మ 56, శుభ్‌మన్‌గిల్ 58 పరుగు లు చేసి ఔట్ అయ్యారు. ప్రస్తుతం భారత్ స్కోరు 147/2గా ఉంది క్రీజులో విరాట్‌కోహ్లీ, కెఎల్ రాహుల్‌లు ఉన్నారు. సోమ వారం 24.2 ఓవర్‌నుంచి మ్యాచ్ ప్రారంభం అవుతుంది మొత్తం 50 ఓవర్ల మ్యాచ్‌ను నిర్వహిస్తారు.

## చంద్రబాబు అరెస్ట్ చేసిన విధానంపై మంద కృష్ణ మాదిగ ఖండన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 10:** టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సిఐడి అధికారులు అరెస్ట్ చేయడంపై ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపక అధ్యక్షుడు



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

మంద కృష్ణమాదిగ స్పందించారు. చంద్రబాబును అరెస్ట్ చేసిన విధానాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. 74 ఏళ్ల వయస్సున్న ఓ మాజీ ముఖ్య మంత్రితో పోలీసులు వ్యవహరించిన తీరు చూస్తే... వారు పాలకుల ఆదేశాల మేరకు అరెస్ట్ చేయడానికి వచ్చినట్లుగా స్పష్టమవుతోందని అన్నారు.

పైనుంచి వచ్చిన ఆదేశాలతో ఏదో హడావుడిగా అరెస్ట్ చేసినట్లు తెలుస్తోందని, ఆయన వయసును,హోదాను ఏమాత్రం పట్టించుకోలేదని పేర్కొన్నారు. చంద్రబాబు మాజీ ముఖ్యమంత్రి అని, ఆయన సిఎంగా ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలపై అరెస్ట్ చేసేటప్పుడు గవర్నర్‌కు చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇలాంటి ప్రాథమిక సూత్రాన్ని పోలీసులు ఉల్లంఘించారని పేర్కొ న్నారు. చంద్రబాబుపై నమోదు చేసిన కేసుల పూర్వాపరాల జోలికి మేం వెళ్లడం లేదని, తప్పు జరిగిందా లేదా అనేది తేల్చడానికి తాము సిద్ధంగా లేమన్నారు. కానీ అరెస్ట్ చేసిన విధానం తొందర పాటుతో అరెస్ట్ చేసినట్లుగా అర్థమవు తోంద న్నారు. సిఎం జగన్ చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరో చిన్నాన్న కుమారుడు వైఎస్ అవినాశ్‌రెడ్డి 8వ నిందితుడు అని, ఇక్కడ అవినీతి కేసులో చంద్రబాబు ప్రథమ ముద్దాయి అని ప్రచారం చేశారు కానీ, అరెస్ట్ తర్వాత రూపొందించిన ఎఫ్ఐఆర్‌లో 37వ నిందితుడిగా చూపించారన్నారు.

## త్రుటిలో ఆర్చరీ స్వర్ణం చేజార్చుకున్న ప్రథమేష్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** ఆర్చరీ ప్రపంచకప్‌లో భారత విలుకాడుప్రథమేష్ జాకర్‌కు తృటిలో స్వర్ణ పతకం చేజారింది. మెక్సికోలోని హెర్మోసిలో జరిగిన ఈపోటులు ఆర్చరీ వరల్డ్‌కప్ రెండోదశలో గోల్డ్‌మెడల్ సాధించిన ప్రథమేష్ ఈపోటీల్లోకూడా అదే జోరు సాగించాడు. అయితే టైటిల్ క్లాష్‌లో అదృష్టంచేజారింది. దీనితోప్రథమేష్ సిల్వర్ మెడల్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈమ్యాచ్‌లోప్రథమేష్ 148-148 పాయింట్లతోప్రత్యర్థితో సమవుజ్జీగా నిలిచాడు. కానీ దానిష్ ప్లేయర్‌మథియాస్ పుల్లర్టాన్‌కు అదృష్టం వరించింది. ఆతడు వేఆసిన బాణం ఎక్స్ గుర్తుకు దగ్గరగా ఉంది. ఇద్దరికీ సమానమైన పాయింట్లు ఉన్నాకూడా ప్రథమేష్ బాణం ఎక్స్‌గుర్తుకు కొంచెం ఎక్కువ దూరం ఉంది. దీనితో మథియాస్‌ను విజేతగా నిర్ణయించారు. ఆతడు గోల్డ్ సాధిస్తేప్రథమేష్ సిల్వర్‌మెడల్ సాధించాడు. టోర్నీలో మంచి ఫామ్‌చూపించిన ప్రథమేష్ స్థానిక ఫేవరేట్ మిగుల్ బెకెరాను క్వార్టర్స్‌లో 1490-141 పాయింట్ల తేడాతో ఓడించి సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. అలాగే సెమీఫైనల్‌లో వరల్డ్



నంబర్‌వన్ మైక్ స్కోజర్‌ను 150-149 తేడాతోప్రథమేష్ ఓడించాడు. ఈసీజన్‌లో ప్రపంచనంబర్‌వన్‌ను ఓడించడం ప్రథమేష్‌కు ఇది రెండోసారి. మరో భారత ప్లేయర్ అభిషేక్ వర్మను 150-147 తేడాతో ఓడించిన పుల్లర్టాన్ ఫైనల్‌కు చేరాడు. ఫైనల్‌మొదటిరౌండ్‌లో ఒకపాయింట్ వెనుకబడిన ప్రథమేష్ ఆ తర్వాత పుంజుకుని నాలుగో రౌండ్‌లో 119-119 పాయింట్లు సమంచేసాడు. ఇలా ఇద్దరిస్కోర్లు టై అవరడంతోట్రైబ్రేకర్‌కువెళ్లారు. అభిషేక్‌వర్మ ఆరంభంలో పైచేయి సాధించినా చివరిలో స్కోజర్ అద్భుతంగా పుంజుకోవడంతో తడబడ్డాడు. మహిళల విభాగంలో ప్రపంచ ఛాంపియన్ అదితి స్వామి, జ్యోతి సురేఖ ఇద్దరూ క్వార్టర్‌ఫైనల్స్ లో ఇంటిముఖం పట్టారు. కొలంబియా స్టార్ సారాలోపెజ్ మహిళల ఫైనల్‌లో నెగ్గింది.




## 'భోళాశంకర్' ఓటిటి రిలీజ్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా మిల్కీబ్యూటీ తమన్నా హీరోయిన్‌గా తెరకెక్కిన చిత్రం భోళాశంకర్. మెహర్‌రమేష్ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం రిలీజ్ అయ్యిన సంగతి తెలిసిందే. ఈచిత్రం ఇపుడు ఓటిటి రిలీజ్‌కు డేట్‌ను లాక్ చేశారు.. ఈసినిమా ఓటిటి హక్కులను ప్రముఖ స్ట్రీమింగ్ నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ఈచిత్రం ఈనెల 15 నుంచి స్ట్రీమింగ్‌కు తీసుకురానున్నట్టు ఇపుడు కన్ఫర్మ్ అయ్యింది.. ఈచిత్రానికి మహతి స్వరసాగర్ సంగీతం అందించారు.. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించింది.



## 'ఆర్‌ఆర్‌ఆర్'పై బ్రెజిల్ అధ్యక్షుడి ప్రశంస

ఇండియన్ సినిమాను మరోస్థాయిలో నిలబెట్టిన చిత్రం 'ఆర్‌ఆర్‌ఆర్', రామ్‌చరణ్, ఎన్టీఆర్ తో దర్శకుడు రాజమౌళి ఈచిత్రాన్ని తెరకెక్కించిన సంగతి తెలిసిందే.. ఈచిత్రం ఇంట ర్నేషనల్ వైడ్‌గా ఏ భారతీయ సినిమా కూడ అందుకోని ప్రశంసలు అందుకుంది.. తాజాగా మరో ఇంటర్నేషనల్ న్యూస్‌లో నిలిచింది. బ్రెజిల్ దేశపు అధ్యక్షుడు లూయిజ్ ఇనాకియో లులా డా సిల్వ ప్రశంసలు అందించారు. ఆర్‌ఆర్‌ఆర్ అనే చిత్రాన్ని చూశా నని, అందులో ఫన్, యాక్షన్ ఉందన్నారు.



## మెగా 157 ప్రీప్రొడక్షన్ పనులు స్టార్ట్

మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు ప్రత్యేకం సందర్భంగా ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ వశిష్ట దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ మూవీ మెగా 157. అభిమానుల మెగా సెలబ్రేషన్స్‌ను రెట్టింపుచేసింది.. పంచభూతాలతో కూడిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ సోషల్ మీడియా, ఇంటర్నెట్‌లో సెన్సేషన్ సృష్టించింది... ఈ ఫాంటసీ అడ్వెంచర్‌ను యూవీ క్రియేషన్స్ వంశీ, ప్రమోద్,విక్రమ్ భారీస్థాయిలో నిర్మించనున్నారు..ఆదివారం చిత్ర దర్శకుడు వశిష్ట సినిమా ప్రీప్రొడక్షన్ ఫార్మాలిటీస్ ప్రారంభించినట్టు అనౌన్స్ చేశారు.. చోటా.కె.నాయుడు డివోపీగా



పనిచేస్తారని కూడ ఆయన తెలిపారు.. మెగా ఫిల్మ్‌కి మెగాస్టార్ మెగా157 ప్రీప్రొడక్షన్ పనులను ప్రారంభించామని, త్వరలో మీ అందిరినీ సినిమాటిక్ అడ్వంచర్‌కు తీసుకెళ్లేందుకు మేం సిద్ధంగా ఉన్నామని ట్వీట్ చేసిన వశిష్ట.. మెగాస్టార్ చిరంజీవి, నిర్మాత డిఓపితో కలిసిఉన్న ఫొటోను షేర్ చేశారు.. ఈ మెగా మాస్ బియాండ్ యూనివర్స్ ప్రాజెక్టుకు సంబంధించిన ఇతర తారాగణం, టెక్నికల్ టీంను మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.

## చాలా ఎంజాయ్ చేశాం: మహేష్‌బాబు, రవితేజ

యంగ్ టాలెంటెడ్‌హీరో నవీన్ పోలిశెట్టి, స్టార్ హీరోయిన్ అనుష్కశెట్టి జంటగా నటించిన రీసెంట్‌గా పాన్‌ఇండియా స్థాయిలో ప్రేక్షకులముందుకొచ్చిన చిత్రం మిస్‌శెట్టి–మిస్టర్ పోలిశెట్టి.. ఈసినిమాకు ఆడియెన్స్‌తోపాటు సెలబ్రిటీల అభినందనలు దక్కుతున్నాయి.. ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి, రాజమౌళి, మారుతి, వంశీపైడిపల్లి, సమంత మెప్పుపొందగా, తాజాగా సూపర్‌స్టార్ మహేష్‌బాబు, మాస్ మహారాజా రవితేజ ఈచిత్రంపై ప్రశంసలు కురిపించారు.. మహేష్ బాబు స్పందిస్తూ, ఈచిత్రాన్ని మా ఫ్యామిలీతో కలిసి ఆదనయంతం ఎంజాయ్ చేశామ న్నారు.. కంప్లీట్ ఎంటర్‌టైనర్ మూవీ ఇది అన్నారు. నవీన్ పోలిశెఇట్ట కామెడీ టైమింగ్‌తో ఆకట్టుకు న్నాడని





, అనుష్కఎప్పటి లాగే బ్రిలియంట్‌గా నటించిందన్నారు.. ఈచిత్రంతో సక్సెస్ అందుకున్న దర్శకుడు మహేష్‌బాబు, యూవీ క్రియేషన్స్, టీంకు కంగ్రాట్స్ అంటూ మహేష్ ట్వీట్ చేశారు. హీరో రవితేజ ట్వీట్ చేస్తూ ఈచిత్రాన్ని చూస్తూబాగా ఎంజాయ్ చేశానని అన్నారు. నవీన్ పోలిశెట్టి మరోసారి అద్భుతమైన పెర్ఫామెన్స్ ఇచ్చాడన్నారు.టీంకు కంగ్రాట్స్ అని పేర్కొన్నారు. కాగా ఈ చిత్రం రీసెంట్‌గా రిలీజైఅన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుని సూపర్‌హిట్ టాక్ తెచ్చుకుంది.. యుఎస్‌లో వన్ మిలియన్ మైల్‌స్టోన్‌వైపు దూసుకెళ్తోంది.. రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కథతో ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ నిర్మాణంలో దర్శకుడు మహేష్‌బాబు.పి తెరకెక్కించారు.

## 'సోదర సోదరీమణులారా' ట్రైలర్

నూతన దర్శకుడు రఘుపతిరెడ్డి గుండ రచన, దర్శకత్వంలో కమల్ కామరాజు, అపర్ణాదేవి ప్రధాన పాత్రల్లో 9 ఇఎం ఎంటర్‌టైన్‌మెంట్స్, ఐఆర్ మూవీస్ బ్యానర్లు సంయుక్తంగా విజయ్‌కుమార్ ఫైండ్ల నిర్మిస్తున్న చిత్రం సోదర సోదరీమణులారా. ఎమోషనల్ డ్రామాగా రూపొందిన ఈసినిమా హార్ట్‌టచింగ్ ఫ్యామిలీ డ్రామాగా అలరించనుంది..వినాయ చవితి సందర్భంగా





సెప్టెంబర్ 15న విడుదల కానున్నఈచిత్రం ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు.. ఆసక్తికరంగా కట్ చేసిన ట్రైలర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది.. టైటిల్, పోస్టర్‌తోనే అందరూ అన్వయించుకునే పాత్రలతో రియాలిస్టిక్ డ్రామాగా ఈసినిమా ఉండనుంది అనే పీలింగ్ కల్గించింది.. వినాయక చవితి సందర్భంగా 500 థియేటర్లలో ఈనెల 15న విడుదల కానుంద.. వర్దన్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు.




## 'అలనాటి రామచంద్రుడు' ఫస్ట్‌లుక్

యంగ్ టాలెంటెడ్ కృష్ణవంశీ హీరోగా పరిచయం అవుతున్న సరికొత్త ప్రేమకథా చిత్రం అలనాటి రామచంద్రుడు.. చిలుకూరి ఆకాష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తునాననరు. హైనివా క్రియేషన్స్ బ్యానర్‌పై హైమావతి,శ్రీరామ్ జడపోలు నిర్మిస్తున్నారు.. మోక్ష హీరోయిన్‌గా నటిస్తున్నారు.. మేకర్స్ ఆదివారం అలనాటి రామచంద్రుడు ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఫస్ట్‌లుక్‌లో కృష్ణవంశీ క్యాజువల్ అవుట్ ఫిట్స్‌లో హ్యాండ్సమ్‌గా కన్పించారు.. మోక్ష భరతనాట్యం చేస్తూ బ్యూటి ఫుల్‌గా కన్పించింది. ఈచిత్రం గురించి నిర్మాతలు హైనివా క్రియేషన్స్ బ్యానర్‌లో మ మొదటి చిత్రంగా మీ ముందుకు వస్తున్నామన్నారు.. అలనాటి రామచంద్రుడు సరికొత్త ప్రేమ కథా



చిత్రమన్నారు.. కుటుంబ సమేతంగా చూడాల్సి న చిత్రమన్నారు.. దర్శకుడు ఆకాష్‌రెడ్డి చిలుకూరి ఎన్నో షార్ట్ ఫిల్మ్స్ తీసే ఎన్నో అవార్డులను అందుకున్నారు.. తన మొదటిచిత్రంగా అలనాటి రామచంద్రుడు పరిశ్రమలో అడుగుపెడుతున్నాడని తెలిపారు.. ఈచిత్రం అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నామన్నారు.. సీనియర్ నటుడు బ్రహ్మాజీ, సీనియర్ నటి సుధ, ప్రమోదిన, వెంకటేష్ కాకమును, చైతన్య గరికపాటి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. శశాంక్ తిరుపతి సంగీతం అందిస్తున్నారు.

## మంచు విష్ణు 'భక్తకన్నప్ప'లో ప్రభాస్

ప్రామిసింగ్ స్టార్ మంచు విష్ణు డ్రీమ్‌ప్రాజెక్టు భక్తకన్నప్ప... ఈసినిమాపై స్పెషల్ కేర్ తీసుకుంటున్న ఆయన. ఇందులో బిగ్‌స్టార్స్‌ను తీసుకుంటున్నారు. ఈ ఏడాది రెగ్యులర్ షూట్ ప్రారంభం కాబోతున్నఈసినిమా కోసం అన్ని పనులు మొదలుపెట్టి ఇందులో తన మిత్రుడు, టాలీవుడ్ టాప్ హీరోల్లో ఒకరైన ప్రభాస్‌ను భాగం చేస్తున్నారు.. ఈ విషయాన్ని విష్ణు స్వయంగా అధికారికంగా వెల్లడిస్తూ ట్వీట్ చేస్తున్నారు.. వ్యక్తిగతంగా ప్రభాస్, మంచు విష్ణు మధ్య మంచి అనుబంధం ఉంది... ఈ కారణంగానే గతంలో తన స్నేహితుడి చిత్రం దేనికైనా రెడీ కోసం వాయి



స్ ఓవర్ ఇచ్చారు ప్రభాస్..ఇపుడు కన్నప్పలో ఒక కీలకమైన పాత్రలోనటించేందుకు ప్రభాస్ అంగీకారం తెలిపారు.. దీంతో ఒక్కసారిగా ఈసినిమాపై హైప్ నెలకొంఇద.. అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై విష్ణు మంచు ఈచిత్రాన్ని నిర్మిస్తుండగా, మహాభారత్ సిరీస్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహించనున్నారు.. పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ రచయితలుగా వ్యవహరిస్తున్నారు.. భారీ ఎత్తున ఈచిత్రాన్ని నిర్మించేలా ప్లాన్ చేసుకున్నారు మంచు విష్ణు. ఈచిత్రాన్ని న్యూజిలాండ్‌లోని తీస్తామని, ఇక్కడి వాతావరణ పరిస్థితులు అనుకూలించవని గతంలోనే మంచు విష్ణు చెప్పిన సంగతి తెలిసిందే.. ఈమేరకు భారీ సెట్స్ ఏర్పాట్లు చేస్తున్నారు.

## 'గుంటూరు కారం' మ్యూజికల్ అప్‌డేట్

టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబు హీరోగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'గుంటూరు కారం'.. శ్రీలీల, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రా నికి థమన్ సంగీతం అందిస్తున్నారు. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సూర్యదేవర





రాధాకృష్ణ దీన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. ప్రస్తుతం వేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. ఈమూవీపై సూపర్‌స్టార్ మహేష్‌బాబు ఫ్యాన్స్‌తో పాటు సాధారణ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.. ప్రస్తుతం ఈచిత్రం మ్యూజికల్ వర్క్ జరుగుతోందని తాజాగా దర్వకుడు త్రివిక్రమ్‌తో కలిసి దిగిన పిక్‌ను సంగీత దర్శకుడు థమన్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్‌చేశారు.. ఇప్పటికే మూవీకి సంబంధించి మూడు సాంగ్స్ రికార్డింగ్ పూర్తయినట్టు తెలుస్తోంది.. ఈ మూవీ నుంచి ఫస్ట్‌సాంగ్‌ను వినాయక చవితి కానుకగా రిలీజ్ చేసే అవకాశం ఉందని అంటున్నారు. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన మాత్రం రావాల్సి ఉంది.అన్ని కార్యక్రమాలు ముగించుకుని వచ్చే ఏడాది జనవరి 12న విడుదల కానుంది.

## 'కోటబొమ్మాళి పిఎస్' సాంగ్ ప్రోమో

తెలుగులో అనేక సినిమాలు నిర్మించి సూపర్ హిట్లు, బ్లాక్‌బస్టర్లు అందుకుంది గీతా ఆర్ట్స్ 2 సంస్థ..జీఏ2 పిక్చర్స్ బ్యానర్ ద్వారా అనేక హిట్ చిత్రాలు నిర్మించారు. తాజాగా మలయాళ సూపర్ హిట్ నాయట్టు కి రీమేక్‌గా కోట బొమ్మాళి పిఎస్ పేరుతో తెలుగులో విడుదల చేస్తున్నారు.. ఈసినిమాకు నిర్మాతలుగా బన్నీ వాస్, విద్యా కొప్పినీడి వ్యవహరి స్తునా న్నరు.. శ్రీకాంత్ మేక ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈసినిమాలో వరలక్ష్మిశరత్ కుమార్ ప్రత్యేక పాత్రలో నటిస్తోంది.. రాహు ల్ విజయ్, శివాని రాజశేఖర్ కీలకపాత్రలు పోషిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన మోషన్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది.. ఇపుడు ప్రమోషన్స్‌ను ప్రారంభించారు.. మాస్సీ శ్రీకాకుళం ఫోక్లోర్‌పస్ట్ సింగిల్ సెప్టెంబర్ 11న విడుదల కానుంది.. ఆదివారం ఈపాటకు సంబంధించిన ఫస్ట్ టైమ్ హుక్ స్టెప్ ద్వారా లింగి లింగి..లింగిడి సాంగ్ ప్రోమోను విడుదల చేశారు.. తేజ మార్ని దర్శకత్వం వహిస్తున్నారు.



## భీమవరం టాకీస్ పతాకంపై 'సిగ్గు' ప్రారంభం

జాతీయ అవార్డ గ్రహీత నరసింహనంది దర్శకత్వంలో భీమవరం టాకీస్ పతాకంపై 116వ చిత్రం హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో మొదలైంది.. తొలి సన్నివేశానికి జెడీ లక్ష్మీ నారాయణ క్లాప్ ఇవ్వగా, కె.విజయేంద్ర ప్రసాద్ కెమెరా స్విచ్చాన్ చేశారు. వివి వినాయక్ గౌరవ దర్శకత్వం వహించారు.. సి.కల్యాణ్, దామోదర ప్రసాద్ స్క్రిప్టును దర్శక, నిర్మాతలకు అందించారు.. నిర్మాత రామసత్యనారాయణ మాట్లాడుతూ, నేఉ చిత్ర పరిశ్రమకు వచ్చి కచ్చితంగా 20 సంవత్సరాలు పూర్తయిందన్నారు.. మొదటి నుంచి నన్ను అభిమానించి అక్కున చేర్చుకున్న వ్యక్తి కళ్యాణ్‌గారు అని అన్నారు.. ఆయన సపోర్ట్‌తో ముందుకెళ్తున్నానని అన్నారు. జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, సామాజిక స్పృహ కలిగినసినిమాలు తీయాలని సమాజాన్ని పాడుచేసే చిత్రాలు తీయకూడదు అని నేను క్లాప్ ఇచ్చానని అన్నారు., కాబట్టి మంచి సినిమా తీయించే బాధ్యత ఈ యూనిట్‌పై ఉందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు నరసింహ నంది మాట్లాడుతూ, చలంగారి నవల సుశీల ఆధారంగాఈసినిమాను చేస్తున్నట్టు తెలిపారు. నటీనటుల ఎంపిక పూర్తయిన తర్వాత ఇతర



వివరాలను వెల్లడిస్తామన్నారు. కార్యక్రమంలో దామోదర ప్రసాద్, ప్రసన్నకుమార్, వంశీ రామరాజు, రేలంగి నరసింహారావు, ధర్మరావు, సతీష్ వర్మ, గుడా రామకృష్ణ పాల్గొన్నారు.

# అందరి చూపు తనపైనే ఉండాలని..



కొంతమంది చిన్నపిల్లలు అందరినీ ఆకర్షించయాలనుకుంటారు. అంతా తన అల్లరినీ, ఆటల్నే చూడాలనుకుటారు. ఎవరినీ మాట్లాడుకోనివ్వరు. పట్టంచుకకపోతే.. వస్తువుల్ని పగలగొట్టి మరీ అందరి ఊపునీ తలవైపునకు తిప్పుకుంటుంది. ఇలాంటి ప్రవర్తన చిన్నపిల్లల్లో కనిపిస్తే ఆదిలోనే మార్చాలంటారు నిపుణులు. అదెలాంగంటే...

**ఆలక్ష్యం వద్దు..** కొందరు చిన్నారులు అమ్మానాన్నలు తమపై అలక్ష్యం ప్రదర్శిస్తున్నారని అపోహపడుతుంటరు. తమ తోటివారిపైనే వారికి ప్రేమ ఎక్కువని చిన్నబుచ్చుకుంటూ ఉంటారు. ఈ భావనే అభద్రతతో ఇలా అందరి దృష్టినీ తమవైపునకు తిప్పుకొనేలా చేస్తుంది. ఇలాంటప్పుడు కొంతెక్కువ సమయాన్ని కేటాయించి చూడండి. మీరు దగ్గరున్నారనే ఆలోచన వారిలో ఆత్మవిశ్వాసం నింపుతుంది. క్రమంగా వారిలో మార్పు కనిపిస్తుంది.

**భయం పెట్టొద్దు..** పిల్లలకు భయభక్తులు చెబితేనే క్రమశిక్షణ అలవరుచుకుంటారని కొందరు తల్లిదండ్రుల నమ్మకం. ఇందుకోసం చిన్నదానికీ, పెద్దదానికీ కళ్లెర్ర చేస్తుంటారు. దీంతో వారు ఎదుగుతున్నా భయం పోదు. ఈ క్రమంలోనే అమ్మానాన్నలకు దగ్గరవ్వడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. వారి మెప్పుకోసం ఇంటికొచ్చే బంధరువులెందుట డాన్స్ చేయడం, పాటలు పాడటం, బొమ్మ లేయడం వంటి విద్యలన్నీ ప్రదర్శిస్తారు. ఈ పరిస్థితి గమనిస్తే.. మీ ప్రేమవారికి భరోసా కావాలి. మంచి చేసినప్పుడు పొగడట, అప్పుడప్పుడు వారిని హత్తుకోవడం వంటివి చేయండి.

# టాప్ విమెన్ కన్‌స్ట్రక్టర్ !



ఎవరైనా ఎసి గదిలో కూర్చొని.. కాలు మీద కాలేసుకొని హాయిగా ఉద్యోగం చేసుకోవాలనుకుంటారు. ఆ అవకాశమొస్తే తమకంటే అదృష్టవంతులు లేరనుకుంటారు. కానీ కొలంబియాకు చెందిన క్యామిలా బెర్నాల్‌కు ఇది నచ్చలేదు. అందరిలా తానుంటే అందులో ప్రత్యేకతేముందనుకుందో ఏమో బంగారం లాంటి ఉద్యోగాన్ని వదులుకొని చెమటోడ్చి పనిచేసే నిర్మాణ రంగాన్ని ఎంచుకుంది. కాల్కర్ (భవన నిర్మాణ సమయంలో గోడల మధ్య గ్యాప్స్‌ని పూడ్చేపని)గా స్థిరపడి ప్రస్తుతం నెల తిరిగే సరికి లక్షలు ఆర్జిస్తోంది. అంతేనా.. ఎవరైమనుకున్నా సరే.. తన జీవితంలో తాను తీసుకున్న అత్యుత్తమ నిర్ణయాల్లో ఇదీ ఒకటంటూ.. తనను తానే ప్రశంసించుకుంటోంది. మరి, ఇంతకీ తన చదువుకు తగ్గ ఉద్యోగాన్ని వదులుకొని క్యామిలా కాల్కర్ వృత్తిని ఎందుకుఎంచుకున్నట్లు? తన నిర్ణయం వెనకున్న అసలు కారణమేంటి? తెలుసుకుందాం.

అందరూ వెళ్లే దారిలో కాకుంఆ అరుదైన రంగాల్ని ఎంచుకుంటున్నారు ఈ కాలం మహిళలు. అందులోనూ పురుషాధిపత్యం ఎక్కువగా ఉన్న వృత్తి ఉద్యోగాల్లో స్థిరపడడానికే మొగ్గు చూపుతున్నారు. క్యామిలా కూడా ఇదే కోవకు చెందుతుంది. కొలంబియాలో పుట్టి పెరిగిన ఆమె.. ప్రస్తు తం ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో నివాసుంటోంది. గ్రాఫిక్ డిజైనింగ్ అంటే ఆమెకు చాలా ఇష్టం. ఈ మక్కువతోనే ముందు నుంచీ గ్రాఫిక్ డిజైనర్‌గా స్థిరపడాలని నిర్ణయించుకున్న ఆమె గ్రాఫిక్ డిజైనింగ్ కోర్సులో చేరింది. ఈ క్రమంలోనే పాకెట్ మనీ కోసం ఆతిథ్య రంగంలో ఉద్యోగంలో చేరింది. అలా వచ్చిన డబ్బుతో అటు తన కోర్సు ఫీజు చెల్లించడంలో పాటు, ఇటు తనకు కావాల్సిన వ్యక్తిగత ఖర్చుల్నీ వెల్లదీసుకునేదామె.

**ఫ్రెండ్ ఆలోచనతో...** అతిధ్య రంగంలో ఉద్యోగం చేసే క్రమలోనే క్యామిలా స్నేహితుల్లో ఒకరు.. నువ్వు కాల్కర్ వృత్తిలోకి వెళ్లొచ్చుగా.. అంటూ సలహా ఇచ్చారు. ఆపై దాని గురించి కాస్త లోతుగా తెలుసు కున్న ఆమెకు అందులోకి వెళ్లాలన్న ఆలోచనతో పాటు అవకాశమూ వచ్చింది. అయితే సవాలుతోకూడాన ఈ ఉద్యోగం తనకు ప్రపంచవ్యాప్త గుర్తింపును తెచ్చిపెట్టిందంటోంది యంగ్ కాల్కర్. భవిష్యత్తులో గ్రాఫిక్ డిజైనర్‌గా స్థిరపడాలనుకున్నా. కానీ ఫ్రెండ్ సలహా మేరకు మనసు మార్చుకొని, చేస్తోన్న ఉద్యోగాన్ని వదులుకొని కాల్కర్ వృత్తిలోకొచ్చా. భవన నిర్మాణంలో భాగంగా ఇంట్లోకి తేమ ప్రవేశించకుండా గోడల మధ్య ఉండే గ్యాప్‌ను పూడ్చడమే నా పని. సునా యాసంగా పూర్తి చేసే పనే అయినా ఇందులో ఎన్నో సవాళ్లున్నాయి. అయినా నేను ఎంచుకున్న మార్గం నాకు నచ్చింది ఏ పనైనా పర్‌ఫెక్ట్‌గా చేయడం చిన్నతనం నుంచి నాకు అలవాటు. నా వృత్తిలోనూ ఈ సూత్రాన్ని పాటిస్తున్నా. ఇదే నాకు ప్రపంచవ్యాప్త గుర్తింపును, బోలెడన్ని అవకాశాల్నీ తెచ్చిపెడుతోంది. ప్రస్తుతం దీన్నే తన వ్యాపారంగా మలచుకున్న ఆమె. తన వృత్తిలో బిజీగా గడుపుతూ నెల తిరిగే సరికి లక్షల కద్దీ ఆదాయం ఆర్జిస్తోంది.

**ఆ నొప్పిని లెక్క చేయను!....** గోడలు, టైల్స్, శ్యానిటరీ వేర్, బాత్ వేర్. . భవన నిర్మాణంలో భాగంగా ఇలా ఆయా ప్రదేశాల్లో కాల్కింగ్ చేయాలంటే ఎంతో కష్టపడాల్సి ఉంటుంది. చెమటలు కక్కుతూ, అందని ప్రదేశాల్లో నిచ్చిన వేసుకొని వంగుతూ లేస్తూ, ఇలా వివిధ రకాల బంగిమల్లో గంటల తరబడి చేసే ఈ పని. వీపు వెన్నముకపై ప్రతకూల ప్రభావం చూపుతుంది. తద్వారా ఆయా భాగాల్లో నొప్పి వచ్చే ప్రమాదం ఎక్కువ. అలా తానూ గత కొంత కాలంగా భరించలేని వెన్ను నొప్పితో బాధపడుతున్నట్లు చెప్పుకొచ్చింది క్యామిలా. ‘ నా పని రోజు ఉదయం 7 గంటలకు ప్రారంభమవు తుంది. గంటల తరబడి నిరంతరాయంగా కొనసాగే ఈ పని వల్ల 2021లో నేను స్కోలియోసిస్ (వెన్నెముక అసాధారణంగా వంపు తిరగడం) అనే సమస్య బారిన పడ్డాను. దీనివల్ల ఒక్కోసారి భరించలేనంత వెన్నునొప్పి వస్తుంటుంది. ఇలాంటప్పుడు కొన్ని వ్యాయామాలు చేస్తూ, విటమిన్ సప్లిమెంట్లు తీసుంటూ, మసాజ్ చేయించుకుంటూ దీన్నుంచి ఉపశమనం పొంఉతున్నా. మరికొన్నిసార్లు పెయిన్‌కిల్లర్స్ వేసుకుంటున్నా. ఇక ఈ నొప్పి నుంచి పూర్తిగా భయటపడా లంటే నా వృత్తిని వదులుకోవా లని డాక్టర్లు చెప్పారు. కానీ అది నాకు నచ్చలేదు. నా పనితనం చూసి వినియోగదారులు ఇచ్చే ఫీడ్‌బ్యాక్‌తో అన్నీ మర్చిపోతుంటా. నా మనసుకు నచ్చిన పని చేస్తున్నానన్న అనందం నన్ను మరింత ఉత్సాహంగా పనిలోకి వెళ్లేలా చేస్తుంది. అంటోంది కాల్కర్ బ్యూటీ.

**30లో ఒక్కదాన్నే....** అరుదైన రంగాల్ని ఎంచుకున్న మహిళలకు సమాజం నుంచి వివక్ష ఎదురవడం కొత్తకాదు. డిజైనింగ్ రంగాన్ని కాదని కాల్కర్ వృత్తిని ఎంచుకునే క్రమంలో తానూ ఎన్నో విమర్శల్ని ఎదుర్కొన్నానంటోంది క్యామిలా. మెల్‌బోర్న్‌లో స్థిరపడ్డాక ఓ కన్‌స్ట్రక్షన్ సైట్‌కి వెళ్లినప్పుడు.. అక్కడ పనిచేసే 30 మందిలో నేనొక్కదాన్నే మహిళను. దీంతో చాలామంది నన్ను విభిన్నంగా చూసేవారు. వేరే దేశానికి చెందిన మహిళనని చులకనగా మాట్లాడేవారు. పురుషాధిపత్యం ఉన్న రంగంలోకి నువ్వెందుకొచ్చావంటూ హేళన చేసేవారు. పైగా నాకు ఇంగ్లిష్ అంతంతమాత్రంగానే వచ్చేది. అది కూడా సవాలుగానే మారింది. అయితే ఇప్పుడిప్పుడే ఈ పరిస్థితుల్లో క్రమంగా మార్పొస్తుంది. ఈ రంగంలో చేరే మహిళల సంఖ్య క్రమంగా పెరుగుతుండడమే ఇందుకు కారణం. అంటోన్న క్యామిలా ఇలాంటి మాటలు పట్టించుకోక పోవడం వల్లే ఈ రంగంలో రాణించగలుగుతున్నా నంటోంది ఎవరేమనుకున్నా మన మనసు మాట వింటేనే నచ్చిన రంగంలో ఎదగగలమంటోన్న ఈ బ్యూటీ. టాప్ 100 విమెన్ ఇన్ కన్‌స్ట్రక్షన్ 2023 అవార్డు గ్రహీత కూడా. ❑

## చెలి చిట్కా

తీపి వంటకాల్లో ఉపయోగించడానికి ఎండు ద్రాక్షలను తరగాలంటే వాటిపై కొద్దిగా బియ్యపు పిండిచల్లండి. కత్తిరించడం సులభమవుతుంది. ❑

# అరటితొక్కతో ..



**అరటిపండులో పోషకాలు మెండు, పండును తినేసి తొక్కను పడేస్తుంటాం. కానీ, వస్తువుల వాడకంలో అరటిపండు తొక్కను ఎలా ఉపయోగించవచ్చో తెలుసు కుంటే పడేయడానికి ఇక చెత్తబుట్టను వెతకాల్సిన పనిలేదు.**

- స్టీల్, వెండి వస్తువులపై మరకలు పోవడానికి, డిషవాషర్ సోప్ రసాయనాలను తొలగించడానిక అరటిపండు తొక్కతో రుద్ది కడగాలి. సేంద్రీయ పోషకాలు ఉంటాయి. కాబట్టి ఈ నీటిని మొక్కలకు పోయవచ్చు. నాన్‌స్టిక్ వంటపాత్రల లోపలి భాగాన్ని అరటిపండు తొక్కతో రుద్ది, కడిగితే కోటింగ్ త్వరగా పోదు.
- దుమ్ము లేకుండా తడి క్లాత్‌తో తుడిచి, ఆ తర్వాత అరటిపండుతొక్కతో రుద్దితే షూ శుభ్రపడి, మెరుస్తాయి.
- కట్టె ఫర్నీచర్, కట్టెతో తయారు చేసిన వస్తువులను అరటిపండు తొక్కతో రుద్ది, తడి క్లాత్‌తో తుడిస్తే మరకలు, గీతలు పోయి కొత్తవాటిలా మెరుస్తాయి. ఇంకు మరకలు పోవాలంటే అరటిపండు తొక్కతో రుద్ది, కడగాలి. ❑

# టీ ఆరోగ్యంగా !

**మన పని మొదల వ్వాలన్నా.. ఇంట్లో వాళ్లలో పొద్దున్నే చురుకు పుట్టిం చాలన్నా.. గుర్తుచ్చేది టీనే! దానివల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలూ ఉన్నాయి. అయితే అవి ఇంటిల్లపాదికీ అందుతున్నాయా మరి?**



- అరకప్పు బ్లాక్ టీకి సాధారణ నీరు, కొంత నిమ్మరసం కలిపి, రోజుకు రెండుసార్లు తీసుకోండి. ఇది రోగనిరోధకతను పెంచడమే కాదు. కొన్నిరకాల ఫ్లూ, వైరస్, బ్యాక్టీరియాలకు వ్యతిరేకంగానూ పోరాడుతుంది. టీలో ఉండే ఫ్లావనాయిడ్స్ గుండెకి ఆరోగ్యాన్నివ్వడం తోపాటు కొలెస్ట్రాల్, రక్తపోటు, చక్కెర స్థాయులను తగ్గిస్తాయి.
- పనుల్లో పడి తిండిని పక్కన పెట్టేస్తాం. ఆకలిని తట్టుకోవడానికి టీని ఆశ్రయిస్తాం. ఆఫీసులో ఒత్తిడిని తట్టుకోవడానికీ మనకు కనిపించే మార్గమిదే. కానీ రోజుకు మూడు కప్పులకు మించకూడదు. నిద్రకు కనీసం రెండు గంటల ముందూ తీసుకోకూడదు. లేదంటే నిద్రను దూరం చేస్తుంది.
- జీర్ణసంబంధ సమస్యలు, అసిడిటీ వంటివి రాగానే వైద్యులిచ్చే సూచనల్లో టీ, కాఫీ మానేయమనేదొకటి. టీ మెదడును ఉత్తేజితం చేసుందన్న మాట నిజమే. కానీ అసిడిటీకీ కారణమవుతుంది. కాబట్టి, పరగడుపున తీసుకోవద్దు. లేచాక కనీసం గంట తర్వాత కుదరకపోతే మంచినీళ్లు లేదా ఏదో ఒకటి తిన్నాకే తాగమంటున్నారు నిపుణులు.
- బయట తినేప్పుడు కూడా టీ, ఫ్లేవర్డ్ కాఫీలను తీసుకోవడం సాధారణమే. ఇవి ఆహారంలో ఉండే ఐరన్‌ను గ్రహించేస్తాయి. వీటిల్లో ఉండే చక్కెరలు శరీరానికి హాని చేస్తాయి. టీలో పంచదారకు బదులుగా బెల్లంగా వేసుకోవడం మంచిది. అల్లం లెమన్ గ్రాస్, యాలకులు వంటివి జోడించుకుంటే అదనపు ఆరోగ్య ప్రయోజనాలూ అందుతాయి. ❑

# రాగి పాత్రలే.. కాన్వాసులై ..







రాగి పాత్రల్లో నీరు తాగితే మంచిదని అంటారు పెద్దవాళ్లు. దాన్ని అనుసరిస్తూ ఈ మధ్య కాలంలో చాలామంది నీళ్లసీసాలు, బిందెలు, ఫిల్లర్‌లు రాగివే ఉపయోగిస్తున్నారు. తయారీదారులుకూడా వినియోగదారుల మనసెరిగి రాగి పాత్రలకు హంగులు తెస్తున్నారు. ఈ పాత్రలు చూడండి.. మీకు నచ్చాయా!













# చిన్నారులతో నిర్లక్ష్యంగా..

చిన్నారుల పట్ల అధికార పూర్వకంగా, నిరంకుశంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని చెబుతున్నారు మానసిక నిపుణులు. ఈ పద్ధతుల్లో పెంచితే అది పిల్లలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. దీనివల్ల కలిగే విపరిణామాలనూ చెబుతున్నారు.



చిన్నారులపై అధికారాన్ని ప్రదర్శించకూడదు. ఇదే తిను, ఇలాగగే చదువు, ఈ దుస్తులనే ధరించు, వీళ్లతోనే స్నేహం చెయ్యాలి అంటూ ప్రతి అంశంలోనూ తమ అధికృతను ప్రదర్శిస్తే అది పిల్లలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. తల్లిదండ్రులపట్ల ప్రేమ స్థానంలో భయం మొదవలై, తర్వాత నిర్లక్ష్యంగా మారుతుంది. వారికి స్నేహితులుగా మారితే వినడానికి పిల్లలెప్పుడూ సిద్ధంగా ఉంటారు. లేదంటే ఈ పద్ధతి పిల్లల్లో భయాన్ని పెంచుతుంది. దాంతో వారు చిన్న విషయంలోనూ స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోలేదు. మరికొందరు భయంతో పెద్దలకు నచ్చినట్లుగా ఉంటారు తప్ప మనస్ఫూర్తిగా కాదు.

**నిరంకు శత్వంవద్దు...** ఇది ఇనక పోతే నీకిక భోజనం లేదు. ఈ తరగతిలో పాస్ కాకపోతే చదువు మానిపిస్తా.. ఇలా బెదిరించడాన్ని క్రమశిక్షణలో పెట్టే పద్ధతి అనుకోకూడదు. ప్రతిదానికీ శిక్షించడం, నిరంకుశ ధోరణి చిన్నారులను వేదనకు గురి చేస్తాయి. ఇలాంటి వాతావరణంలో పెరిగే పిల్లలు ఇంట్లో ఒకలా, బయట మరొకలా చేస్తుంటారు. స్నేహితుల ప్రభావానికి త్వగా లోనవుతారు. ఆత్మ విశ్వాసాన్ని కోల్పోతారు. పిల్లలకు స్వేచ్ఛనిస్తూనే ప్రేమగా, మృదువుగా చెప్పాలి. వారికిష్టమైన నిర్ణయాన్ని తీసుకోనిస్తూనే, లాభనష్టాలను విడమరిచి చెప్పాలి.

**నిర్లక్ష్యం వద్దు...** పిల్లలు తమ సమస్యలు చెబుతుంటే కొందరు పెద్దలు వినరు. నీదే తప్పు, స్నేహితుల తోనే నీకు ఇబ్బందులొస్తున్నాయి అంటూ వాళ్లు చెబుతున్న సమస్యలపై దృష్టి పెట్టరు. కొందరైతే మంచి స్కూల్‌లో వేశాం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని, సౌకర్యాలను ఇస్తున్నాం చాలనుకుంటారు. వీటితోపాటు అమ్మానాన్నల ప్రేమ, సంరక్షణ కూడా అత్యంత ముఖ్యం. వారికి నచ్చిన రంగాల్లోకి వెళ్లేలా, అందులో విజయాలను సాధించేలా పెద్దవాళ్ల ప్రోత్సాహాన్ని అందిస్తే పిల్లలు ఎంతో ఎత్తుకు ఎదుగుతారు. ❑

# శివమయం శక్తి స్వరూపం

శివమయం శివనామస్మరణతో ప్రతి నిత్యం ఓమ్ నమఃశివాయి అంటూ సాగి పోయే శివ స్వరూపం పరమ శివుని అనుగ్రహం. ఈశ్వరతత్త్వం అనేది ఒక ఆధ్యాత్మిక చింతన, శివ స్వరూపం ఒక శక్తి వంతం శివలింగం అభిషేకం పరమ శివునికి ప్రీతి కరం బిల్వ పత్రం మారేడు దళం మోక్ష ప్రదం శివ నామస్మరణ అపురూపం శివ తత్త్వం ముక్కంటి భోళా శంకరుడు కో అని పిలిస్తే ఆ అని పలికే దైవం త్రినేత్రుడు శివ



పంచాక్షరీ మంత్రంలో పరమ రహస్యం దారి వుంది. భక్తి శ్రద్ధలతో కొలిచిన బాలుడు అయిన మార్కండేయుడిని ఈశ్వరుడు యమగండం నుండి కాపాడగలిగాడు. ముక్తి ప్రదాత పరమశివుడు కాశీ విశ్వశ్వరుడు, శ్రీ కాళహస్తి పుణ్యక్షేత్రం, శ్రీశైలం, మహానంది ఇలా ఎన్నో పుణ్య క్షేత్రాలు మన ఆంధ్రావనిలో వున్నాయి. పరమ పద సోపానం శివ మార్గంగా భావిస్తారు. కైలాస గిరి వాసుడు పరమ శివుడు అందరికీ పరమాత్ముడు అయ్యాడు. దేవతలలో త్రిమూర్తులులో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడు ముగ్గురూ ప్రధాన దైవములు అందుకే ఈ ముగ్గురు నీ ప్రసన్నం చేసుకోవడానికి త్రినాధ స్వామి వ్రతం చేస్తారు. ఈ వ్రతం త్రిమూర్తులకు ఎంతో ఇష్టం ఈ వ్రతం మహిమ కలదని, శివపురాణంలో వుంది. ఈశ్వరుడికి ఎన్నో నామ ధేయాలు వున్నాయి. పార్వతి వల్లభ, నిశాచరుడు జలా జులదారి, కైలాస నివాస, గౌరీ ప్రియుడు, గరళ కంటుడు, మల్లికార్జునుడు, ముక్తేశ్వరుడు, త్రియంబకేశ్వరుడు, ఇలా ఎన్నో నామములు పరమశివునికి ఉన్నాయి. కోటి లింగాల దర్శనం పుణ్యం మనకు శివలింగార్చనతో లభిస్తుంది. అంటారు. శివతత్వంతో కూడిన పంచాంక్షరీ పఠనం ఇహాలోక మార్గం అనుసరనీయం. శివతత్వం పరమ పదసోపానము నకు మార్గ దర్శకాలు కాగలవు.

**- ఎల్. ప్రఫుల్ల చంద్ర.**

ఆధ్యాత్మికం

# జీర్ణక్రియకు మటన్ సూప్

మాంసాహారం శరీరానికి ఎంతో మేలును చేస్తుంది. రోగ నిరోధక శక్తి కూడా పెంచుతుంది. అయితే ఎప్పుడూ మటన్ కర్రీతినిబోర్ కొడుతుందా. అయితే ఈ సారి విభిన్నంగా మటన్ సూప్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం. మాంసాహారం శరీరానికి ఎంతో మేలును చేస్తుంది. శరీరానికి తగిన ప్రోటీన్లను అందించడంతో పాటు



నిర్మాణ ప్రక్రియలో క్రియాశీలక పాత్ర పోషిస్తుంది. అయితే మాంసాహారాల్లోనూ మలన్‌కు ప్రత్యేకమైన స్థానముంది. అంతే కాకుండా విభిన్నరకాలైన వంటకాలను దీంతో చేసుకోవచ్చు. ఎప్పుడూ మటన్ కూర అయితే ఏం బాగుంటుంది. ఈ సారి విభిన్నంగా మటన్ సూప్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం. మటన్ సూప్ ఆరోగ్య పరంగానూ ఎంతో మంచిది. దీన్ని మాంసారసమ్ అని అంటారు. మటన్ సూప్ తయారీకి

**కావాల్సిన పదార్థాలు:** మటన్ (మేక కాళ్లు మాత్రమే) - 200 గ్రాములు నల్లమిరియాలు - 10 గ్రాములు యావా, బార్లీ - 10 గ్రాములు ఉలవలు - 10 గ్రాములు అల్లంపొడి - 10 గ్రాముల

మటన్ సూప్ **తయారీ:** ముందుగా మటన్‌ను చిన్న చిన్న ముక్కలుగా చేసుకోవాలి. అనంతరం బార్లీ, ఉలవలు, అల్లంపొడిని 750 మిల్లీ లీటర్ల నీటిలో వేసి 200 మిల్లీ లీటర్ల వచ్చే వరకు ఉడికించాలి. చల్లారిన తర్వాత ఆ మిశ్రామాన్ని వడపోయాలి.

**ఆరోగ్య ప్రయోజనాలు :** ఈ మటన్ సూప్ జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా శరీర పోషణను పెంచేందుకు కూడా తోడ్పడుతుంది. ఇది ప్రోటీన్ సోర్స్, మినరల్ రిజర్వాయర్, గ్లూకోస్‌మైనన్, హైలురోనిక్ ఆమ్లం, కొండ్రోయిటిన్ ఉండటం వల్ల కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది. అంతే కాకుండా రోగనిరోధక శక్తిని మెరుగుపరు స్తుంది. ఇది సిస్టీన్, హిస్టిడిన్, గ్లైసిన్, సమ్మేళనం. అంతేకాకుండా ఇందు లో అమైనో ఆమ్లాలతో సమృద్ధిగా ఉంటుంది. మటన్ సూప్, ఉడకబెట్టిన పులుసు మొదలైనవి.. జీర్ణ సామర్థ్యాన్ని పరిగణించిన తర్వాత వాడాలి. ❑




E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

**AUTHORISED DEALERS: TELANGANA STATE: ADARSHA**: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. **VARUN**: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. **PAVAN:** (NALGONDA) CALL: 8790902131. **SRI JAYARAMA**: (MEHABUBNAGAR) CALL: 8096998841. **WIN MOTORS:** (WARANGAL) CALL: 8688828002. **E-OUTLETS: ADARSHA:** (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. **VARUN:** (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. **PAVAN**: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. **SRI JAYARAMA:** (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. **MITHRA AUTO:** (KHAMMAM) CALL: 8886063524. **SAI SERVICE:** (ZAHEERABAD) CALL: 7331168888. **HYDERABAD: ADARSHA:** (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. **KALYANI MOTORS:** (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. **GEM MOTORS:** (KONDAPUR) CALL: 9272506060. **ACER:** (TIRUMALGIRI) CALL: 9154073240. **AUTOFIN:** (BOWENPALLY) CALL: 040-67292222. **JAYABHERI:** (GACHIBOWLI) CALL: 8100823456. (UPPAL) CALL: 9281105815. **PAVAN:** (SERILINGAMPALLY) CALL: 7093711199. **VARUN:** (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. **RKS:** (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. **MITHRA:** (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. **SAI SERVICE:** (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. **E-OUTLETS: SAI SERVICE:** (SANGAREDDY) CALL: 7331168888. **ADARSHA:** (SIDDIPET) CALL: 9581656633. **VARUN:** (MEDAK) CALL: 9703656111. **AUTOFIN:** (MEDCHAL) CALL: 8885040034. **PAVAN:** (IBRAHIMPATNAM) CALL: 7093711199.

**Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on select models/variants. **Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. Creative Visualization. *Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. #As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989. ^1.0L VXI AGS Petrol Variants. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. Black Glass Shade on the vehicle is due to the lighting effect. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 30th September 2023.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.